జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 23 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 318 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:45 AM , సూర్యాస్తమయం : 06:17 PM. దిన ఆనందాది యోగము : ధ్వాంక్ష యోగము , ఫలితము:ధననష్టము కార్యహాని

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## తిరువనంతపురం-చర్లపల్లి మధ్య అమృత్ భారత్

**నేడు కేరళలో జెండా ఊపనున్న ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ,జనవరి 22(ప్రజాజ్యోతి): తెలుగు రాష్ట్ర రైల్వే ప్రయాణికులకు శుభవార్త. మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు తెలుగు ప్రయాణికులకు అందుబాటులోకి రాబోతోంది. రెండు తెలుగు రాష్ట్రాల మీదుగా ఈ అమృత్ భారత్ రైలు

మిగతా1 2లో..

## వీబీ జీ రామ్ జీ'కు వ్యతిరేకంగా ఆందోళన

**పార్లమెంట్ వేదికగా పోరాడుతాం: రాహుల్**

న్యూఢిల్లీ,జనవరి 22(ప్రజాజ్యోతి): ఎంజీఎన్ఆర్ఈజీఏ స్థానంలో కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్–గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ బిల్లు 'వీబీ జీ రామ్ జీ'కు వ్యతిరేకంగా పేద ప్రజలంతా

మిగతా 2లో..






మరోవైపు దావోస్‌లో తెలంగాణకు మరో భారీ పెట్టుబడి లభించింది. కొత్తగా నిర్మించే ఫ్యూచర్ సిటీలో ఏఐ డేటా సెంటర్ నెలకొల్పనున్నట్లు యూపీసీ వోల్ట్ సంస్థ వెల్లడించింది. రూ.5 వేల కోట్ల పెట్టుబడితో 100 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టుకు ఐదేళ్లలో క్రమంగా రూ.5 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ సరఫరా కోసం 100 మెగావాట్ల సామర్థ్యంతో ప్రత్యేక పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే రూ. 3 వేల మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. డేటా సెంటర్ ప్రారంభమైన తర్వాత మరో 800 మందికిపైగా ఉద్యోగ అవకాశాలుంటాయని ప్రభుత్వం వెల్లడించింది.

# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

- ఎకనమిక్ ఫోరమ్ ఎండి జెరెమితో సిఎ రేవంత్ భేటీ
- తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను వివరించిన సీఎం
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ రోడ్‌మ్యాప్‌పై వివరణ
- హైదరాబాద్‌లో ఫాలో అప్ సదస్సు నిర్వహణకు విజ్ఞప్తి
- గోద్రేజ్ చైర్మన్‌తో తెలంగాణ మంత్రుల భేటీ
- ఫ్యూచర్ సిటీలో హౌసింగ్ ప్రాజెక్టులపై చర్చ
- హైదరాబాద్ సందర్శించాలని కోరిన శ్రీధర్ బాబు



హైదరాబాద్,జనవరి 22(ప్రజాజ్యోతి): స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరంఎండీ జెరెమి జ్గన్స్‌తో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఏటా హైదరాబాద్‌లో ఫాలోఅప్ సదస్సు నిర్వహించాలని కోరారు. త్వరలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని ఎకనామిక్ ఫోరం బృందం ఆయనకు తెలిపింది. సీ4ఐఆర్ నెట్‌వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్‌తోనూ సీఎం భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యాలను రేవంత్ వివరించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్‌ను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ మేనేజింగ్ డైరెక్టర్ జెరెమిజ్గన్స్, అ4ఐఖీ నెట్‌వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్‌లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యాలతో పాటు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఫాలో అప్ సదస్సు నిర్వహించే ప్రతిపాదనలను చర్చించారు. ప్రతి ఏడాది జులైలో

మిగతా 2లో..

## ఫ్యూచర్ సిటీలో ఏఐ డేటా సెంటర్

- రూ.5వేల కోట్ల పెట్టుబడులు..
- సుమారు 4వేల మందికి ఉపాధి
- యూపీసీ వోల్ట్‌తో తెలంగాణ ఒప్పందం
- ఏఐ ఇన్నోవేషన్ హబ్‌కు అపూర్వ స్పందన
- ఏఐ అకాడమీకి పియర్సన్ సహకారం
- యువతకు ఏఐ శిక్షణ అందించాలన్న రేవంత్

హైదరాబాద్,జనవరి 22(ప్రజాజ్యోతి): దేశంలోనే తెలంగాణను ఏఐ డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక పెట్టుబడిని సాధించింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం దావోస్‌లో యూపీసీ వోల్ట్ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. యూపీసీ వోల్ట్ సీఈవో హాన్ డీ గ్రూట్, యూపీసీ రిన్యూవబుల్స్ ఏపీఏసీ సహ వ్యవస్థాపకుడు స్టీవెన్ జ్వాన్, యూపీసీ రిన్యూవబుల్స్ ఇండియా సీఈవో అలోక్ నిగమ్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నెదర్లాండ్స్ కు చెందిన

మిగతా 2లో..

# సింగరేణిపై కేంద్రం సంచలన నిర్ణయం

- నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ
- ఇద్దరు సభ్యులతో కూడిన బృందం ఏర్పాటు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదేశం



న్యూఢిల్లీ,జనవరి 22(ప్రజాజ్యోతి): తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. నైని కోల్ బ్లాక్ విషయంలో వివాదం తలెత్తిన నేపథ్యంలో కేంద్ర బొగ్గగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందం సింగరేణిలో పర్యటించనుంది. వివాదానికి, టెండర్ రద్దు చేయడానికి గల కారణాలు సహా ఇతర అంశాలపైనా సింగరేణి అధికారులతో కలిసి ఈ బృందం దర్యాప్తు

మిగతా 2లో..

## ధాన్యం దిగుబడి, కొనుగోలులో రికార్డు

- 25 సంవత్సరాలలో ఇదే అత్యధిక రికార్డ్
- రైతాంగం భాగస్వామ్యంతోటే ఇంతటి విజయం
- 14.20 లక్షల మంది రైతులకు లబ్ది
- 18,532.98 కోట్ల మద్దతు ధర చెల్లింపు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,జనవరి 22(ప్రజాజ్యోతి): తెలంగాణా రాష్ట్రం ధాన్యం దిగుబడిలోనే కాకుండా ఖరీఫ్ సీజన్ లో కొనుగోలు చెందిన ధాన్యం దేశచరిత్రలోనే ఆల్ టైం రికార్డ్ నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గడిచిన 25 సంవత్సరాల వ్యవధిలో ఇదే అత్యధిక రికార్డ్ అని ఆయన చెప్పారు. 2025–26

మిగతా 12లో..

## తెలుగు సినిమాలకు గద్దర్ అవార్డులు

**ఫిబ్రవరి 3లోగా దరఖాస్తులకు ఆహ్వానం**

హైదరాబాద్, జనవరి 22(ప్రజాజ్యోతి): 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ద్వారా సర్టిఫికేషన్ పొందిన చిత్రాలకు తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్–2025 ప్రదానం చేయనున్నట్లు రాష్ట్ర చలనచిత్ర

మిగతా 12లో..

## ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోండి

**బిల్లులు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిది**
**డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క హామీ**

కొమురం భీం, జనవరి22(ప్రజాజ్యోతి): ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే కాదు వారం వారం బిల్లు ఇస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా

మిగతా 12లో..

## తమిళనాడు, కేరళ తరహాలో కర్నాటక గవర్నర్

- ఉభయసభల్లో ప్రసంగించకుండా నిష్క్రమణ
- గవర్నర్ తీరుపై సీఎం సిద్దరామయ్య ఆక్షేపణ
- రాజ్యాంగ విరుద్ధగా ప్రవర్తించారని ఆగ్రహం



బెంగళూరు, జనవరి22(ప్రజాజ్యోతి): తమిళనాడు, కేరళ మాదిరిగానే కర్ణాటకలోనూ గవర్నర్ వ్యవహారం వివాదాస్పదం అయ్యింది. కొత్త ఏడాదిలో కర్ణాటకలో తొలి అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రభుత్వం సిద్ధం చేసిన ప్రసంగ ప్రతులను గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ చదవకుండా పక్కన పెట్టారు. 'ఈ రాష్ట్రం ప్రగతి మార్గంలో నడుస్తోంది.. సమావేశాలు

మిగతా 12లో..

## సోషల్ మీడియాకు పిల్లలను దూరం చేసే యోచన

- ఆస్ట్రేలియా తరహాలో కట్టడికి యత్నం
- సీఎం రేవంత్‌తో ప్రత్యేకంగా నారా లోకేశ్ భేటీ



దావోస్,జనవరి 22(ప్రజాజ్యోతి): ఆస్ట్రేలియాలో 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియాను వినియోగించడం పై అక్కడి ప్రభుత్వం డిసెంబరు నుంచి నిషేధం విధించిందని, ఇలాంటి సంస్కరణలు ఆంధ్రప్రదేశ్‌లోనూ అమలు చేసేందుకు పరిశీలిస్తున్నామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెట్టుబడులే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ బృందం దావోస్‌లో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే.

# బీఆర్ఎస్ నేత కేటీఆర్‌కు సిట్ నోటీసులు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం
- నేడు విచారణకు హాజరు కావాలని ఆదేశం
- కేటీఆర్‌కు నోటీసులపై బిఆర్ఎస్ ఆగ్రహం
- ఫోన్ ట్యాపింగ్ ప్రభుత్వాలు చేయవు
- అదంతా పోలీసు వ్యవస్థ చేస్తుంది
- ఏ తప్పూ చేయలేదు.. భయపడేది లేదు
- విచారణకు నేను కచ్చితంగా హాజరవుతా
- మీడియాతో మాజీ మంత్రి కేటీఆర్
- కేటీఆర్, హరీశ్‌రావులు కేసీఆర్‌తో భేటీ



హైదరాబాద్,జనవరి 22(ప్రజాజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో దూకుడు పెంచిన సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం నాడు ఉదయం 11:00 గంటలకు జూబ్లీహిల్స్‌లోని ఏసీపీ కార్యాలయంలో విచారణకు హాజరవ్వాలంటూ కేటీఆర్‌కు నోటీసులిచ్చారు. సీఆర్‌పీసీ 160 కింద నందినగర్‌లోని కేటీఆర్ నివాసంలో ఈ నోటీసులను సిట్ అధికారులు అందజేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీ నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు

మిగతా 2లో..

# సంపాదకీయం

## గిరిజన జాతర.. మేడారం !

కొయ్య సెక్కితె బొమ్మరా..కొలిచి మొక్కితె అమ్మరా..! అంటూ కవి అందెశ్రీ పాడిన పాట ఎంతో అద్భుత మైనది. అందులో ఆధ్మాత్మిక తత్వ చింతనను బాగా వెలవరించారు. భారతదేశ పురాణెతిహాసాల్లో విగ్రహాలు, దేవుళ్లు, పూజలు కూడా అంతా నమ్మకం, విశ్వాసం, భక్తిపైనే ఆధారపడి ఉన్నాయి. అందుకే చెట్టు, పుట్టా, గాలీ,నీరు, రాయీరప్పా అన్నీ మనకు దైవాలే. మనకు మేలుచేస్తున్న ప్రకృతిని దైవంగా కొలవడం ఒక్క భారతీయ సంస్కృతిలోనే చూస్తున్నాం. నమ్మకంతో పూజించడం మన ఆచారం. అది దేవత కావచ్చు..మైసమ్మ, మారెమ్మ ఇలా ఏ రూపంలో అయినా గ్రామదేవతనలు కొలవడం ఆచారంగా వస్తోంది. అలాంటి ఓ అద్భుతమైన ఆచారంతో కోట్లాదిమంది ఆరాధ్యదైవాలుగా వెలిసిన వారే సమ్మక్క- సారలమ్మలు. సామాన్యమైన గిరిజన కుటుంబానికి చెందిన వీరు అసామాన్యంగా భక్తులు మనస్సులో నిలిచిపోయారు. కేవలం గిరిజనుల నమ్మకం ఇప్పుడు సమస్త జనజాతికి నమ్మకంగా, ఆరాధ్యంగా ఆ దేవతలు వెలిశారు. రెండేళ్లకోమారు జరిగే మేడారాం గిరిజన జాతర చూస్తే..ఆ అమ్మలు జనహృదయంలో ఎంతగా గూడుకట్టుకున్నారో చెప్పలేం. ఇదంతా అమ్మల మీద ఉన్న గౌరవం కావచ్చు..నమ్మకం కావచ్చు.. విశ్వాసం కావచ్చు...కొలిచి మొక్కిన వారికి కొండంత వేల్పులుగా వారు నిలిచి పోయారు. గుడిలేదు.. గంటలు లేవు...కట్టుబాట్లు లేవు..పూజలు, ఆరాధనలు,,హారతులు వంటివి ఏవీ లేకుండా నేరుగా అమ్మలను తలచుకుని మొకకకుని రావడం అన్న ఆధ్యాతిక జాతర బహుశా ప్రపంచంలో ఎక్కడా కానరాదు. ప్రపంచం లోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క-సారక్క జాతర ప్రారంభం కాబోతున్నది. ప్రారంభానికి ముందే వేలాదిగా భక్తులు తరలివచ్చి గద్దెల వద్ద మొక్కులు తీర్చుకుంటున్నారు. మేడారం అంటే గొప్ప జాతర .. రెండేళ్ల కొకసారి వన దేవతలు భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వదిస్తారు. ఇది కేవలం జాతర మాత్రమే కాదు.. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధికెక్కింది. జాతర వచ్చిదంటే తెలుగు రాష్ట్రాలతో పాటు.. భారతదేశం.. ప్రపంచవ్యాప్తంగా భక్తులు మేడారంలో సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుంటారు. కుంభమేళా తర్వాత కోట్ల సంఖ్యలో భక్తులను ఆకర్షించే అతిపెద్ద ఉత్సవంగా నిలిచింది. నాలుగు రోజుల జాతరలో పాల్గొనేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. ఈ ఏడాది జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా జాతర నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. ఈ ఏడాది గద్దెలను అభివృద్ధి చేశారు. జాతరకు నెల ముందు నుంచే లక్షలాది మంది మేడారానికి పోటెత్తారు. నిజానికి వనదేవతలైన సమ్మక్క, సారలమ్మ తల్లి-కూతుర్లు... తెలంగాణ ప్రాంతాన్ని కాకతీయ రాజులు సుమారు 700 సంవత్సరాలు పరిపాలించారు. సమ్మక్క సారలమ్మలు జగిత్యాల జిల్లా ప్రాంతానికి చెందిన గిరిజన జాతికి చెందినవారు. గిరిజనుల దొర మేడరాజు అడవిలో వేటాడుతుండగా.. ఒక పుట్టపై పులులు, సింహాలు కాపలాగా ఉన్న పసిపాప సమ్మక్కను చూసి.. ఆ పాపను తీసుకెళ్లి పెంచుకున్నాడని చరిత్ర ద్వారా తెలుస్తుంది. అప్పటి వరకు కరువు.. కాటకాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు... సమ్మక్క రాకతో సమస్యలు తగ్గిపోయాయి. అంతేకాదు.. ఎలాంటి జబ్బునైనా ఆమె చేతి పసరుతో రోగాలు నయమయ్యా యని చెబుతుంటారు. యుక్తవయస్సు వచ్చిన తర్వాత సమ్మక్కను మేడారం పాలకుడు.... గిరిజన దొర...తన మేనల్లుడు అయిన పగిడిద్ద రాజుకు ఇచ్చి వివాహం చేశారు. వీరి దాంపత్య జీవనంలో సారలమ్మ, నాగులమ్మ అనే ఇద్దరు కుమార్తెలు, జంపన్న అనే కుమారుడు కలిగారు. మేడరాజు పొలవాస ప్రాంతానికి కోయ రాజు కాగా... పగిడిద్ద రాజు మేడారాన్ని పాలించాడని చరిత్ర చెబుతోంది. కాకతీయ సామ్రాజ్యం విస్తరణలో భాగంగా, కాకతీయ మొదటి ప్రభువు మేడరాజు పాలించిన ప్రాంతాన్ని ఆక్రమించేందుకు దండెత్తాడు. ఈ దాడిని తట్టుకోలేక మేడరాజు తన కుమార్తె సమ్మక్క దగ్గర మేడారంలో ఆశ్రయం పొందుతాడు. పగిడిద్ద రాజు కాకతీయుల సామంతుడిగా ఉంటూ, వారికి ప్రతి నెలా కప్పం కట్టేవాడు. మూడు సంవత్సరాలుగా ఏర్పడిన కరువుల వల్ల కప్పం కట్టలేకపోవడం... మేడరాజుకు ఆశ్రయం ఇవ్వడం వంటి కారణాలతో కాకతీయులు ఆగ్రహించి మేడారంపై దండెత్తారు. కాకతీయ సైన్యాన్ని ఎదుర్కొనేంత బలం లేకపోయినా.. పగిడిద్ద రాజు, సమ్మక్క, సారక్క, వారి పిల్లలు సారలమ్మ, నాగులమ్మ, జంపన్నతో సహా కోయ ప్రజలంతా యుద్ధానికి సిద్ధమయ్యారు. బలమైన ఆయుధాలు, గుర్రాలు, ఏనుగులతో వచ్చిన కాకతీయ సైన్యంతో వందల సంఖ్యలో ఉన్న కోయ ప్రజలు బాణాలు, మొండి కత్తులతో భీకరంగా పోరాడారు. ఈ యుద్ధంలో పగిడిద్ద రాజు, సారలమ్మ, నాగులమ్మ వీరమరణం పొందారు. కుటుంబ సభ్యుల మరణాలను చూసిన జంపన్న.. అవమానాన్ని భరించలేక పక్కనే ఉన్న సంపెంగ వాగులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి నుంచి ఆ వాగును జంపన్న వాగుగా పిలుస్తున్నారు. తన కుటుంబ సభ్యులందరూ మరణించారని తెలిసిన సమ్మక్క, ఏమాత్రం వెనుకాడకుండా కాళీమాతలా విజృంభించి శత్రువులను ఎదుర్కొంది. అయితే, వెనుక నుంచి ఒక సైనికుడు దొంగచాటున పొడిచి సమ్మక్కను తీవ్రంగా గాయపరిచాడు. రక్తం కారుతుండగానే ఆమె చిలుకల గుట్ట వైపు వెళ్లి, నెమలినార చెట్టు కింద ఉన్న పుట్ట దగ్గర కుంకుమ భరిణెగా మారి అదృశ్యమైందని చెబుతుంటారు. సమ్మక్క అదృశ్యమైన తర్వాత, గిరిజన ప్రజలకు ఆకాశం నుంచి కొన్ని మాటలు వినిపించాయి. 'ఈ గద్దమీద పుట్టిన ప్రతి ఒక్కరూ వీరుడిలా రాజ్యాన్ని పాలించాలని, ఇక్కడ రెండు గద్దెలు కట్టి రెండేళ్లకొకసారి ఉత్సవం జరిపిస్తే వారి కోరికలు నెరవేరుస్తాను' అని ఆ మాటల సారాంశం. ఈ మాటలను అమ్మ ఆదేశంగా భావించిన గిరిజనులు.. అప్పటి నుంచి అమ్మలకు జాతర నిర్వహిస్తున్నారు. ప్రతి రెండేళ్లకోసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారంలో ఈ మహా జాతర జరుగుతుంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ జాతరలో అనేక సంప్రదాయాలు పాటిస్తారు. మొదటిరోజు కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకొస్తారు. రెండవ రోజు చిలుకల గుట్టలోని కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మక్కను తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠిస్తారు. ఈ దేవతలను గద్దెలపై ప్రతిష్ఠించే సమయంలో భక్తులు పూనకంతో ఊగిపోతారు. మూడవ రోజు అమ్మవార్లు సమ్మక్క, సారక్క ఇద్దరూ గద్దెలపై కొలువుతీరి భక్తులకు దర్శనమిస్తారు. నాలుగవ రోజు సాయంత్రం వారికి ఆవాహన పలికి తిరిగి వనప్రవేశం చేయిస్తారు. దీంతో మేడారం జాతర ముగుస్తుంది. ఈ పూజలను వంశపారంపర్యంగా గిరిజన పూజారులే నిర్వహిస్తారు. అమ్మవార్లకు బంగారంగా బెల్లాన్ని సమర్పించు కోవడం ఇక్కడి ప్రత్యేక ఆచారం.

## ఫ్యూచర్ సిటీలో ఏఐ డేటా సెంటర్

మొదటిపేజీ తరువాయి..

యూపీసీ రిన్యూవబుల్స్ గ్రూప్, వోల్ట్ డేటా సెంటర్స్ కలిసి యూపీసీ వోల్ట్ సంస్థగా ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ సంస్థ భారత్ ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల సామర్థ్యంతో ఏఐకు అనుకూలమైన డేటా సెంటర్ నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టుకు ఐదేళ్లలో రూ.5,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ సరఫరాకు 100 మెగావాట్ల సామర్థ్యంతో ప్రత్యేక పునరుత్పాదక విద్యుత్ ఎ÷-లాంట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే 3వేల మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి. డేటా సెంటర్ ప్రారంభమైన తర్వాత మరో 800 మందికి ఉద్యోగ అవకాశాలుంటాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడంలో ఆధునిక డిజిటల్ మౌలిక వసతులు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు అభివృద్ధిని సాధించడమే రాష్ట్ర లక్ష్యమని స్పష్టం చేశారు. ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అధునాతన ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుకు అవసరమైన ప్రోత్సాహకాలు, సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. నెట్ జీరో సిటీ అభివృద్ధే తెలంగాణ విజన్ లో భాగమని అన్నారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ యువతకు ఏ ఐ శిక్షణ అందించి భవిష్యత్ తరాలకు నైపుణ్యం కలిగిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ఎంఓయూ కుదుర్చుకున్న బృందాన్ని ఆయన అభినందించారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ఏ ఐ సిటీ నిర్మాణానికి అవసరమైన పూర్తి స్థాయి ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే అన్ని ప్రముఖ టెక్ కంపెనీలు ఉన్నాయని, ప్రతిభ, మౌలిక సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఐటీ, పరిశ్రమలు) సంజయ్ కుమార్ మాట్లాడుతూ, పియర్సన్‌తో కలిసి ఉన్నత నైపుణ్యాల కలిగిన మానవ వనరుల అభివృద్ధి దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు.

## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఫాలో-అప్ సమావేశం నిర్వహించాలని ప్రతిపాదించారు. జనవరిలో జరిగే దావోస్ లో జరిగే సదస్సులోని చర్చలు, తీసుకున్న నిర్ణయాల పురోగతిని సమీక్షించుకునేందుకు ఫాలో అప్ సమావేశం ఉపయోగ పడుతుందన్నారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం భాగస్వామ్యంతో ఫాలో అప్ సదస్సు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉ ందన్నారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న అవకాశాలు, పారిశ్రామిక రంగంలో ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలు, ప్రభుత్వ విధానాలను ప్రపంచానికి చూపించాలనే ఆలోచనను పంచుకున్నారు. అందుకే హైదరాబాద్‌లో ఫాలో అప్ ఫోరమ్ నిర్వహించాలలని కోరారు. ముఖ్యమంత్రి ప్రతిపాదనకు వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం సానుకూలంగా స్పందించింది. వివిధ దేశాల నుంచి ప్రతిపాదనలు వచ్చినప్పటికీ.. సమీప భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటామని మేనేజింగ్ డైరెక్టర్ జెరెమిజ్జిన్స్ తెలిపారు. చైనాలో ప్రతి ఏడాది 'సమ్మర్ దావోస్' జరుగుతోందని,సౌదీ అరేబియా కూడా ఆసక్తి ప్రదర్శిస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్, 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్, లక్ష్యాలను సీఎం వివరించారు. తెలంగాణ విజన్‌లోని విభిన్న కోణాలు వివిధ కోణాలు పరస్పర సహకారానికి అవకాశం కల్పించేలా ఉన్నాయని జెరెమిజ్జగ్గ÷న్స్ ప్రశంసించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లో తాము భాగస్వామ్యం పంచుకుంటామన్నారు. తెలంగాణ ఆర్థిక వృద్ధి ప్రయాణంలో కలిసి వస్తామనే సంకేతాలు ఇచ్చారు. హైదరాబాద్లో ప్రతిభావంతమైన మానవ వనరులున్నాయని అభిప్రాయపడ్డారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్కిల్ డెవెలప్మెంట్, స్పోర్ట్స్‌కు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు.

## బీఆర్ఎస్ నేత కేటీఆర్‌కు సిట్ నోటీసులు



మొదటిపేజీ తరువాయి..

ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై సిట్ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించనున్నారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీస్ ఉ న్నతాధికారుల్లో కొందరు ఇప్పటికే అరెస్ట్ అవగా.. ఇప్పుడు నాయకుల విచారణ జరుగుతోంది. ఈ కేసులో ఇటీవలే మాజీ మంత్రి హరీశ్ రావుకు నోటీసులు జారీ చేసిన సిట్ అధికారులు.. ఆయన్ను కూడా ఇటీవల విచారించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయన్ను పలు అంశాలపై విచారించిన అధికారులు.. కీలక సమాచారం రాబట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడంపై హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. 'నిన్న నాకు నోటీసులు ఇచ్చారు. ఇప్పుడు కేటీఆర్‌కు ఇచ్చారు. బొగ్గు స్కామ్‌పై సమాధానం చెప్పే దమ్ములేదు. రేవంత్ రెడ్డి ఎన్ని నోటీసులు ఇచ్చినా.. 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసేదాకా వదలబోము. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా.. రేవంత్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఆయన వెంటపడుతూనే ఉంటాం' అని హరీశ్ రావు స్పష్టం చేశారు. కెటిఆర్‌కు సిట్ నోటీసులపై బిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ఇదంతా కేవలం డైవర్షన్ స్కీమ్ అంటూ విమర్శలు గుప్పించారు. బొగ్గు స్కామ్‌పై సమాధానం చెప్పలేక .. నిన్న నాకు, ఇవాళ కేటీఆర్‌కు సిట్ నోటీసులు ఇచ్చారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసే వరకు వెంట పడుతూనే ఉంటామన్నారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా సీఎం ను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. బామ్మర్ది బాగోతం బయటపెట్టడంతో ఈ నోటీసులు ఇస్తున్నారని అన్నారు. రెండేళ్ల క్రితం నుంచి సడీచప్పుడు లేకుండా ఇప్పుడే నోటీసులు ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలకు తెలుసన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌కు సిట్ నోటీసులు కాంగ్రెస్ సర్కారు నాటకమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ధ్వజమెత్తారు.పాలన గాలికి వదిలి సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి చేస్తున్న చిల్లర ప్రయత్నాలు ఇవి. రాష్ట్రంలో యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని ప్రజల కర్మానికి వదిలేసి దావోస్, అమెరికా పర్యటన పెట్టుకున్నారు. సర్కారు డబ్బుతో జల్సాలు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో పసలేదని న్యాయస్థానాలు తేల్చి చెప్పినా.. కాంగ్రెస్ ప్రభుత్వం మొగలి రేకులు సీరియల్ నడిపిస్తోంది. రేవంత్‌రెడ్డి విదేశాల్లో విహరిస్తూ అక్కడి నుంచి వచ్చే వరకు ఈ సీరియల్ నడిచేలా ఎ÷-లాన్ చేసినట్లు అనిపిస్తోంది. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అన్ని ప్రభుత్వ శాఖల వెన్ను విరిచారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేతలకు నోటీసులు ఇవ్వడం హాస్యాస్పదం అని నిరంజన్‌రెడ్డి అన్నారు. రెండేళ్ల క్రితం నమోదైన కేసులో కేటీఆర్‌కు సిట్ నోటీసులు ఇచ్చిందని బీఆర్ఎస్ నేత సోమా భరత్ విమర్శించారు. 'నోటీసు ఇచ్చి .. విచారణకు వచ్చేందుకు కనీసం 24 గంటల సమయం కూడా ఇవ్వలేదు. రెండ్రోజుల క్రితం మరో సీనియర్‌నేత హరీశ్‌రావుకు నోటీసులు ఇచ్చారు. కేవలం ప్రశ్నిస్తున్న పార్టీ లక్ష్యంగానే నోటీసులు ఇస్తున్నారు. సిట్ ఎందుకు వేశారో కూడా తెలియదు. ఒక పద్ధతి లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. కాంగ్రెస్ అక్రమాలను బయటపెడుతుంటే నోటీసులు ఇస్తున్నారు. విచారణకు కేటీఆర్‌తో పాటు న్యాయవాదిని అనుమతించాలని కోరాం. సాక్షిగా విచారణ చేసినప్పుడు న్యాయవాదిని అనుమతించబోమని ఏసీపీ చెప్పారని భరత్ తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు కచ్చితంగా హాజరవుతానని, పోలీసు అధికారులను కూడా తాను కొన్ని ప్రశ్నలు అడుగుతానని మాజీమంత్రి కేటీఆర్ తెలిపారు. తన ఫోన్ ట్యాప్ అవుతుందా? అని సిట్ అధికారులను అడుగుతానని చెప్పారు. తాము ఏ తప్పు చేయలేదుని, ఎవరికీ భయపడేది లేదని తేల్చి చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ఆయన స్పందించారు. ఈ మేరకు సిరిసిల్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం నోటీసుల నేపథ్యంలో విలేకరులు ప్రశ్నలు అడగగా రేవంత్ రెడ్డి సిట్ అంటే సిట్ స్టాండ్ అంటే స్టాండ్ అనే పరిస్థితి ఉందని కేటీఆర్ చెప్పారు. రేవంత్‌రెడ్డికి పరిపాలన చేతకాదని ఏదో రూపంలో ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం స్కామ్, ఫోన్ ట్యాపింగ్ అంటూ డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం బావమరిది సృజన్ రెడ్డి బొగ్గు స్కామ్‌ను హరీశ్‌రావు ఉదయం బయటపెడితే, సాయంత్రం సిట్ నోటీసులు వచ్చాయన్నారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి కుమారుడు ప్రైవేటు భూములు కబ్జా చేస్తే మాత్రం దానిపై సిట్ ఉండదన్నారు. అమృత్ టెండర్లలో సృజన్‌రెడ్డి కంపెనీకి అర్హత లేకపోయినా ప్రభుత్వం కాంట్రాక్టులు దక్కించుకున్నారని, ఈ విషయంలో కేంద్రమంత్రికి ఆధారాలు ఇచ్చామని ఇంతవరకు దానిపై దర్యాప్తు చేయలేదని కేటీఆర్ తెలిపారు.

## సింగరేణిపై కేంద్రం సంచలన నిర్ణయం




మొదటిపేజీ తరువాయి..

చేయనుంది. ఈ బృందంలో బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు సభ్యులుగా ఉన్నారు. ఈ బృందానికి కేంద్రం మూడు రోజుల సమయం ఇచ్చింది . మూడు రోజుల్లో సింగరేణిలో పర్యటించి.. నైని కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి.. ఆ నివేదికను కేంద్రానికి అందజేయాల్సి ఉంటుంది. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్ టెండర్ల విషయంలో తీవ్రమైన ఆరోపణలు రావడంతో దీనిపై స్పందించిన తెలంగాణ డిప్యూటీ సీఎం, గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క టెండర్లు రద్దు చేసిన విషయం తెలిసిందే. అలాగే నైని బొగ్గు గని టెండర్ల నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్(ఎస్‌సీసీఎల్) కూడా ప్రకటించింది. అయితే.. ఇంతకుముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈరోజు(గురువారం) సాయంత్రం 5:00 గంటల నుంచి బిడ్లు ప్రారంభం కావాల్సి ఉంది. పాలనాపరమైన కారణాలతో టెండర్లను రద్దు చేస్తున్నట్లు సింగరేణి అధికారులు ప్రకటించారు. ఇదిలావుంటే భారత రాష్ట్ర సమితి హయాంలో సింగరేణి బోర్డు నామమాత్రంగా ఉ ండేదని, వారి హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.

## తిరువనంతపురం-చర్లపల్లి మధ్య అమృత్ భారత్

మొదటిపేజీ తరువాయి..

నడవబోతోంది. 23న శుక్రవారం కేరళ రాజధాని తిరువనంతపురం నుంచి ఈ రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. తిరువనంతపురం-చర్లపల్లి మధ్య ఈ అమృత భారత్ రైలు నడవనుంది. అప్పటికే చర్లపల్లి-ముజఫర్ పూర్ (బీహార్) మధ్య ఒక అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ నడుస్తోంది. తిరువనంతపురం- చర్లపల్లి మధ్య నడిచే ఈ రైలు తెలంగాణకు కేటాయించిన రెండో అమృత్ భారత్ రైలు. ఈ రైలు ప్రతి మంగళవారం చర్లపల్లి నుంచి ఉదయం 7.15కు బయలుదేరి.. మరుసటి రోజు (బుధవారం) మధ్యాహ్నం 2.45కు తిరువనంతపురం చేరుకుంటుంది. అక్కడి నుంచి తిరిగి బుధవారం సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరి, తర్వాతి రోజు రాత్రి 11.30 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. రైలు తెలంగాణలోని నల్గొండ, మిర్యాలగూడ స్టేషన్లతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట స్టేషన్లలో ఆగుతుంది. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆధునిక పద్ధతుల్లో, స్వదేశీ సాంకేతికతతో డిజైన్ చేశారు. వివిధ సౌకర్యాలను అందించే ఈ రైళ్లు అందుబాటు ధరల్లోనే ప్రయాణికులకు సేవలు అందించబోతున్నాయి.

## వీబీ జీ రామ్ జీ'కు వ్యతిరేకంగా ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

ఏకం కావాలని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ కోరారు. కేంద్రం తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని వెనక్కి తీసుకుని ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏను పునరుద్ధరించేంత వరకూ తాము పోరాడతామని చెప్పారు. దీనిపై పార్లమెంటు బ్జడెట్ సమావేశాల్లోనూ పోరాటం సాగిస్తామని తెలిపారు. మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం ఉద్దేశం, గతంలో తీసుకువచ్చిన 'మూడు నల్ల వ్యవసాయ చట్టాల' ఉద్దేశం ఒకటేనని విమర్శించారు. జవహర్ భవన్‌లో గురువారం నాడు జరిగిన నేషనల్ ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ కార్మికుల సమావేశంలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పాటు ఉద్దేశానికే చరమగీతం పాడాలని ప్రధాని మోదీ కోరుకుంటున్నారని రాహుల్ ఆరోపించారు. రాజుల పాలనలా ఇండియాను మార్చాలని బీజేపీ అనుకుంటోందన్నారు. పేద ప్రజలందరికీ పని హక్కును ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ కల్పిస్తే, ఆ ఉద్దేశాన్ని దెబ్బతీయడమే బీజేపీ, మోదీ కోరిక అని తప్పుబట్టారు. కొద్దికాలం క్రితం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను వాళ్లు తెచ్చారని, అంతా కలిసికట్టుగా ప్రభుత్వంపై పోరాటం జరిపామని, రైతులు దాన్ని అడ్డుకున్నారని గుర్తు చేసారు. దాంతో ఆ నల్ల చట్టాలను కేంద్రం రద్దు చేసిందన్నారు. రైతుల విషయంలో అప్పుడు చేసినట్టే ఇప్పుడు అదే పని కార్మికుల విషయంలోనూ చేస్తున్నారని అన్నారు. కొత్త చట్టంతో బీజేపీ పాలిత రాష్ట్రాలకే పనులు, నిధులను కేంద్రం కేటాయిస్తుందని చెప్పారు. పేద ప్రజల పని హక్కును కేంద్రం హరిస్తూ, ఆధునిక భారత్‌ను విచ్ఛిన్నం చేయాలని కుట్ర జరుపుతోందని రాహుల్ ఆరోపించారు. కేంద్రాన్ని అడ్డుకునేందుకు అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉన్న ప్రతిఒక్కరూ ఐక్యంగా నిలబడినప్పుడే కేంద్రం వెనక్కి తగ్గుతుందన్నారు. ఈ సదస్సులో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పలువురు సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాకు పిల్లలను దూరం చేసే యోచన

మొదటిపేజీ తరువాయి..

బ్లూమ్‌బర్గ్‌తో లోకేశ్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఒక నిర్దిష్ట వయస్సు కంటే తక్కువ ఉన్న యువకులు అలాంటి ప్లాట్‌ఫామ్‌లలో ఉండకూడదు. ఎందుకంటే వారు బహిర్గతం చేసే కంటెంట్‌ను పూర్తిగా అర్థం చేసుకోలేరు. అందువల్ల, బలమైన, చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ అవసరం కావచ్చు. ఆ దిశగా మేం ఆలోచిస్తున్నాం' అని లోకేశ్ వెల్లడించారు.


**CHANGE OF NAME**

I, **NAJEEBUNNISA W/O TAUFEEQUE AHMED (Old name)** born on 28-06-1973 residence of hno. 9-425/1, Teachers Colony Adilabad-504001 Telangana. Presently holding passport No. U8695401 issued on 24-02-2021 hereby changing my name and my Husband name in future we will be known as **SYEDA NAJEEBUNNISA and SYED TAUFEEQ AHMED (Husband) (New Name)** for the sake of my passport to be corrected accordingly.

**DECLARANT.**
**SYEDA NAJEEBUNNISA**
**W/O SYED TAUFEEQ AHMED**

**Place: Adilabad**
**Date: 22-01-2026**

# ఆదివాసీల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

– రాష్ట్ర దేవాదాయ, అటవీ, ప ర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ – కేస్లాపూర్ జాతరలో నాగోబా దర్బార్






**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 22, (ప్రజా జ్యోతి) :** ఆదివాసి గిరిజనుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమ ని రాష్ట్ర దేవాదాయ అటవీ ప ర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. ఆదిలా బాద్ జిల్లా ఇంద్రవెల్లిమండలం కేస్లాపూర్ గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ప్రసిద్ధ నాగోబా జాతర సందర్భంగా ని ర్వహించిన 'నాగోబా దర్బార్' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవా దాయ, అటవీ, పర్యావరణ శా ఖ మంత్రి కొండా సురేఖ ము ఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాగోబా దే వతను దర్శించుకుని భక్తి శ్రద్ధ లతో ప్రత్యేక పూజలు నిర్వ? హించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మాట్, ఎస్పీ అఖిల్ మహాజ న్, మేస్రం వంశీయులు మంత్రి కి సాదర స్వాగతం పలికారు. మేస్త్రం వంశీయులు, అధికా రులు మంత్రిని శాలువాలతో సత్కరించి నాగోబా చిత్రపటా న్ని అందించారు.

**నాగోబా జాతర గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక :** అనంతరం నిర్వహించిన నాగో బా దర్బార్ లో మంత్రి పాల్గొని మాట్లాడుతూ, నాగోబా జాతర భారతదేశంలో ఆదివాసీలుని ర్వహించే పండుగల్లో రెండవ అతిపెద్ద జాతర అని పేర్కొన్నారు. ఈ జాతర గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మ గౌర వానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఆదివాసీలు, ప్రజలందరికీ నూతన సంవత్సరం, సంక్రాం తి, సమ్మక్క, సారలమ్మ జాతర శుభాకాంక్షలు తెలిపారు.

**ఆలయ అభివృద్ధికి రూ. 22 కోట్లు :** నాగోబా దేవాలయ సమగ్ర అ భివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 22 కోట్లు మంజూరు చేసి నట్లు మంత్రి ప్రకటించారు. భ క్తులకు మెరుగైన సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పనతో పా టు ఆలయ పరిసరాల అభివృ ద్ధికి ఈ నిధులు ఉపయోగించ నున్నట్లు తెలిపారు. నాగోబా చరిత్ర, విశిష్టత, సాంప్రదాయా లను మంత్రి వివరించారు.

**ఆలయ సిబ్బందికి ప్రభుత్వ వేతనాలు :** ధూప, దీప, నైవేద్యం పథకం కింద నాగోబా ఆలయంలో ప నిచేస్తున్న ఏడుగురు సిబ్బందికి ప్రభుత్వం తరపున వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. దేవాలయంలో సిబ్బంది ని యామకానికి చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు. గిరిజన సంప్రదాయ దేవాల యాల పరిరక్షణకు ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలుస్తుంద? న్నారు.

**1942 నుంచే కొనసాగుతున్న దర్బార్**
**– సమస్యల పరిష్కార మే ఉద్దేశ్యం**

1942 నుంచి కొనసాగుతున్న నాగోబా దర్బార్ ప్రధాన ఉద్దే శ్యం ఆదివాసీల అర్జీల పరిష్కా రమేనని మంత్రి స్పష్టం చేశా రు. అటవీ భూముల సమస్య లు, పోడు భూముల సమస్య లను ప్రాధాన్యత క్రమంలో పరి ష్కరిస్తామని తెలిపారు. అట వీ ప్రాంతాలు రహదారులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ ధర్బార్ కు అ ధ్యక్షత వహించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతా ల్లో విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. రూ. 200 కోట్లతో యంగ్ ఇం డియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ స్కూల్?కు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేసినట్లు తెలిపా రు. అలాగే రూ. 13 కోట్లతో వి ద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటు, పోడు భూముల సర్వే వేగ వం తం చేయనున్నట్లు వెల్ల డించా రు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పా యల్ శంకర్ మాట్లాడుతూ, ఆ దివాసీ తెగల సమస్యల పరి ష్కారానికి రాష్ట్ర, కేంద్ర ప్రభు త్వాల సమన్వయంతో నిరం తరం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. వరంగల్ జిల్లా మే డారం సమ్మక్క సారక్క జాతర సందర్భంగా అక్కడే నిర్వహిం చిన క్యాబినెట్ మంత్రి వర్గ స మావేశం మాదిరిగా వచ్చే జా తరకల్లా ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్ లో కూడా నిర్వహిం చి ఈ ప్రాంత సమస్యలను మ రింత అవగాహన చేసుకుని అ భివృద్ధికి సహకరించాలని కో రారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, జిల్లాలో ఇంది రమ్మ ఇండ్ల పథకం కింద 16,4 05 ఇండ్లు మంజూరు చేశామని, ఇందుకోసం రూ. 156 కో ట్లు విడుదల చేసినట్లు తెలిపారు. పీవీటీజీ కుటుంబాలకు ప్రత్యేకంగా 639 ఇళ్లు మంజూ రు చేసినట్లు పేర్కొన్నారు. ఇం దిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగ వంతం చేస్తామని ఈ సంద ర్భంగా కలెక్టర్ వివరించారు. ఆ దివాసీ కనకరాజు కు పద్మశ్రీ ల భించిందని తెలిపారు. ఈనెల 26న దేశ రాజధాని ఢిల్లీలో జ రగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలలో పెందూర్ శాంతా బాయికి ఆహ్వానం లభించిం దని వివరించారు. ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మాట్ మాట్లా డుతూ, గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, మౌలిక వసతులు, ఆర్? ఓ ఎఫ్?ర్ పట్టాల సమస్యల పరిష్కారానికి ఐటీడీఏ నిరంత రం కృషి చేస్తోందని తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతా లలో విద్యా, వైద్యం, రవాణా సౌకర్యం వంటి సమస్యల పరి ష్కారానికి ఐటీడీఏ చర్యలు తీసుకుంటుందని వివరించా రు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఆదివాసీల సమస్యల పరిష్కారంలో పోలీ స్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, తండాల సమస్య లపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీలు రాయి సెంటర్లను ఏర్పాటు చేసుకొని చిన్న చిన్న సమస్య లను అక్కడే పరిష్క రించుకునే పద్ధతి బావుందని అన్నారు. అనంతరం 9 మంది ఆదివాసీ గిరిజన రైతులకు ఆ ర? ఎఫ్?ర్ పట్టాలను గిరిజ నులకు మంత్రి, కలెక్టర్ అంద జేశారు. అలాగే అటవీశాఖ కు సంబంధించి పాటల సీ డి ని మంత్రి ఆవిష్కరించారు. అంత కుముందు దర్బార్ లో గిరిజన, ఆదివాసి చిన్నారులు చేసిన నృత్యాలు, భద్రాచలం, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర ల నుండి వచ్చిన ఆదివాసిల సాంస్కృ తిక నృత్యాలు అందరిని ఆక ర్షించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి ప్ర శాంత్ బాజీరావ్ పాటిల్, పోలీ స్ శాఖ అధికారులు, కెస్లాపూర్ సర్పంచ్ మెస్రం తుకారం జిల్లా సార్ మేడి తొడసం అమృత్ రావ్, వివిధ శాఖల అధికారు లు, ప్రజా ప్రతినిధులు, మేస్రం వంశీయులు, పెద్ద సంఖ్యలో ఆ దివాసీ గిరిజనులు పాల్గొన్నారు.

# ఆదివాసీలను అవమాన పరిచి, కించ పరిచి, లంబాడాలకు అనుకూలంగా తప్పుడు అఫిడవిట్ దాఖలు

- సబ్య సాచి గోష్‌ను ఉద్యోగం నుంచి తొలగించాలి
- తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రె సిడెంట్ గోడం గణేష్




**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 22, (ప్రజా జ్యోతి) :** ఆదివాసీలను అవమానపరిచే విధంగా, వారి మనోభావాలను కించపరుస్తూ, ఎలాంటి సమగ్ర విచారణ లేకుండా లంబాడాల కు వత్తాసు పలుకుతూ నిరా ధారమైన సమాచారంతో సు ప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన సబ్యసాచి గోష్ -- చీఫ్ సెక్రెటరీ టు గవర్నమెంట్, ట్రై బల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌ను వెంటనే ఉద్యోగం నుండి తొల గించాలని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణే ష్ డిమాండ్ చేశారు. గురువా రం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవె ల్లి మండలం కేస్లాపూర్ ప్రజా దర్బార్ లో గోడం గణేష్ మా ట్లాడుతూలంబాడాలు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 ప్రకారం ఎస్టీ జాబితాలో లేకు న్నా, అసెంబ్లీ--పార్లమెంట్ తీ ర్మానాలు, రాష్ట్రపతి ఆమోదం లేకున్నా గత 50 సంవత్సరా లుగా అక్రమంగా ఎస్టీ రిజర్వేష న్లు అనుభవిస్తూ, నిజమైన అ డవి బిడ్డలకు చెందవలసిన వి ద్య, వైద్యం, ఉద్యోగాలు, ఉపా ధి, అభివృద్ధి, సంక్షేమ పథకా లన్నింటిలో తీవ్ర అన్యాయం చే స్తూ వస్తున్నారని అన్నారు. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచా రణ కొనసాగుతున్న సమయం లో, ఒక ప్రభుత్వ ఉన్నతాధి కారి అయిన సబ్యసాచి గోష్ నిరాధారమైన సమాచారాన్ని కూడగట్టి, నివేదికల రూపంలో కోర్టుకు సమర్పించి, లంబాడా లకు అనుకూలంగా తీర్పు వ చ్చేలా లేని దానిని సృష్టించి కో ర్టును తప్పుదోవ పట్టించే ప్ర యత్నం చేస్తున్నారని ఆరోపిం చారు. ఇది న్యాయవ్యవస్థపై దాడి, ఆదివాసీ చట్టాల ఉల్లం ఘన, భారత రాజ్యాంగానికి వి రుద్ధమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. నిజమైన ఆదివా సీల సాంస్కృతిక, సాంప్రదా య, సామాజిక విలువలను కించపరుస్తూ, వారి మనోభా వాలను గాయపరిచే విధంగా వ్యవహరించడం అత్యంత దు ర్మార్గమైన చర్యగా గోడం గణేష్ పేర్కొన్నారు. ఆదివాసీలు సాగు చేస్తున్న పోడు భూముల్లో ఫారె స్ట్ అధికారులు కందకాలు, ట్రెం చులు తవ్వడం తక్షణమే ఆపా లని, రోడ్లు, బ్రిడ్జిలు, కరెంట్ కో సం అవసరమైన అనుమతు లు వెంటనే ఇవ్వాలని, ఆదివా సీలు సాగు చేస్తున్న పోడు భూ ములకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల కోసం ప్రత్యేక డీ ఎస్సీ నిర్వహించి బ్యాక్?లాగ్ పోస్టులు పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని, రాష్ట్రంలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని, ఆదివాసీలకు చెం దిన పురాతన దేవస్థానాలకు ప్రత్యేక నిధులు కేటాయించాల ని, రాయల్ కోరి, పద్మాల్ పూ రి, కాకో, గొంది ఆలయాలతో పాటు, దండారి బృందాలకు ఆ దివాసీ నిధులను వెంటనే విడు దల చేయాలని విజ్ఞప్తి చేశారు. మండల, జిల్లా కేంద్రాల్లోని కొ మురం భీం కాలనీల్లో నివసిస్తు న్న ఆదివాసీలకు ఇంటి స్థలాల పట్టాలు మంజూరు చేసి, ఇంది రమ్మ ఇళ్లు, విద్య, వైద్యం, క రెంట్, రోడ్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పిం చాలని డిమాండ్ చేశారు. ప్ర భుత్వం తక్షణమే పరిష్కరించ కపోతే, ఆదివాసీ సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా రాజ్యాం గ బద్ధముగా ఉద్యమాలకు సి ద్ధమవుతామని గోడం గణేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గోడం గణేష్ తో పా టు రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొ డప నగేష్, రాష్ట్ర కార్యదర్శి పూర్క బాపూరావు, రాష్ట్ర మ హిళ సంఘం అధ్యక్షురాలు పెందూర్ పుష్పారాణి, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు పెందూ ర్ దాదేరావు, జిల్లా ప్రధాన కా ర్యదర్శి వెట్టి మనోజ్, ఆదివాసి మహిళా సంఘం జిల్లా అధ్య క్షురాలు గోడం రేణుక, ఆదివాసి మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉయిక ఇందిర, ఆది వాసి విద్యర్తి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలాం వరు ణ్ తదితరులు పాల్గొన్నారు.

## జన్నారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా శ్రీనివాస్



**జన్నారం, జనవరి 22 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా వరుసగా మూడుసార్లు హ్యాట్రిక్ విజయం సాధించిన కామన్ పెల్లి సర్పంచ్ పేరం శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కిష్టాపూర్ సర్పంచ్ వాసాల నరేష్ ఉపాధ్యక్షులుగా రాంపూర్ సర్పంచ్ నూతిరామయ్య, రోటి గూడ సర్పంచ్ జెల్లపెల్లి గోపాల్, చింతగూడ సర్పంచ్ సుతారి సుమలత వినయ్, సంయుక్త కార్యదర్శిగా మహమ్మదాబాద్ సర్పంచ్ రామటెంకి శంకర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం మండల నూతన అధ్యక్షుడు పేరం శ్రీనివాస్ మాట్లాడుతూ సర్పంచులకు రావల్సిన బకాయిలు రావడానికి ప్రభుత్వం తో తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్క మంచిర్యాల పర్యటనను అడ్డుకుంటాం

– రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**మంచిర్యాల, 22, జనవరి (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లాకు వస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటనను అడ్డుకుంటామని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకు, కార్మికులకు కనీస మౌలిక వసతులు కల్పించనందుకు మరియు పట్టాల సమస్యలను పరిష్కరించనందుకు మంచిర్యాల జిల్లాకు వస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారిని అడ్డుకోవాలిసింది గా మంచిర్యాల జిల్లా ప్రజలకు అయన పిలుపునిచ్చారు . సింగరేణి సంస్థను ఏటీఎం గా వాడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు ఇచ్చి సింగరేణిని దోచుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి. అన్నారు.

## సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు కనీస పెన్షన్ 10 వేలకు పెంచాలి

– సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్



**మంచిర్యాల, 22, జనవరి (ప్రజా జ్యోతి) :** సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు కనీస పెన్షన్ ను 10 వేలకు పెంచాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ నాయకులు కోరారు .గ్రేటర్ హైదరాబాద్ పోచారం సర్కిల్ లోని కొర్రెముల సుప్రభాత్ టౌన్ షిప్ లో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రామచందర్ రావు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు కనీస పెన్షన్ ను 10 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు . గత కొన్ని సంవత్సరాల నుంచి కరువు భత్యం తో కూడిన పెన్షన్ కావాలని, ఢిల్లీ, వారణాసి, కోల్ కత్తా, కొత్త గూడెంలలో భారీ ప్రదర్శన చేపట్టడం జరిగిందని, రిటైర్డ్ ఉద్యోగులకు అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా ఇవ్వాలని ఎన్నో సార్లు వివిధ మంత్రులకు, అధికారులకు విన్నవించుకోవడం జరిగిందని తెలిపారు. సిపిఆర?ఎస్ మెడికల్ కార్డ్ ఉన్నవారికి యాజమాన్యం కార్డులో ఎంత బ్యాలన్స్ ఉందో ప్రతి నెల సింగరేణి యాజమాన్యం మొబైల్ ఫోన్ కు మెసేజ్ పంపాలని, ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ మార్చి నెలలో కొత్తగూడెం లో జరిగే ప్రదర్శనలో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఈ సమావేశంలో తీర్మానించారు గత నెలలో జరిగిన జనరల్ బాడీ సమావేశం కు భోజన ఏర్పాట్లు చేసిన సామంతుల నర్సింగ్ రావును కార్యవర్గ సభ్యులు అభినందించారు. చివరగా అసోసియేషన్ ముఖ్య సలహాదారులు టి.ఉమాకర్ వందన సమర్పణ గావించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రాంచందర్ రావు, ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, ఎం.విజయ బాబు కె.బీరయ్య, ఎస్.నర్సింగ్ రావ్ టి.ఉమాకర్, పార్థసారథి, జయంత్ కుమార్,,ఎం.రాజనర్సు, చుక్కల నర్సయ్య, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

– సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి




**ఖానాపూర్ జనవరి 22 (ప్రజా జ్యోతి) :** ఆటలు మానసిక పరి పక్వతకు దోహదం చేస్తాయని, గెలుపు ఓటములతో పనిలేకుండా ప్రయత్నించాలని ఖానాపూర్ మండల పాత ఎలాపూర్ గ్రామ సర్పంచ్ ఏలేటి ప్రశాంతన్నారు సి.ఎం. కప్ చైర్మన్ ఎంపీడీవో రమాకాంత్ ఎంఈఓ సంధ్యారాణి నాలుగు గ్రామ పంచాయతీల క్లస్టర్ సి.ఏం.కప్ క్రీడాకారుల ఎంపిక పోటీలు పాత ఎల్లాపూర్‌లో గురువారం జరిగిన. సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామపంచాయతీల క్రీడాకారులతో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఆటల్లో పోటీలు నిర్వహించారు. సభలో వక్తలు మాట్లాడుతూ మానసిక దృఢత్వం, ఆరోగ్యం కోసం ఆటలు అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల క్రీడాకప్ కన్వీనర్, ఎం.ఇ.ఓ సంధ్యారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆ సూరి రమాదేవి క్లస్టర్ గావాల సర్పంచులు ఉప సర్పంచ్లు గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా క్రీడాకారులకు ఎల్లాపూర్ సర్పంచ్ ఎలేటి ప్రశాంత్ రెడ్డి పండ్లు పానీయాలు మినరల్ వాటర్ సదుపాయాలు ఏర్పాటు చేశారు.

## సాయిబాబా వార్షికోత్సవ హుండీ లెక్కింపు

ఆదాయం 3లక్షల 39 వేల 841 నగదు,, 30 తులాల వెండి



**ఖానాపూర్ జనవరి 22 (ప్రజా జ్యోత) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని పవిత్ర ఉత్తర వాహిని శ్రీ శివ సమాజ్ జంగల్ హనుమాన్ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం బుధవారంతో ఘనంగా ముగిసింది ఈ మేరకు ఆలయ కమిటీ గురువారం ఉండి లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు వత్తాజలతే కానుకల రూపంలో నగదుగా ఉండిలో 3 లక్షల 39 వేల 841 రూపాయలు అలాగే 30 తులాల వెండి సమకూరిందని అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొక్కుల ప్రదీప్ కరిపే శ్రీనివాస్ బిసి రాజన్న సుమన్ ఎస్ బీమన్నా బండారి కిషోర్ ఘంటసాల గంగాధర్ పడాల రాజశేఖర్ మహేష్ సంజీవరావు గుగ్గుల రాజేందర్ జువ్వి దేవేందర్ మడిగేలగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ చేరుకున్న భగవాన్ శ్రీసత్యసాయి ప్రేమ వాహిని రథయాత్ర

– ఘనంగా స్వాగతం పలికిన భక్తులు





**ఖానాపూర్ జనవరి 22 (ప్రజా జ్యోతి) :** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా భారతదేశ వ్యాప్తంగా భక్తులకు స్వామివారి దివ్యమంగళ స్వరూప దర్శనం అందించేందుకు ఏపీలో ని పుట్టపర్తి ప్రశాంతి నిలయం నుండి గత నెలలో బయలుదేరిన ప్రేమ ప్రవాహిని రథోత్సవం గురువారం తెలంగాణ రాష్ట్రంలోనినిర్మల్ జిల్లా చేరుకుంది ఖానాపూర్ సత్య సాయి బాబా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి సాయి ప్రేమ రథానికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణంలో పురవీధుల గుండా ర్యాలీని నిర్వహించగా భక్తులు స్వామివారి రథాన్ని సందర్శించి ప్రత్యేకంగా అలంకరించిన స్వామివారి చిత్రపట, పాదాలను దర్శించుకున్నారు. పుట్టపర్తి లో అందించే ఉచిత వైద్య సేవలు గురించి నిర్వాహకులు వివరించారు. ఖానాపూర్ కు సత్యసాయి సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథోత్సవం చేరుకోగానే తహసిల్దార్ సుజాత రెడ్డి ఎంపీడీవో రమాకాంత్, ఎంపీఓ చిక్యాల రత్నాకర్ రావు దంపతులు ఖానాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మున్సిపల్ వైస్ చైర్మన్ కావాలి సంతోష్ తోపాటు భక్తులు ఘన స్వాగతం పలికారు. ఈ రథం వెంట సత్యసాయి సేవాసమితి నిర్మల్ జిల్లా అధ్యక్షులు బీమ్ సింగ్, రవికుమార్, భూమన్న, హరిచందర్ రెడ్డి, సి.సత్తయ్యతో కొక్కుల ప్రదీప్ వీళ్ళ రాజేందర్ గౌడ్ పాటు మహిళా భక్తులు సత్య సాయి ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ మండలంలోనె ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించాలని నిరసన



**ఖానాపూర్ జనవరి 22 ప్రజాజ్యోతి :** ఖానాపూర్ మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలంటూ ఖానాపూర్ జేఏసీ నాయకులు గురువారం నిరసన ప్రదర్శన చేశారు ఈ కార్యక్రమం లో నాయకులు నంది రామయ్య కాశివేణి ప్రణయ్ కుమార్ అకుల శ్రీనివాస్ కొండాడి రంగారావు అంకం మహేందర్ పుప్పాల ఉపేందర్ అనిల్ రావు ఎనుగందుల నారాయణ తోట సుమిత్ గౌరీకర్ రాజు తదితరులు పాల్గొన్నారు ఇంటిగ్రేట్ స్కూల్ ఖానాపూర్‌లో నిర్మించే వరకు ఉద్యమం ఆగదని అన్నారు.

## ప్రజాసేవలో ప్రజా జ్యోతి

– భారతీయ జనతా పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ కొట్నక్ విజయకుమార్




**కొమరం భీం జిల్లా ప్రతినిధి జనవరి 22 ప్రజా జ్యోతి :** కొమరం భీం జిల్లా కేంద్రం లోని ఆసిఫాబాద్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కొట్నాక్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక ప్రజాసేవలో ప్రజా జ్యోతి పేద ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ పరిష్కారానికి ప్రత్యేక చొరవ అభినందనీయమన్నారు జర్నలిజంలో నిజాయితీగా నీతిగా ప్రజా సేవే ప్రథమ లక్ష్యంగా ముందుకెళ్లడం చాలా సంతోషం అన్నారు మునుముందు మరెన్నో మారుమూల ప్రాంతాల సమస్యలను ప్రత్యేక కథనాలతో ప్రజా సమస్యలను తీర్చడంలో ముందుండాలని కోరారు కార్యక్రమంలో ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బైరగోని సతీష్ గౌడ్ భారతీయ జనతా పార్టీ మండల నాయకులు నానాజీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం సాటి మనిషి ప్రాణానికి భరోసా

### డా. లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా ఫిబ్రవరి 3న రక్తదాన శిబిరం కొండెడ్ గ్రామంలో బీఆర్ఎస్ నేతల సన్నాహక సమావేశం

మహబూబ్‌నగర్, జనవరి 22 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :
నీవు ఇచ్చే రక్తం సాటి మనిషి ప్రాణాన్ని నిలబెట్టుతుందనే సందేశంతో, మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డా. లక్ష్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరిం



చుకుని ఫిబ్రవరి 3న ఉదయం 9 గంటలకు ప్రేమ్ రంగ్గా గార్డెన్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరాన్ని ఘనంగా విజయవంతం చేయడానికి నేడు కొండెడ్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.
ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ, తాము ఇచ్చే రక్తదానం ఎవరో ఒకరి ప్రాణాన్ని కాపాడుతుందనేది గర్వకారణమని, దానిని అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. రక్తదానం ద్వారా సమాజానికి సేవ చేయడమే లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ డాక్టర్ కొడుగల్ యాదయ్య, గ్రామ సర్పంచ్ పానుగంటి యాదయ్య, ఉపసర్పంచ్ సతీష్, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రణిల్ చందర్, మూఢ డైరెక్టర్లు ఇంతియాజ్ ఖాన్, శ్రీకాంత్, కరాటే శ్రీను, గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ సత్యనారాయణ, శేఖర్ రెడ్డి, రమేష్ జి, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జనవరి 22 (ప్రజా జ్యోతి):
వనపర్తి జిల్లాలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్



ఆదర్శ్ సురభి తెలిపారు. గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల సన్నద్ధతపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా ప్రచురణ, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ సెంటర్లు, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ పేపర్ ముద్రణ తదితర అంశాలపై సూచనలు చేశారు. నామినేషన్ సమయంలో వెబ్‌కాస్టింగ్ నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలకు సంబంధించిన ఫోటోతో కూడిన ఓటర్ల జాబితా ఇప్పటికే విడుదల చేసినట్లు తెలిపారు. 80 వార్డులకు గాను 1,17,441 ఓటర్ల కోసం 191 పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ నిర్వహిస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ యాదయ్య, డీపీఓ రఘునాథ్, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతే లక్ష్యం "ఆరైవ్ - అలైవ్"తో ప్రమాదాల నివారణకు పోలీసుల కృషి

### పోలేపల్లి సెజ్ ఆమ్నీల్ ఆంకాలజీ సిబ్బందికి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

మహబూబ్‌నగర్, జనవరి 22 ( ప్రజా జ్యోతి బ్యూరో )
తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ఆరైవ్ అలైవ్" నినాదాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లేందుకు జిల్లా




పోలీసు శాఖ చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆధ్వర్యంలో రాజాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలేపల్లి సెజ్ ఆమ్నీల్ ఆంకాలజీ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బందికి రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్‌బెల్ట్ వాడకం ప్రాణాలను కాపాడుతుందని వివరించారు. త్రిబుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి కారణాల వల్ల తీవ్ర ప్రమాదాలు సంభవిస్తున్నాయని హెచ్చరించారు. ముఖ్యంగా హైవేల్లో ప్రయాణించే వారు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. అనంతరం రోడ్డు భద్రత ప్రతిజ్ఞను ఎస్పీ చేయించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సీనియర్ జనరల్ మేనేజర్ లక్ష్మణ్ గుహిలోత్, జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున గౌడ్, రాజాపూర్ ఎస్ఐ శివానందం గౌడ్, పోలీసు సిబ్బంది, కంపెనీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# జర్నలిజాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

### నిజాయితీ జర్నలిజమే సమాజానికి బలం

### అక్రమ వసూళ్లపై కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ సునీత రెడ్డి

### టి.యు.డబ్ల్యూ జె (ఐజేయు) డైరీ ఆవిష్కరణ

వనపర్తి ప్రతినిధి, జనవరి 22 (ప్రజా జ్యోతి):
జర్నలిజాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టి.యు.డబ్ల్యూజె–ఐజేయు) ఆధ్వర్యంలో ముద్రించిన డైరీని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు మాధవరావు, రాష్ట్ర కార్యదర్శి జి.



మధు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జర్నలిజం సమాజానికి నాలుగో స్తంభమని పేర్కొన్నారు. జర్నలిస్టులు ప్రజలు–ప్రభుత్వం మధ్య వారధిగా వ్యవహరిస్తూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కార దిశగా కృషి చేయాలన్నారు. ప్రలోభాలకు లోనుకాకుండా నిజాయితీతో వార్తలు అందించడం ద్వారా జర్నలిజం విలువలను కాపాడాలని సూచించారు. జిల్లా ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల ముసుగులో అక్రమ వసూళ్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు



తప్పవని హెచ్చరించారు. పనిచేసే నిజమైన జర్నలిస్టులకు పోలీస్ శాఖ పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. నూతన అక్రిడేషన్లు వచ్చిన వెంటనే జర్నలిస్టుల వాహనాలకు గుర్తింపుగా స్టిక్కర్లు అందిస్తామని తెలిపారు. అక్రిడేషన్ కార్డు ఉన్నవారికే వాహనాలపై ప్రెస్ స్టిక్కర్ ఉండాలన్నారు. సమస్యాత్మక వార్తలను మాత్రమే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి. మధు గౌడ్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, జర్నలిస్టు భవన్‌కు ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్వో సీతారాములు, ఎస్పీపీఆర్వో రాజ గౌడు, జాతీయ కౌన్సిల్ సభ్యులు మల్యాల బాలస్వామి, రాష్ట్ర హౌస్ సైట్ కో–కన్వీనర్ జి. శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్టులు పోలిశెట్టి బాలకృష్ణ, నాగేంద్రచారి, వెంకట్ గౌడు, జిల్లా కోశాధికారి మన్యం, జిల్లా కార్యదర్శి కమల్ రెహమాన్, చిన్న రాజు, క్రమశిక్షణ కమిటీ సభ్యులు పికిలి రాము, తిరుపతయ్య, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి నరసింహ రాజ్, ప్రచార కార్యదర్శి రవి, పట్టణ అధ్యక్షులు తైలం అరుణ్ కుమార్, కార్యదర్శి సి. ఆంజనేయులు, పీఆర్ టీవీ సీఈవో చంద్రమౌళి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిస్తాం: జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల జనవరి 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి):
మున్సిపల్ ఎన్నికలను ఎలాంటి



తప్పిదాలకు అవకాశం లేకుండా పకడ్బందీగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తెలిపారు.గురువారం మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,మున్సిపల్ కమిషనర్లు,ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు,సిబ్బంది అనుభవజ్ఞులై ఉండాలని వారికి అవసరమైన శిక్షణను సకాలంలో పూర్తి చేయాలన్నారు.పోలింగ్ స్టేషన్లలో ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని,కొన్ని హరిత పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచించారు.పోలింగ్ కేంద్రాల లోపలనే కాక బయట కూడా వెబ్ కాస్టింగ్ నిర్వహించడంపై ఆలోచించాలని తెలిపారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తులు కేటాయించిన వెంటనే బ్యాలెట్ పేపర్స్ ను తప్పులు



లేకుండా ప్రింటింగ్ చేయించాలన్నారు.కౌంటింగ్ త్వరగా పూర్తి చేసేందుకు అవసరమైనన్ని ఎక్కువ టేబుల్స్ ఏర్పాటు చేసుకోవచ్చన్నారు.ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆయా జిల్లాల ఎన్నికల యంత్రాంగం పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పలువురు ఎన్నికల అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ మాట్లాడుతూ,జోగులాంబ గద్వాల జిల్లాలోని నాలుగు పురపాలికల్లో మొత్తం 77 వార్డులలో 189 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి అక్కడ వెబ్ కాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్,ప్రిసైడింగ్ అధికారులు,ఇతర సిబ్బందికి అవసరమైన శిక్షణ పూర్తి చేస్తామన్నారు.పోలింగ్ సందర్భంగా 430 మంది ప్రిసైడింగ్,846 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులతో పాటు 1964 మంది ఓపిఓలు విధులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.నామినేషన్,ఎన్నికల సామాగ్రి పంపిణీ,రిసెప్షన్ కేంద్రాలతో పాటు కౌంటింగ్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లన్నీ చేయనున్నట్లు పేర్కొన్నారు.బ్యాలెట్ బాక్సుల కొరత లేకుండా అదనంగా బాక్సులను అందుబాటులో ఉంచుతామని చెప్పారు.సమస్యత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన పోలీస్ బందోబస్తును నియమించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం,మున్సిపల్ కమిషనర్లు,ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఖాకీ కవచంలో రాజకీయ గుండాలు.?

### మధిగట్ల యువకుడిపై దాడి కేసులో కొత్త మలుపు నిందితుడితో పోలీసుల చెట్ట పట్టాల్

### దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతతో సీఐ సాన్నిహిత్యం

### పోలీసుల తటస్థతపై వెల్లివిరుస్తున్న ప్రజాగ్రహం

మహబూబ్‌నగర్, జనవరి 22 ( ప్రజా జ్యోతి బ్యూరో )
మద్దిగట్ల గ్రామానికి చెందిన వెంకటేష్ గౌడ్‌పై జరిగిన దాడి ఘటనలో



పోలీసుల నిర్లక్ష్యం, అధికార దుర్వినియోగం ఆరోపణలు రోజురోజుకూ బలపడుతున్నాయి. భూత్పూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూపతిరెడ్డిలు వెంకటేష్ గౌడ్ అనే యువకుని పై దాడి చేసిన కేసులో రెండవ ముద్దాయిగా ఉన్న భూపతి రెడ్డి పోలీసులతో అంట కాగుతున్న ఫోటోలు సోషల్ మీడియాలో గురు వారం వైరల్ గా మారాయి. ఈ ఘటనకు సంబంధించి బయటకు వచ్చిన ఒక ( ఫైల్ .? )ఫోటో, చట్టం ఎవరి పక్షాన నిలుస్తోంది.? అన్న సందేహాలను మరింత తీవ్రం చేస్తోంది. వెంకటేష్ గౌడ్‌పై దాడి చేసిన ప్రధాన నిందితుడిగా బాధితులు ఆరోపిస్తున్న మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూపతి రెడ్డి, భూత్పూర్ సీఐ రామకృష్ణ జన్మ దినాన్ని పురస్కరించుకుని ఆయనతో అంటకాగుతున్నట్లుగా కనిపిస్తున్న ఫోటో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఫిర్యాదు పరిష్కారం కాకముందే, నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తితో పోలీసు అధికారి సాన్నిహిత్యం గా వుండటం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది. ఈ ఘటనపై భూత్పూర్ ఎస్సై స్థాయిలో ఫిర్యాదు ఇచ్చినప్పటికీ స్పందన లేదని, పైగా నిందితులపై చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతోందని బాధిత వర్గాలు ఆరోపిస్తున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఈ ఫోటో బయటకు రావడం, పోలీసుల తటస్థత చెరిగిపోయిందా? అధికార బలం ముందు చట్టం మౌనమా? అనే ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఇదే కేసులో జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళ్లి అడిషనల్ ఎస్పీ రత్నం కు ఫిర్యాదు చేసినా, క్షేత్రస్థాయిలో మాత్రం ఎలాంటి మార్పు కనిపించడంలేదని ప్రతిపక్ష వర్గాలు విమర్శిస్తున్నాయి. దాడి బాధితుడికి భద్రత కంటే, నిందితుడికి భరోసానే ఎక్కువగా లభిస్తున్నట్టుగా పరిస్థితి ఉందనే ఆరోపణలు తీవ్ర స్థాయిలో వెల్లువెత్తుతున్నాయి. ప్రజాస్వామ్యంలో పోలీసులు చట్టానికి ప్రతినిధులా.? లేక అధికార పార్టీ నేతల అనుబంధాలకే పరిమితమా.? అన్న సందేహం సామాన్యుడిని వెంటాడుతోంది. నేరం జరిగితే ఎవరు చేసినా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పోలీసులదే. కానీ ఇక్కడ మాత్రం చట్టం చెట్టాపట్టాలు వేసుకుని, అధికారాన్ని అంటిపెట్టుకున్నట్లుగా నేటి పరిస్థితి కనిపిస్తోందని విమర్శకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఈ ఫోటోపై స్పష్టత ఇచ్చి, దాడి ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపిస్తారా.? లేక ఈ వ్యవహారము కూడా అధికార ప్రభావంతో మసకబారిపోతుందా.? అన్నది వేచి చూడాల్సిందే.

# కాంగ్రెస్ అరాచకాలపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం

### మదిగట్ల బీసీ యువకుని పై జరిగిన దాడి ఘటనలో నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

### డీఐజీతో నేరుగా మాట్లాడిన మాజీ మంత్రి.

మహబూబ్‌నగర్, జనవరి 22 ( ప్రజా జ్యోతి బ్యూరో )
మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని మదిగట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడిలో గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్త వెంకటేష్ గౌడ్ పరిస్థితిని చూసి మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా చలించిపోయారు. ఈ ఘటనను ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించిన ఆయన, వెంటనే దాడికి పాల్పడ్డ వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డీఐజీతో ఫోన్‌లో మాట్లాడారు. బుత్పూర్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,



యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూపతి రెడ్డి పేర్లను ప్రస్తావిస్తూ, వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టంగా డిమాండ్ చేశారు. జిల్లాలోనే కాకుండా అనేక నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నాయకుల అరాచకాలు శృతి మించుతున్నాయని, పోలీస్ అధికారులు నిబంధనలకు అనుగుణంగా కఠినంగా వ్యవహరిస్తే ఇలాంటి దాడులు తగ్గుతాయని హెచ్చరించారు. పోలీసుల నిర్లక్ష్యం, రాజకీయ ఒత్తిళ్ల వల్లే ఇలాంటి ఘటనలకు అవకాశం కలుగుతోందని విమర్శించిన శ్రీనివాస్ గౌడ్, ఇకపై ఒక్క దాడి జరిగినా బీఆర్ఎస్ ఊరుకోదని స్పష్టం చేశారు. బాధిత కార్యకర్తలకు న్యాయం జరగే వరకు పోరాటం ఆగదని ప్రకటించారు.
ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని, సీనియర్ నాయకత్వం ప్రతి కార్యకర్త రక్షణ బాధ్యత తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. మదిగట్ల ఘటనపై కఠిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కల్వకుర్తిలో బీజేపీ జెండా ఎగరాలి

కల్వకుర్తి, జనవరి 22 (ప్రజా జ్యోతి) :
రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కల్వకుర్తి గడ్డపై బీజేపీ జెండా ఎగరాలని కల్వకుర్తి మున్సిపల్ ఇన్చార్జిగా ఎన్నికైన అందే శ్రీరాములు యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జాతీయ మాజీ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి కల్వకుర్తి మున్సిపాలిటీ బిజెపి ఎన్నికల ఇన్చార్జిగా మహేశ్వర నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు అందె శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా నియమించిన అందె శ్రీరాములు యాదవ్ మొదటిసారి కల్వకుర్తికి విచ్చేసిన సందర్భంగా ఆయనకు పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలలో బిజెపి పార్టీ ఘన విజయం దిశగా పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు బాబిదేవ్, ఎన్నం శేఖర్ రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, దుర్గ ప్రసాద్, రాఘవేందర్ గౌడ్, శేఖర్ రెడ్డి, బోడ నరసింహ, రవి గౌడ్, బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- పేదలు, నిరుపేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో గ్రామ సర్పంచ్, గ్రామ శాఖ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు

**ఎల్కతుర్తి జనవరి 22 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండలం జీలుగుల గ్రామంలో గ్రామ సర్పంచ్ ఘనబోయిన సృజన రాజు యాదవ్ అధ్యక్షతన గురువారం జీలుగుల గ్రామానికి చెందిన తంగేళ్ల సారయ్య కు అత్యవసర చికిత్స కోసం సీఎం సహాయనిధి మంజూరైన 39వేల రూపాయల చెక్కును లబ్ధిదారునికి విలువైన చెక్కును గ్రామ శాఖ అధ్యక్షుడు తౌటం నరేందర్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పేదలు, నిరుపేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని ప్రభుత్వం ప్రజల కష్టాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని



చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తున్నామని మండలంలోని అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఘనబోయిన సృజన రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తౌటం నరేందర్, మాజీ సర్పంచులు గూటం జోగిరెడ్డి, రావుల రమేష్, మాజీ ఉపసర్పంచ్ ముచ్చ బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రావుల లక్ష్మణ్, రావుల వీరయ్య, కుక్కల ఓదెలు, ఆరేపల్లి ప్రభాకర్, ఘనబోయిన తిరుపతి, స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించిన రామల సునీత

ఆలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు.





**హనుమకొండ జనవరి 22 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్?గా అదనపు బాధ్యతలు స్వీకరించిన శ్రీ భద్రకాళి దేవస్థానం కార్య నిర్వహణాధికారి రామల సునీతకు వివిధ వర్గాల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ప్రస్తుతం అసిస్టెంట్ కమిషనర్?గా సేవలందిస్తూనే, చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఓరుగల్లు శ్రీ భద్రకాళి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రామల సునీతను వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్?గా నియమించడం పట్ల అధికారులు, ఆలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆలయ పరిపాలనలో పారదర్శకత, క్రమశిక్షణతో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో ఆమె చూపిన నిబద్ధత ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ఆమెకు ఉన్న అనుభవం వరంగల్ జోన్ పరిధిలోని దేవాలయాల పరిపాలనకు మరింత బలం చేకూరుస్తుందని అభి ప్రాయపడ్డారు. ఈ సందర్భంగా రామల సునీత మాట్లాడుతూ, తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, అప్పగించిన బాధ్యతలను భక్తుల సహకారంతో సమర్థవంతంగా నిర్వహించి దేవాలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. భద్రకాళి దేవస్థానం ప్రతిష్టను మరింత పెంచే దిశగా సేవలందిస్తానని ఆమె స్పష్టం చేశారు.

# పేదల పాలిట వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

బాధిత కుటుంబానికి రూ.2 లక్షల 50 వేల విలువైన అనుమతి పత్రం అందజేత



**హసన్‌పర్తి, జనవరి 22(ప్రజాజ్యోతి) :** పేదల వైద్య అవసరాలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంగా మారిందని వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు అన్నారు. హనుమకొండ సుబేదారిలోని శాసనసభ్యుల శిబిర కార్యాలయంలో గురువారం హసన్?పర్తి గ్రామానికి చెందిన పిథిమి నాగమణి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.2 లక్షల 50 వేల విలువైన చికిత్స అనుమతి పత్రాన్ని ఆయన బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ అనుమతి పత్రం ద్వారా హైదరాబాద్?లోని నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన వైద్యం పొందేందుకు ఏర్పాట్లు చేసినట్లు శాసనసభ్యుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వము నిరుపేదల వైద్య అవసరాల విషయంలో అన్ని విధాలా అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యుడిగా తన దృష్టికి వచ్చే ప్రతి ఆరోగ్య సమస్యపై స్పందిస్తూ సాధ్యమైనంత సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. అలాగే వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేస్తూ, లక్షల రూపాయలు ఖర్చయ్యే ప్రైవేటు ఆసుపత్రుల చికిత్సలకు వెళ్లి అప్పుల పాలుకాకుండా, నిమ్స్ వంటి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రభుత్వ సహాయంతో ఉచితంగా మెరుగైన వైద్యం పొందాలని సూచించారు. ఈ సందర్భంగా పిథిమి నాగమణి కుటుంబ సభ్యులు ఆపద్కాలంలో అండగా నిలిచిన శాసనసభ్యుడు కేఆర్ నాగరాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు తంగళ్లపల్లి తిరుపతి, 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్ల రవీందర్, గారిగా రాజు, జన్ను అశోక్, జన్ను రమేష్, రమంచ ఐలయ్య, మార్కెట్ డైరెక్టర్ జాడి రాజీవ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం పరిరక్షణే ధ్యేయం

- 22 భాషల భారీ బ్యానర్‌తో వినూత్న అవగాహన ర్యాలీ
- అవగాహన ర్యాలీలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి




**హనుమకొండ జనవరి 22 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో మేడారం పరిరక్షణ కోసం 22 భాషల భారీ బ్యానర్?తో నిర్వహించిన వినూత్న అవగాహన ర్యాలీలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, సామాజిక వేత్తలు ఇ.వి. శ్రీనివాస్ రావు, డాక్టర్ సి. హెచ్. భద్ర తదితరులు. మేడారం మహాజాతర పవిత్రతను, అక్కడి అటవీ సంపదను పరిరక్షించడమే లక్ష్యంగా ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో గురువారం హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భారీ అవగాహన ర్యాలీతో పాటు ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ కోసం భారత రాజ్యాంగం గుర్తించిన 22 భాషల్లో రూపొందించిన భారీ క్లాత్ బ్యానర్ ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్లాస్టిక్ రహిత మేడారం కోసం ఇచ్చిన సందేశం ప్రజలను ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి పాల్గొని, పర్యావరణ పరిరక్షణ కోసం చేపడుతున్న ఈ తరహా వినూత్న కార్యక్రమాలను అభినందించారు. మేడారం వంటి పవిత్ర ప్రాంతాల్లో ప్రజల సహకారంతోనే ప్లాస్టిక్ నియంత్రణ సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్లాస్టిక్ రహిత మేడారం జాతరకు పిలుపు ఈ నెల 28 నుండి 31 వరకు ములుగు జిల్లా తాడు



వాయి మండలంలో జరగనున్న ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను పూర్తిగా 'ప్లాస్టిక్ రహిత' జాతరగా మార్చాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని సామాజికవేత్త, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు మరియు ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ కార్యదర్శి సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అడవిని, అటవీ జీవ వైవిధ్యాన్ని కాపాడాలని, ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు అడవిలో వదిలివేయ కూడదని కోరారు. అంతర్జాతీయ గుర్తింపు దిశగా ప్రయత్నంఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సి. హెచ్. భద్ర మాట్లాడుతూ "గత 14 సంవత్సరాలుగా మా సంస్థ మేడారంలో ప్లాస్టిక్ నియంత్రణ కోసం నిరంతరం పనిచేస్తోంది. ఈసారి జాతరకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో, పర్యావరణానికి హాని చేయని వస్త్రంతో 22 భాషల్లో నినాదాలు రాసిన భారీ బ్యానర్?ను రూపొందించాం. ఇది చరిత్రలో నిలిచిపోతుంది" అని అన్నారు. కోట్లాది ప్లాస్టిక్ వ్యర్థాలతో మేడారానికి ముప్పుఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఈసారి జాతరకు సుమారు 2.5 నుంచి 3 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది. ఒక్కొక్కరు సగటున 10--20 ప్లాస్టిక్ కవర్లు లేదా బాటిళ్లు వాడితే, 10 నుంచి 15 కోట్ల ప్లాస్టిక్ వ్యర్థాలు అడవిలో చేరే ప్రమాదం ఉంది. ఇది మేడారం అడవిని కాలుష్య కాసారంగా మారుస్తుంది. భక్తులు బాధ్యతగా ప్లాస్టిక్?ను త్యజించి అడవి తల్లిని కాపాడితేనే మన భవిష్యత్తు సురక్షితంగా ఉంటుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల నినాదాలతో మారుమోగిన ప్రాంతంఈ ర్యాలీలో కాకతీయ పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనిసేవ్ మేడారం క్లీన్ మేడారం గ్రీన్ మేడారం అంటూ నినాదాలు చేయగా, ఆ ప్రాంతమంతా పర్యావరణ సందేశంతో మారుమోగింది. పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పిట్టల వెంకన్న, ప్రపంచ పర్యావరణ సంస్థ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ పటేల్, జాతీయ యువజన కార్యదర్శి సుమేర్, కాంగ్రెస్ నాయకులు ఏనుగులరాంప్రసాద్, దయాప్రసాద్, సామాజిక కార్యకర్త చంద్రప్రకాష్, జనగామ జిల్లా అధ్యక్షుడు నీలం యువరాజ్, రోషన్ గైక్వాడ్, బాగడి రమేష్, అనికేత్, సంస్థ అంబాసిడర్ అద్విత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం
- గోదావరి జిలాలను ములుగులోని అన్ని ప్రాంతాలకు తరలించడానికి చర్యలు
- పంచాయతీరాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క







**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ములుగు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను మంజూరు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు మండలంలోని జీవంతరావుపల్లిలో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని, ఇందిరమ్మ ఇల్లు, రూ.5 లక్షలతో నిర్మించిన హనుమాన్ టెంపుల్ ప్రహరీ గోడ, రూ.3 కోట్ల 50లక్షలతో నిర్మించిన పిడబ్ల్యూడి ములుగు నుండి గణేష్ పల్లి వయా జీవంతరావుపల్లి వరకు డబుల్ లైన్ రోడ్డు డివైడర్ సెంట్రల్ లైటింగ్ ను మంత్రి సీతక్క, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ఆత్మకమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డిలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యే గా కొనసాగినప్పటికీ ఒక్క రూపాయి కేటాయించక పోవడంతో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేకపోయానని, నేడు ప్రజా ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. జిల్లాలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే బాధ్యత తనదని, ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. ములుగు నియోజకవర్గంలో సమ్మక్క సారక్క బ్యారేజీ, దేవాదుల ప్రాజెక్టు నిర్మించినా అప్పటి పాలకులు వారి వారి ప్రాంతాలకు గోదావరి జలాలను తీసుకు పోయారని, నేడు గోదావరి జలాలను నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాలకు తరలించి రెండు పంటలు పండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దీనిలో భాగంగా మేడారంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో రూ.143 కోట్ల రూపాయలతో లిఫ్ట్ ఏర్పాటు చేసి ములుగు మండలంలోని అన్ని ప్రాంతాలకు నీటిని తరలించే విధంగా ఆమోదం తెలుపడం జరిగిందని, రామప్ప నుండి లక్నవరం సరస్సుకు గోదావరి జలాల తరలించడానికి రూ.35 కోట్లు విడుదలయ్యాయని అన్నారు. మేడారం చేరుకోవడానికి పర్యాటకులు ప్రస్తుతం జంగాలపల్లి మీదుగా రామప్ప చేరుకుంటున్నారని, పర్యాటకులు భక్తులు చుట్టూ తిరిగి వెళ్లకుండా ములుగు నుండి ఇదే రహదారి గుండా రామప్ప వెళ్లడానికి రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రామప్ప సరస్సులో రూ.13 కోట్ల రూపాయలతో ఐలాండ్ నిర్మించి శివుడి విగ్రహాన్ని ఏర్పాటుచేయబోతున్నామని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదగడానికి మేడారం మహా జాతరను పురస్కరించుకొని మహిళా సంఘాలకు చెందిన 560 మందికి ఆర్థికసాయం చేసి వివిధ వ్యాపారాలు కొనసాగించడానికి అవకాశం కల్పించామని, వెనుకబడిన ములుగు ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నానని వివరించారు. నాయకుడు అనే ప్రతి వ్యక్తి గెలిచిన ఓటమి చెందిన ప్రజల మధ్య ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, ఆత్మ చైర్మన్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

– బిజెపి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ డిమాండ్



**ఎల్కతుర్తి జనవరి 22 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండలంలోని సూరారం శివారులో ఏర్పాటు చేస్తున్న రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంటులో స్థానిక యువతి యువకులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని బిజెపి మండల అధ్యక్షుడు మన్తుర్తి శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల కేంద్రంలో రిలయన్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థ స్థాపించడం హర్షనీయమైన విషయమేనని అన్నారు. అయితే ఉపాధి అవకాశాలు లేక ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న స్థానిక యువతను విసర్మించకూడదని స్పష్టం చేశారు. వారి విద్యా అర్హతలు నైపుణ్యాలను బట్టి ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత కంపెనీ యజమాన్యంపై ఉందని పేర్కొన్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే ఎంపీ కూడా ఈ విషయంలో చొరవ తీసుకొని కంపెనీ యజమాన్యంతో చర్చించి స్థానిక మండలానికి చెందిన యువతి యువకులకే ఎక్కువ సంఖ్యలో ఉద్యోగాలు కల్పించేలా కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే పరిశ్రమల స్థాపనకు ప్రజల మద్దతు మరింత బలపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, చేదురాల వెంకటేష్, ముష్కె వెంకటేష్ యాదవ్, జనగాని కిష్టయ్య, కోడెం రమేష్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# డ్రైవింగ్ సమయంలో ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

– డీటీఓ వేణుగోపాల్ రెడ్డి



**హసన్‌పర్తి, జనవరి-22(ప్రజాజ్యోతి) :** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన 'ప్రాణాలతో చేరుదాం' ఉద్యమంలో భాగంగా హనుమకొండ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఎర్రగట్టు గుట్ట కేఎల్ఎన్ కేంద్రం వద్ద రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్? నిబంధనల పాటింపు, భద్రతా జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో వాహనదారులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రమాద బాధితులు, వారి కుటుంబ సభ్యులు, నిత్యం ప్రయాణించే ప్రజలు, ద్విచక్ర వాహనదారులు, ఆటో, కారు డ్రైవర్లకు రోడ్డు నియమాల ప్రాముఖ్యతను వివరించారు. వేగ నియంత్రణ పాటించాలి, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, మద్యం సేవించి వాహనం నడపరాదని డీటీఓ వేణుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీఓ వేణుగోపాల్ రెడ్డి, ఎంవిఐ లు రమేష్ రాథోడ్, కిషోర్‌బాబు, కానిస్టేబుల్ రామకృష్ణతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన వంగపహాడ్ గ్రామ ప్రజలు



**హసన్‌పర్తి, జనవరి 22 (ప్రజా జ్యోతి) :** హసన్ పర్తి మండలం వంగపహాడ్ గ్రామంలో బస్టాండ్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ఎదుట, అలాగే ఎస్ఆర్ఎస్పీ పిల్లకాలువ వద్ద డ్రైనేజీ నీరు చెత్తాచెదారంతో నిండిపోవడంతో స్థానిక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దుర్వాసనతో పాటు అనారోగ్యాలు వ్యాపించే ప్రమాదం ఏర్పడింది. ఈ సమస్యను వర్ధన్నపేట శాసనసభ్యులు గౌరవనీయులు కేఆర్ నాగరాజు దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లగా, ఆయన వెంటనే సంబంధిత మున్సిపల్ కమిషనర్?కు సమాచారం అందించారు. దీనిపై అధికారులు సకాలంలో స్పందించి, హైదరాబాద్? నుంచి ప్రత్యేక బృందాన్ని పంపించి కాలువను పూర్తిగా శుభ్రం చేయించారు. వంగపహాడ్ గ్రామ ప్రజల తరఫున శాసనసభ్యులు కేఆర్ నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

# దేవగిరిపట్నం మైనార్టీ బాలికల గురుకులంలో అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరణ



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా ములుగు మండలంలోని దేవగిరిపట్నం మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం ప్రిన్సిపాల్ శ్రీలత ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పాఠశాలల 5వ తరగతిలో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 5వ తరగతిలో 80 సీట్లకుగాను 51 సీట్లు ముస్లిం మైనార్టీలకు 5 సీట్లు క్రిస్టియన్ మైనార్టీలకు ఒక సీటు జైనులకు ఒక సీటు సిక్కులకు ఒక సీటు బౌద్ధు లకు ఒక సీటు పార్శీలకు అలాగే బిసిలకు 10 సీట్లు ఎస్సీలకు 5 సీట్లు ఎస్టీలకు 3 సీట్లు ఓసీలకు 2 సీట్లు ఉంటాయన్నారు. అలాగే 6,7,8 తరగతులలో బ్యాక్ లాగ్ ఖాళీలకు ముస్లిం మైనార్టీలు మాత్రమే అర్హులన్నారు. తల్లి దండ్రులు http://tgmreis Telangana.cgg.gov.in అనే వెబ్సైట్ ద్వారా ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9398019134, 7396194275,9701907575 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి మక్బూల్ పాషా, ఎండి సర్వర్ అహ్మద్, ఎండి హజీ పాషా, ఎస్.కె ముజామిల్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్

– పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జనవరి 22 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికేడ్, రాగన్న గూడము , మైలారం గ్రామలలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అయిన నిమ్మల మల్లయ్య భార్య నిమ్మల పెద్ద ఐలమ్మ, అనారోగ్యంతో మరణించగా వారి పార్థివా దేహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి. అనంతరం మైలారం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ఉప్పుగల్ల కైలాసం అంత్యక్రియలో పాల్గొని అనంతరం రాగ న్నగూడెంలో ఇ టీ వల్ల మరణించిన రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, టిఆర?స్ జిల్లా పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఐత రామ్ చందర్, సంకినేని ఎల్లస్వామి, ఐత రవి, ల్యాదేళ్ల ప్రశాంత్ స్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మెర వీరాస్వామి, మాజీ సర్పంచ్ బండి రాజబాబు, మాజీ ఎంపీటీసీ చిన్నల రాజబాబు, పార్టీ ముఖ్య నాయకులు బసబోయిన సుధాకర్, ఆకుల సమ్మయ్య, నిమ్మల మధు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సన్న నర్సింహా ప్రభుత్వ పాఠశాలకు పోడియం విరాళం



**భూదాన్ పోచంపల్లి, జనవరి 22 (ప్రజాజ్యోతి)** మున్సిపాలిటీలోని ముక్తాపూర్ గ్రామంలోని ఎమ్.పి.యూ.పి.ఎస్ పాఠశాలకు చెన్నకేశవ స్వామి ఆలయ మాజీ చైర్మన్ సన్న నర్సింహా తన సొంత నిధులతో పోడియంను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాల ఉత్తమ విధానంలో కొనసాగుతుండటం సంతోషకరమని, విద్యార్థుల సౌకర్యార్థం ఇలాంటి సహకారాలు కొనసాగిస్తామని తెలిపారు. అలాగే సమాజ అభివృద్ధికి దాతృత్వ భావన ఎంతో అవసరమని పాఠశాల హెడ్‌మాస్టర్ పంతులు మధుబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నార్లకంటి రాంరెడ్డి, సప్పిడి శేఖర్ రెడ్డి, పాండు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

– ఎండి సాయి ప్రశాంత్



**హాలియా,జనవరి22(ప్రజా జ్యోతి)** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని హాలియా ఎండి సాయి ప్రశాంత్ అన్నారు. గురువారం హాలియా పట్టణంలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాల వార్షిక క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు క్రమశిక్షణ మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వాన్ని ఇస్తాయని అన్నారు. తల్లిదండ్రులు చదువుపైనే ఒత్తిడి చేస్తున్నారని, క్రీడలను ప్రోత్సహించేందుకు పాఠశాల యాజమాన్యం ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని రాణించిన పవన్ కుమార్,భాను ప్రకాష్ లను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోదాల రవీందర్,డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు,వైస్ ప్రిన్సిపాల్ యండి.కరీం, వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి క్యాలెండరు ఆవిష్కరణ

– పెద్ద గుమ్మడం గ్రామ సర్పంచ్ బొమ్ము వెంకటేష్ యాదవ్



**దేవరకొండ, పీఏ పల్లి జనవరి 22 (ప్రజా జ్యోతి )** సంచల వార్తలను రాస్తూ ఎల్లప్పుడూ ప్రజా సమస్యలను వెలికితీస్తున్న ప్రజా జ్యోతి పేపర్ నూతన సంవత్సర క్యాలెండర్ను పి ఏ పల్లి మండలం పెద్ద గుమ్మడం గ్రామ సర్పంచి బొమ్ము వెంకటేష్ యాదవ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థికి పోటీ చేసినప్పటికీ గ్రామ ప్రజలు తన బిడ్డల ఆశీర్వదించి గెలిపించారని వారు గుర్తు చేసుకున్నారు అతి తక్కువ కాలంలోనే ప్రజాదారణ పొందిన ప్రజా జ్యోతి పేపర్ ఎల్లప్పుడు నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజా సమస్యలపై ప్రతినిత్యం పోరాడాలని వారు ఆకాంక్షించారు కార్యక్రమంలో పెద్ద గుమ్మడం గ్రామపంచాయతీ కార్యదర్శి విష్ణు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ దస్రు మరియు వార్డ్ నెంబర్ సింగం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజాజ్యోతి క్యాలెండరు ఆవిష్కరించిన తాసీల్దార్

– సమస్యలను వెలికితీయడంలో ప్రజా జ్యోతి కీలకపాత్ర

– పీఏ పల్లి మండల తాసీల్దార్ జయశ్రీ



**దేవరకొండ, పీఏ పల్లి జనవరి 22 (ప్రజా జ్యోతి )** సంచల వార్తలను రాస్తూ ఎల్లప్పుడూ ప్రజా సమస్యలను వెలికితీస్తున్న ప్రజా జ్యోతి పేపర్ నూతన సంవత్సర క్యాలెండర్ను తాసిల్దార్ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే ప్రజాదారణ పొందిన ప్రజా జ్యోతి పేపర్ ఎల్లప్పుడు నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజా సమస్యలపై ప్రతినిత్యం పోరాడాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి బాధితులకు వరం

– చెక్కు పంపిణీ చేసిన మాజీ సర్పంచి జితేందర్ రెడ్డి



**చింతపల్లి జనవరి 22 (ప్రజాజ్యోతి)** పేద ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా సీఎం సహాయనిధీ ఉపయోగపడుతుందని తిధేడు కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచి కాయితీ జితేందర్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన అమనూరి మహేష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. సమాచారం తెలుసుకున్న తీదేడు మాజీ సర్పంచి జితేందర్ రెడ్డి,దాసరి శ్రీనివాస్ ఇద్దరు కలిసి మహేష్ పరిస్థితి దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే బాలునాయక్ బాధితునికి వైద్యఖర్చు నిమిత్తం 2 లక్షల 50 వేల రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేశారు. ఎమ్మెల్యే బాలునాయక్ మంజూరు చేసిన 2 లక్షల 50 వేల చెక్కును బాధితుని కుమారుడి అమనూరి మల్లికార్జునకు అందచేసినట్లు కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచి జితేందర్ రెడ్డి,శ్రీనివాస్ తెలిపారు.

### అనాజిపురం వద్ద
## ఢీకొన్న రెండు కార్లు మహిళకు గాయాలు






**మోత్కూరు జనవరి 22 (ప్రజాజ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని అనాజిపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ గాయపడ్డారు. హైదరాబాద్ మీరపేట్‌కు చెందిన ఇన్నోవా కారు (టిజి 09 సి 0512) తొర్రూరు వైపు వెళ్తుండగా, పొడిచేడు గ్రామం నుంచి మోత్కూరు వైపు వస్తున్న షిఫ్ట్ కారు (టిఎస్ 07 ఎఫర్ 3156) అనాజిపురం వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు వాహనాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పొడిచేడు గ్రామానికి చెందిన టి. సంతోష్ కుమారికి గాయాలు కావడంతో స్థానికులు ఆమెను ఆసుపత్రికి తరలించారు.

# ఎవరైనా అన్యాయానికి గురైతే భయపడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలి

– బాధితుడి వద్దకే వెళ్లి ఫిర్యాదు నమోదు చేసిన కనగల్ పోలీసులు

– పౌర కేంద్రిత ,బాధిత కేంద్రిత పోలీసింగ్‌కు నిదర్శనం

– ప్రజల వద్దకే వెళ్లి న్యాయం అందించే వినూత్న కార్యక్రమం

– జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ జనవరి 22 (ప్రజా జ్యోతి )** బాధితులు వివిధ కారణాల వల్ల పోలీస్ స్టేషన్‌కు వచ్చి స్వయంగా ఫిర్యాదు ఇవ్వలేని ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, తెలంగాణ పోలీస్ శాఖ పౌర కేంద్రిత బాధిత కేంద్రిత పోలీసింగ్ విధానంలో భాగంగా ప్రజల వద్దకే వెళ్లి న్యాయం అందించే వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. ఈ క్రమంలో నల్లగొండ జిల్లా కనగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మదనపురం గ్రామానికి చెందిన బొల్లిగొర్ల గురువయ్య అనే వ్యక్తి ఇటీవల ఒక వ్యక్తి దాడిలో గాయపడి, నల్లగొండలోని సంరక్ష ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం పోలీసు అధికారుల దృష్టికి వచ్చింది. ఈ విషయం పై జిల్లా ఎస్పీ స్పందించి వెంటనే కనగల్ ఎస్ఐ తో మాట్లాడగా, ఆయన ఆదేశాల మేరకు కనగల్ పోలీసు అధికారులు తక్షణమే స్పందించి బాధితుడి వద్దకు చేరుకున్నారు. గాయాల కారణంగా బాధితుడు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు ఇవ్వలేని పరిస్థితి ఉండటంతో, పోలీసు అధికారులు ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని కలుసుకొని, అతనికి జరిగిన అన్యాయాన్ని వివరంగా అడిగి తెలుసుకున్నారు. బాధితుడి వాంగ్మూలాన్ని అక్కడికక్కడే నమోదు చేసి, స్పాట్‌లోనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసారు. అనంతరం కేసుపై దర్యాప్తు ప్రారంభించి, నిందితుడి పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకునేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో న్యాయం కోసం తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేదని, అవసరమైతే పోలీసులే బాధితుల వద్దకు వెళ్లి ఫిర్యాదు స్వీకరిస్తారని తెలిపారు. ముఖ్యంగా గాయపడిన వారు, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారు, వృద్ధులు, మహిళలు, అసహాయ వర్గాలకు బాధిత కేంద్రిత పోలీసింగ్ ద్వారా తక్షణ న్యాయం అందించడమే తెలంగాణ పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత, రక్షణ, న్యాయం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఎవరైనా అన్యాయానికి గురైతే భయపడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు.

# మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయండి

– రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ శృతి ఉజూకు వినతి

– రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 22, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ పంచాయతీరాజ్ కమిషనర్ శృతి ఓజును కోరారు. గురువారం హైదరాబాదులోని పంచాయతీరాజ్ కార్యాలయంలో కమిషనర్ శృతి ఓజోను కలిసి వినతి పత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 2500 కోట్ల రూపాయలు పంచాయతీరాజ్ శాఖకు వస్తున్నట్లుగా పత్రికలలో ప్రచారం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 277 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లుగా ప్రకటించినది వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను విడుదల చేస్తున్నందున మాజీ సర్పంచులు గత ఐదు సంవత్సరాలు గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రావలసి ఉంది అన్నారు. సర్పంచులు అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేశారని వాటికి వడ్డీలు అసలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన అప్పులు తీర్చలేక పలువురు సర్పంచులు చేసుకున్నారని వివరి ంచారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినందున ఇకనైనా మాజీ సర్పంచులకు చెల్లించాల్సిన బిల్లులను చెల్లించే విధంగా జీవో విడుదల చేయాలని సుర్వి యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు.




## జీతాలు ఇక్కడ... విధులు ఎక్కడ?

అందుబాటులో ఉండని అధికారులు

**గుండాల జనవరి 22(ప్రజా జ్యోతి):** గుండాల మండలంలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు కొందరు జీతాలు గుండాల మండలం పేరు మీద తీసుకుంటున్నారు కానీ వీళ్లు ఎక్కడ కనిపించారాని ప్రజలు అనుకుంటున్నారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో అధికారులు ఉండరు కానీ జీతాలు తీసుకుంటున్నారు. అధికారుల పేర్లు ఉంటాయి ఫొన్ నెంబర్ ఉంటాయి విధులకు హాజరుకారు వీరికి రాజకీయ నాయకులు అండ దండ సంబంధిత అధికారులు అండదండలు ఉన్నందున డ్యూటీలు చేయడం లేదు దాదాపుగా సంవత్సరం ఇదే విధులు ఎప్పుడు చూసినా గోడమీద డోర్ల మీద అవే స్లిప్పులు ఉంటాయి వీళ్ళ మాత్రం డ్యూటీకి రారు జిల్లా స్థాయిలో ఉన్న అధికారులు ఏం చేస్తున్నారు వీళ్ళ మీద పర్యవేక్షణ లేదా మరి వీళ్ల ప్రభుత్వాన్ని ప్రజలను మోసం చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి నష్టం కలిగిస్తున్న వీరిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ ను గుండాల మండల ప్రజలు వేడుకుంటున్నారు. గుండాల మండలంలో అందుబాటులో ఉండని వివిధ ప్రభుత్వ ఉద్యోగులు ఆరకూర సేవలపై మండిపడుతున్న పట్టించుకోని జిల్లా అధికారులు పాలకులు విధులలో సమయపాలన పాటించక వారు ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లు ఉంది అధికారులు అందుబాటులో లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి విధులకు దుమ్మా కొడుతున్న వారిపై అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కోదాడ మున్సిపల్ పోరు

– కాంగ్రెస్–సీపీఐ పొత్తు కుదిరేనా?111

– సీట్ల సర్దుబాటుపై దోబూచులాట

– మున్సిపల్ ఎన్నికల వేళ కోదాడలో పొత్తుల రాజకీయం

– కమ్యూనిస్టు టిడిపి అడుగులు ఎటువైపు?

– కోదాడలో ‘హస్తం’ జోరు

– మిత్రపక్షాల సీట్ల డిమాండ్‌కు కాంగ్రెస్ తలొగ్గుతుందా?

– కోదాడలో పొత్తుల లెక్కలు తేల్చని అగ్ర నాయకత్వం

– కోదాడలో సిపిఐ టిడిపి తన బలాన్ని నిలబెట్టుకుంటుందా



**కోదాడ టౌన్, జనవరి 22 (ప్రజా జ్యోతి):** కోదాడ మున్సిపాలిటీతో పాటు తెలంగాణలోని ఇతర మున్సిపల్ ఎన్నికల కోసం కాంగ్రెస్, సిపిఐ, మరియు ఇతర మిత్రపక్షాల మధ్య పొత్తుపై చర్చలు జరుగుతున్నప్పటికీ, సీట్ల సర్దుబాటు విషయంలో ఇంకా పూర్తి స్పష్టత రాలేదు. 2026 మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ మరియు సిపిఐ మధ్య పొత్తుపై అనిశ్చితి కొనసాగుతోంది. గౌరవప్రదమైన రీతిలో సీట్ల కేటాయింపు జరిగితేనే పొత్తు ఉంటుందని సిపిఐ నాయకులు బతినేని హనుమంతరావు స్పష్టం చేశారు. కోదాడ నియోజకవర్గంలో ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పట్టు కలిగి ఉన్నారు. గతంలో కాంగ్రెస్, టీడీపీ మరియు సిపిఐ కలిసి పని చేసిన దాఖలాలు ఉన్నప్పటికీ, ప్రస్తుత ఎన్నికల్లో టీడీపీ భాగస్వామ్యంపై కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి నిర్ణయాల కోసం వేచి చూడాల్సి ఉందని టిడిపి శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. కోదాడ మున్సిపాలిటీలో ఈ మూడు పార్టీల పొత్తు క్షేత్రస్థాయిలో సఫలం కావాలంటే, అభ్యర్థుల ఎంపికలో ఏకాభిప్రాయం కుదరడం అత్యవసరం. అధికారిక నోటిఫికేషన్ వెలువడే సమయానికి ఈ పొత్తుపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

**వార్డుల డిమాండ్**

కోదాడ మున్సిపాలిటీ పరిధిలో 18 మరియు 19వ వార్డులను తమకు కేటాయించాలని టీడీపీ మరియు సీపీఐ శ్రేణులు కోరుతున్నట్లు స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. 2026 ఫిబ్రవరిలో జరగనున్న తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కోదాడ మున్సిపాలిటీలో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. రాజకీయ విశ్లేషకులు తెలియజేస్తున్నారు.

**పొత్తు కుదిరే అవకాశం ఉందా?**

కాంగ్రెస్ నాయకత్వం మున్సిపల్ ఎన్నికల కోసం వామపక్షాలతో (ముఖ్యంగా సీపీఐ) పొత్తును కొనసాగించే అవకాశం ఉందని ప్రాథమిక చర్చలు జరుగుతున్నాయి. అయితే, టీడీపీతో పొత్తు విషయంపై కాంగ్రెస్ శ్రేణుల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీడీపీ శ్రేణుల మద్దతు కోరినప్పటికీ, కాంగ్రెస్ పార్టీలోని కొందరు స్థానిక నాయకులు స్వతంత్రంగా పోటీ చేయడమే మంచిదని భావిస్తున్నారు. కోదాడలో కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాది ఉంది. గతంలో జరిగిన ఎన్నికల్లో ఇక్కడ పార్టీ బలంగా ఉండటంతో, పొత్తు కుదిరినా సీట్ల సర్దుబాటు అనేది స్థానిక నాయకత్వానికి సవాలుగా మారనుంది. 18, 19 వార్డుల వంటి బలమైన స్థానాలను కాంగ్రెస్ వదులుకుంటే స్థానిక కేడర్ నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంటుంది. కాంగ్రెస్ అభ్యర్థులు బలంగా ఉన్నచోట “ఫ్రెండ్లీ కాంటెస్ట్” (మిత్రపక్షాల మధ్య పోటీ) జరిగే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. సాధారణంగా పొత్తుల్లో ఏ పార్టీ అయితే గత ఎన్నికల్లో లేదా క్షేత్రస్థాయిలో బలంగా ఉంటుందో ఆ సీటును వారికే కేటాయిస్తారు. కోదాడలో కాంగ్రెస్ అధికార పార్టీగా ఉండటం వల్ల, తన పట్టున్న వార్డులను ఇతర పార్టీలకు (టీడీపీ లేదా కమ్యూనిస్టులకు) ఇచ్చేందుకు సుముఖంగా ఉండకపోవచ్చు. టీడీపీ లేదా కమ్యూనిస్టులు తమ ఉనికిని చాటుకోవడానికి కీలకమైన వార్డులను అడిగే అవకాశం ఉంది. అయితే, కాంగ్రెస్ తన సొంత బలాన్ని పణంగా పెట్టి ఈ వార్డులను వదులుకుంటుందా అనేది సందేహమే. కోదాడలో పొత్తుల కంటే “అవగాహన” తో ముందుకు వెళ్లే అవకాశం ఉంది. ఒకవేళ 18, 19 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అత్యంత బలంగా ఉంటే, ఆ సీట్లను వదులుకోకుండా ఇతర వార్డులను మిత్రపక్షాలకు కేటాయించే వ్యూహాన్ని పార్టీ అమలు చేయవచ్చు. 2026 జనవరి 24 లేదా 27న ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున, అప్పటివరకు స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## కమ్మర్‌పల్లిలో ఘనంగా ప్రారంభమైన 69వ ఎస్‌జీఎఫ్ అంతర్ జిల్లాల సాఫ్ట్‌బాల్ పోటీలు

– క్రీడలతోనే మానసిక స్థైర్యం నాయకత్వ లక్షణాలు – క్రీడాకారులకు అండగా ఉంటా.. రాష్ట్ర స్థాయి టోర్నీలు నిర్వహిద్దాం

– మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి





**కమ్మర్‌పల్లి జనవరి 22,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండల కేంద్రం లోని ఇండోర్ మైదానంలో జరుగుతున్న '69వ ఎస్‌జీఎఫ్ అంతర్ జిల్లాల సాఫ్ట్‌బాల్ అండర్-17 (బాలబాలికల) టోర్నమెంట్ ఎంపికల పోటీల' కార్యక్రమానికి మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల నిర్వహణలో పీఈటీ లు, నిర్వాహకులు చూపిస్తున్న చొరవను, వారి అంకితభావాన్ని ఆయన కొనియాడారు. క్రీడాకారులకు, అసోసియేషన్ సభ్యులకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని, క్రీడల నిర్వహణలో ఎవరూ వెనకడుగు వేయవద్దని, తాను ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కమ్మర్ పల్లి లేదా వేల్పూర్ వేదికగా రాష్ట్ర స్థాయి ఈవెంట్‌ను నిర్వహించాలన్న ప్రతిపాదనకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఎక్కడ వీలైతే అక్కడ పెద్ద ఎత్తున టోర్నమెంట్లు నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలోని మరే నియోజకవర్గంలో లేని విధంగా, బాల్కొండ నియోజకవర్గంలో రెండు ఇండోర్ స్టేడియంలు (కమ్మర్‌పల్లి మరియు వేల్పూర్) ఉన్నాయని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సహకారంతో ఈ మౌలిక సదుపాయాలను కల్పించుకున్నామని, వీటిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంఆర్ ఓ, ఎంపీడీఓ, ఎం ఈ ఓ, పీడీ నాగభూషణం సర్పంచ్ హారిక, ఉప సర్పంచ్ అశోక్, వీడీసీ రామస్వామి, రేగుంట దేవేందర్, బద్రి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన సర్పంచ్

– సుహాసినినితిన్





**రెంజల్, జనవరి 22(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గురువారం రోజున సర్పంచ్ సుహాసినినితిన్ ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుహాసిని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో గల ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామంలో గల అర్హులైన నిరుపేద కుటుంబాలకు తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు రావడం జరుగుతుందని ఎవరు ఆందోళన చెందకుండా గ్రామస్తులందరూ సహకరించాలని అన్నారు. గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు గ్రామస్తుల తరఫున తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ, మాజీ సర్పంచ్ జావిదోద్దిన్ వార్డ్ మెంబర్లు నితిన్, రాజు, అశోక్, గ్రామ పెద్దలు కుర్మా సాయిలు, గంగారాం, సాయిలు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి



**సదాశివనగర్ జనవరి 22 (ప్రజాజ్యోతి)** విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ అన్నారు. గురువారం మండలంలోని వజ్జపల్లి తండా ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి స్కూల్లో సర్పంచ్ సంధ్య-విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్లేట్లు, గ్లాస్లు, స్పూన్లు, గిన్నెలు, కుర్చీల వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి, మండల విద్యాశాఖ అధికారి యోసేఫ్, ఏపీఎం ప్రసాద్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ....భవిష్యత్తు బాగుండాలి అంటే విద్య ఎంతో అవసరమని, ఆ అవసరాన్ని విద్యార్థులు గుర్తించాలని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా పాఠశాలలో భోజనం చేస్తున్న విద్యార్థులకు ఈ వస్తువులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు ప్రోత్సహించడానికి సర్పంచ్ చేసిన సహాయం ప్రశంసనీయమని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యనుభ్యసించాలని సూచించారు. ఉపాధ్యాయులు ఎంతో విద్యను అభ్యసించి కాంపిటీషన్ లో గెలుపొంది ఉపాధ్యాయులుగా వచ్చారని తెలిపారు. ప్రైవేట్ తో పోల్చుకుంటే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారని ప్రతి విద్యార్థి చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్, వార్డు సభ్యులు అశోక్, లక్ష్మణ్, లలిత, లక్ష్మి, పన్ని, నాజీ, దేవీసింగ్, పంచాయతీ సెక్రెటరీ పాపిరెడ్డి, ఉపాధ్యాయులు ప్రవీణ్, అజయ్, అంగన్వాడి టీచర్లు జ్యోతి, మంజుల, నాయకులు గంగారాం నాయక్, రమేష్ నాయక్, మోతిరం, మంగ్యనాయక్, సురేందర్, లక్ష్మణ్, దశరత్, మైపాల్, భాస్కర్, ప్రవీణ్, దేవిదాస్, సాయిరాం, ప్రకాష్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు

తహసిల్దార్ కార్యాలయం ముందు బైఠాయింపు



**బాన్సువాడ ఆర్ సి జనవరి 22(ప్రజా జ్యోతి)** బీర్కూర్ మండలములోని బరంగ్ ఎడ్గి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ,గ్రామంలో అభివృద్ధి పనుల కోసం మంజీర నది నుండి ఇసుక పర్మిషన్ ఇవ్వాలని ఎమ్మార్వో సవాయి సింగ్ కు భరంగి ఏడిగి సర్పం చ్ రెంజర్ల అనిల్ కుమార్ కోరడమైనది. గత రెండు నెలల నుంచి ఇందిరమ్మ ఇళ్ళకి ఇసుక రాకపోవడంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఆగిపోయాయని ఎమ్మార్వో అన్నారు . తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి స్పందన లేకపోవడంతో గురువారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గ్రామస్తులు వచ్చి ఎమ్మార్వో కార్యాలయం ముందు బైఠాయించడం జరిగింది. తహసిల్దార్ ఇసుక సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

## పదవ తరగతి 2007.2008 బ్యాచ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహణ



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్ ) జనవరి. 22** ఇందల్వాయి మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామంలో 2007-0 8 పదవ తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో సీనియర్ జూనియర్ క్రికెట్ పోటీల నిర్వహణ. అకాల మరణం చెందిన వారి మిత్రులు స్మారకార్థం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఏటా యువకుల మధ్య స్నేహం పూర్వక వాతావరణం నెలకొల్పేందుకు సరదాగా ఒకరోజు పాటు నిర్వహించే ఈ పోటీలను సర్పంచ్ కన్నె రాజేందర్, సెక్రటరీ అశోక్ కుమార్, ఉపసర్పంచ్ వడ్ల శ్రీనివాస్ లు, ఏఎంసీ డైరెక్టర్ రాజు ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అంజయ్య,మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గ్రామ యువకులు, పెద్దలు పాల్గొన్నారు

## చంద్రంపల్లి ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డాక్టర్ క్రిస్టినా



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) జనవరి. 22** ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య పరిధిలో గల చంద్రాయన పల్లి ఆరోగ్య ఉప కేంద్రాన్ని స్థానిక వైద్యాధికారి డాక్టర్ షారోన్ షైనీ క్రిస్టినా ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య ఉప కేంద్రంలో అందుతున్న సేవలపై స్థానిక ఆరోగ్య కార్యకర్త సావిత్రిని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలను 12 వారాల లోపు రిజిస్ట్రేషన్ చేయాలని శిశువులకు టీకాలు సరైన సమయంలో ఇవ్వాలని ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలని వచ్చే వేసవి కాలంలో నీటి పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని నీటిని ఎల్లప్పుడూ క్లోరినేషన్ చేయించేలా చూడాలని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ సమయం పాటించాలని ఆదేశించారు. ఈ సంజీవని, ఎచ్. ఎం. ఐ. ఎస్. నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ ఆరోగ్య కార్యకర్త సావిత్రి ఆశా కార్యకర్తలు అనిత, రేనా, స్వరూప పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి 'ఖోఖో 'కి ఎంపిక




**కామారెడ్డి ప్రతినిధి జనవరి 22. (ప్రజాజ్యోతి)** పాల్వంచ..ఈనెల 30 నుండి హర్యానా రాష్ట్రంలో జరిగే జాతీయ ఖో - ఖో పోటీలకు జడ్.పి.హెచ్.ఎస్ పాల్వంచ కు చెందిన ' దుర్గా లక్ష్మీ ' ఎంపికైనట్లు హెచ ం పి. గోవర్ధం రెడ్డి తెలిపారు. ఉమ్మడి జిల్లా నుండి రాష్ట్ర స్థాయి కి నలుగురు విద్యార్థులు పాఠశాల నుండి ఆడగా, ఒక అమ్మాయి జాతీయ స్థాయి కి ఎంపిక కావడం జరిగిందని , ఈ సందర్భంగా ఆమెను గ్రామ సర్పంచ్ శేఖర్, ఉప సర్పంచ్ అశోక్ వారి చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ పీ సి చైర్మన్ అనితా, ఉపాధ్యాయ బృందం పాల్గొనగా, పి.డి అతీక్ ను అభినందించారు.

## వినాయక నగర్ కాలనీలో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఏఎస్‌పి చైతన్య రెడ్డి

– అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న కాలనీ అని ప్రశంస



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 22. (ప్రజాజ్యోతి)**వినాయక నగర్ కాలనీలో సీసీ కెమెరాలు చైతన్య రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఏ ఎస్ పి మాట్లాడుతూ కాలనీ వాసులందరూ ఇంటికి తల 1500 రూపాయలు జమ చేసుకొని సొంతగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం ప్రతి కాలనీ తమ రక్షణ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకొని పోలీసులకు సహకరించవలసిందిగా కోరారు. సీఐ నరహరి సహకారంతో సీసీ కెమెరాలును ఏర్పాటు చేసుకోవడం జరిగింది. సిఐ మాట్లాడుతూ చెప్పగానే స్పందించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నందుకు కాలనీవాసులు అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు చింతల లింగం మాట్లాడుతూ ప్రస్తుతం 12 కెమెరాలను కాలనీలో ఏర్పరచడం జరిగింది రెండో విడతలో ఇంకొక 20 కెమెరాలను ఏర్పాటు చేసుకుంటామని కాలనీ వాసుల అందరి సహకారంతో ఈ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. వినాయక నగర్ కాలనీలో ఏ కార్యక్రమమైనా అందరూ కలిసి నిర్వహించడం వల్ల అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నామని కాలనీ అధ్యక్షులు చింతల లింగం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ కోశాధికారి సునీల్ కుమార్ కాలనీ ప్రధాన కార్యదర్శి షాదుల్లా, అడ్వకేట్ తిరుపతి,రామకృష్ణ రాజు,రంజిత్, కే శ్రీనివాస్, నరేష్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కమలాకర్ రెడ్డి, సంజీవ్, విజయ పాల్ రెడ్డి నరసయ్య, దత్తు ప్రవీణ్ రమేష్ శ్రీనివాస్ పొన్నాల, కిషన్, స్వామి16 వార్డ్ మాజీ కౌన్సిలర్ వంశీ 15వ వార్డు మాజీ కౌన్సిలర్ రామ్మోహన్ మరియు మహిళలు పాల్గొన్నారు.

## హాస కొత్తూరు పాలక వర్గానికి సన్మానం



**కమ్మర్ పల్లి జనవరి 22,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం హాసకొత్తూరు గ్రామంలో మాదిగ సంగం 2 ఆధ్వర్యంలో నూతన గ్రామ సర్పంచ్ ,ఉప సర్పంచ్ లను మరియు వార్డ్ సభ్యుల ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నలిమేల రేవతి గంగారెడ్డి,ఉప సర్పంచ్ ఏనుగు మనోహర్ వార్డ్ సభ్యులు పసుల గంగు మరియు కనక నర్సయ్య.....మరియు సంగం అధ్యక్షులు పాలెపు గోపి,మారుతి, సభ్యులు పాలేపు మురళీ, పాలెపూ సతీష్ , పాలేపు కిషోర్,రాము,రాజన్నా,శ్రీనివాస్ లో పాల్గొన్నారు

## బస్టాండ్‌లో ప్రజలకు సౌకర్యంగా మూత్రశాలలు కట్టాలి

– ఇంటిగ్రేట్ మార్కెట్ దగ్గర వద్దు

– జనతా గ్యారెజ్‌లో పీర్యదుకు స్పందించిన మాజీ ఎమ్మెల్యే జీవన్



**ఆర్మూర్,జనవరి22(ప్రజాజ్యోతి)** ఆర్మూర్, మున్సిపల్ పరధి లోని పెర్కిట్ లో ప్రధాన రోడ్డు పై కోట్ల విలువ చేసే ఇంటిగ్రేట్ మార్కెట్ స్థలం లో మూత్ర శాలలు నిర్మాణం సరైంది కాదు అని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, అన్నారు.అప్పటి తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ పెర్కిట్ లో ఇంటిగ్రేట్ మార్కెట్ నిర్మాణానికి నిధులు ఇచ్చారు.విలువైన స్థలం లో అప్పుడు నేను ఎమ్మెల్యే గా మార్కెట్ నిర్మాణం చేపట్టి పునాదుల వరకు నిర్మాణం చేశాం రైతు లు రోడ్లపైన కూరగాయలు అమ్మడం తో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురు అయ్యాయి ఆస్థలంలో ఆరండ బి కార్యాలయం తొలగించి రైతుల బాధలను చూడలేక నూతన విధానం లో మార్కెట్ పనులు చేపట్టాం మీరు మార్కెట్ నిర్మాణం ఆగిన పనులు చేయక అది వదిలేసి కొత్తగా మూత్రశాలలు నిర్మాణం చేయడం ఏంటని అయన విమర్శించారు.వెంటనే మూత్రషాలాల పనులు నిలిపివేయాలని లేకుంటే రైతులు ప్రజల తో వచ్చి మేమే కూల్చేస్తాం అని అన్నారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## శ్రీ జ్ఞాన సరస్వతి దేవి మహా పాదయాత్ర అసోసియేషన్ బీర్కూర్ ఆధ్వర్యంలో బాసర వరకు 11వ సారి మహా పాదయాత్ర

– జెండా ఊపి పాదయాత్ర ప్రారంభించిన మార్కెట్ కమిటి చైర్మెన్



**బాన్సువాడ ఆర్ సి జనవరి 22(ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి పుట్టినరోజు, జన్మదినం, వసంత పంచమి, సందర్భంగా కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి మహా పాదయాత్ర అసోసియేషన్ అధ్యక్షులు సుధాకర్ యాదవ్ గురుస్వామి ఆధ్వర్యంలో 110 మంది సరస్వతి మాత స్వాములు గురువారం ఉదయం స్థానిక హనుమాన్ మందిరం నుండి బాసర వరకు మహా పాదయాత్ర ప్రారంభమైంది. స్థానిక హనుమాన్ మందిరం వద్ద ఉదయం 06:00 గంటలకు సరస్వతి దేవి మాత స్వాములకు మార్కెట్ కమిటి చైర్మెన్ దుర్గం శ్యామల, సర్పంచ్ ధర్మతేజ, ఉప సర్పంచ్ పరమేష్ పంతులు, గుడికొండ లింగం గురుస్వామి, యమ పెద్ద రాములు, బస్వరాజ్ పటేల్, మియాపురం శశికాంత్ గార్లు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, మహా పాదయాత్రగా బాసరకు బయలుదేరారు. పాదయాత్ర బయలుదేరడానికి ముందు బీర్కూర్ ఉమ్మడి మండలాల మార్కెట్ కమిటి చైర్మెన్ శ్రీ దుర్గం శ్యామల కాషాయం జెండా ఊపి పాదయాత్ర ప్రారంభించారు. శుక్రవారం వసంత పంచమి రోజున బాసరలో అమ్మవారిని దర్శించుకొనునట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మందిరం ఆలయ కమిటీ చైర్మెన్ లింగం గురుస్వామి, సంస్థ కార్యదర్శులు డాక్టర్ బాలకృష్ణ, గుడికొండ బాలకృష్ణ, ఉపాధ్యక్షులు కందకుర్తి సంతోష్ గుప్తా, మియాపురం శశికాంత్, బస్వరాజు పటేల్,శివ యాదవ్, మల్లొడ్డి విఠల్, ఇంగు రాములు, జక్కుల శేఖర్, చీదరి రాజు, మల్లయ్యగారి ఆకాష్ కుమార్, దారం నాగరాజు, మందబాధ రాజేందర్, నారం శ్రీనివాస్, తదితరులున్నారు.

## బాలికల ఆరోగ్యంపై అవగాహన సదస్సు

గురుకులం, (బోర్లం)





**బాన్సువాడ ఆర్ సి జనవరి 22 ( ప్రజా జ్యోతి)** బాలికలు ఎదిగే సమయంలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించేందుకు సెవెన్ హిల్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెవెన్ హిల్స్ హాస్పిటల్ డాక్టర్లు సామినేని వాగ్దేవి, దివ్య భవాని పాల్గొని, బాలికల ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, నెలసరి సమస్యలపై విద్యార్థినులకు వివరించారు. అవగాహన సదస్సుతో పాటు విద్యార్థులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. చిన్న వయసులోనే ఆరోగ్య సమస్యలను గుర్తించి చికిత్స తీసుకోవడం ఎంత ముఖ్యమో డాక్టర్లు వివరించారు. ఈ సందర్భంగా బాలికలు అడిగిన సందేహాలకు వారు స్పష్టమైన సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యా యురాలు పాల్గొని, బాలికల ఆరోగ్యంపై ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సెవెన్ హిల్స్ హాస్పిటల్ డాక్టర్లను అభినం దించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్య క్రమాలు కొనసాగించాలని కోరారు.

## కవుల చిత్ర పాటల పంపిణీ



**కమ్మర్ పల్లి జనవరి 22,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం ఉప్లూరు ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా కవుల వర్ణచిత్రపటములు, కవి చరిత్ర కార్డులను ప్రధానోపాధ్యాయులు ఆవిష్కరించి పిల్లలందరికీ పంపిణీ చేసారు ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజన్న మాట్లాడుతూ మనకవులను చిత్రంలో చూస్తూ కిందిసమాచారాన్ని చదివితే గుర్తుంచుకోవడంసులభమవుతుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ సభలో ఉపాధ్యాయులు దేవన్నకిషన్, మహికాంత్, రవీందర్, శ్రీనివాస్, రంగాచార్య గోపాల్, చంద్రకళా, శ్రావణి, పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక అనుమతి ఇచ్చిన తాహసీల్దార్



**బాన్స్ వాడ ఆర్ సి జనవరి 22(ప్రజా జ్యోతి)** బీర్కూర్ గ్రామంలో ఇందిరమ్మ ఈండ్ల లబ్ధిదారులు ఇసుక లేక ఇబ్బంది పడడంతో లబ్ధి దారులు బీర్కూర్ కు సంబంధించిన నాయకులతో ఇసుక కావాలని చెప్పుకోవడం జరిగింది.వెంటనే నాయకులు స్పందించి తహసిల్దర్ ను కలసి ,ఇందిరమ్మ లబ్ధిదారులకు పారదర్శకంగా ఇసుకను ఇవ్వాలని నాయకులు తహసిల్దార్ చెప్పడం జరిగింది,వెంటనే స్పందించిన తహసిల్ దార్ అనుమతి ఇవ్వడంతో లబ్దిదారులు, మరియు నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ పరమేష్ పంతులు, ఏఎంసీ వైస్ చైర్మన్ యమ రాములు, డి సి సి సెక్రెటరీ బస్వరాజు పటేల్, ఎక్స్ ఎంపీపీరఘు, విజయప్రకాష్, శశికాంత్, ,ఆరిఫ్ ,లాయక్ వార్డ్ మెంబర్స్ రఘు,ప్రశాంత్ మహేష్,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆకలి తీర్చడమే గుజ్జపు మచ్చేందర్ సంకల్పం

- నిత్యం నిరుపేదలకు సేవలు



**నారాయణఖేడ్ జనవరి 23 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంతం లో జిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదల కుటుంబాలకు ఆకలి తీర్చడమే గుజ్జపు మచ్చేందర్ గొప్ప సంకల్పం తో నిత్యం నిరుపేదలకు సేవలు అందిస్తుఆదర్శనంగా నిలుస్తున్న నిరుపేదల ఆకలి తీర్చడమే గుజ్జపు మచ్చేందర్ సంకల్పం నిత్యం నిరుపేదలకు సేవ చేస్తున్న జి యం ఆర్ ఫౌండేషన్ సేవలు ప్రజల హృదయాల్లో జీవన జ్యోతి లాగ వెలుగుతున్నాయి. కంగ్టి మండలం రామ్తీర్థ గ్రామానికి చెందిన బొడ్డి సురేఖ భర్త ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న టిఎంఆర్ జి ఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుజ్జపు మచ్చేందర్ దృష్టికి తీసుకురాగా,ఆయన వెంటనే స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు. బాధిత కుటుంబ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని జి యం ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి నెలకు సరిపడే నిత్యావసర సరుకులను అందించి ఆదుకున్నారని గ్రామస్థులు అభినందనలు తెలిపారు. కష్టకాలంలో అండగా నిలవడం జి యం ఆర్ ఫౌండేషన్ సేవా సంకల్పానికి నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి యం ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్,అభి పవర్‌తో పాటు రామ్తీర్థ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అంబన్న,ఉమాకాంత్ రెడ్డి, రాజు,జ్ఞాను పటేల్,అంజి, శివాజీ,ఆకుల రవి,శ్రీనివాస్, సాయిలు,తుకారాం తదితరులు పాల్గొన్నారు.

# హజరత్ షాహిద్ అల్లా దర్గా ఉర్సు ఉత్సవాలు





**టేక్మాల్ (ప్రజాజ్యోతి) జనవరి22:** మండల కేంద్రంలోనీ దర్గాలో శుక్రవారం సాయంత్రం ఉర్సు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు దర్గా పీఠాధిపతి సయ్యద్ షా అహ్మద్ నూరుల్లా హుసేని ఖాద్రి ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. భగవంతునీ దృష్టిలో మానవులు అందరూ సమానులు అని చాటిచెప్పిన హజరత్ షాహిద్ అల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాల్లో ఈనెల 23 వ తేదీన టేక్మాల్ దర్గా ఆశ్రమంలో జరుగుతాయి. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా సంప్రదాయంగా జరుగుతాయన్నారు. టేక్మాల్ కేంద్రంలోని కింది వీధి నుంచి గంధం చాదర్ ను ప్రత్యేక ప్రార్థనలతో ఊరేగింపు గా తీసుకువచ్చి దర్గాలో సమర్పిస్తారు. దర్గాను రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరిస్తారు. ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా మైనార్టీ కాంగ్రెస్ చైర్మన్ , మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ మజహర్ కోరారు.

# రోడ్డు భద్రత వారోత్సవాలు

- హెల్మెట్ తప్పనిసరి ధరించాలి
- కారు నడిపేవారు సీటు బెల్టు తప్పకుండా ధరించాలి
- అప్పుడే మన కుటుంబం సుభిక్షంగా ఉంటుంది
- మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్



**మనోహరాబాద్, జనవరి 22 ( ప్రజా జ్యోతి )** మండలంలో కళ్ళకల్, ముప్పిరెడ్డిపల్లి, పారిశ్రామిక వాడలో రోడ్డు భద్రత వారోత్సవాలు మనోహరాబాద్ పోలీసులు నిర్వహించారు. ఎస్సై సుభాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి కారు నడిపే వాళ్ళు సీట్ బెల్ట్ తప్పనిసరి వహించాలని ప్రతి వాహనానికి ధ్రువపత్రాలు ఉండాలని పారిశ్రామిక వాడలో ప్రధాన కూడలి వద్ద పలువురికి గురువారం అవగాహన నిర్వహించారు. రాంగ్ రూటు వెళ్లొద్దు దూర ప్రయాణం చేసే ముందు హెల్మెట్ ధరించి బైక్ పై వెళ్ళాలి కారు నడిపే ముందు సీటు బెల్టు తప్పనిసరి దరిస్తే మన కుటుంబం సుభిక్షంగా ఉంటుందని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రోడ్ల రూల్స్ పాటించాలని ఆయన పలువురికి సూచించారు.

# ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించిన తహసీల్దార్



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి22** మండల కేంద్రమైన కౌడిపల్లిలో గురువారం ఆధార్ నమోదు కేంద్రాన్ని తహసీల్దార్ + కృష్ణ ప్రారంభించారు. తహసీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న మండల మోడల్ (పాత) ఇందిరమ్మ ఇంటిని ఆధార్ నమోదు కేంద్రానికి అధికారులు కేటాయించారు. దీంతో తహసీల్దార్ + కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కేంద్రంతో మండల ప్రజల ఇబ్బందులు తొలగుతాయని చెప్పారు. ఆధార్ కార్డులో చేర్పులు, మార్పులు, బయోమెట్రిక్ అప్డేట్స్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జహీర్, ఆధార్ సెంటర్ నిర్వాహకులు సంధ్యగల్ల కృష్ణ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి సహకరించండి

- బండ తిమ్మాపూర్ సర్పంచ్ బోయిని శేఖర్



**ములుగు,జనవరి 22 (ప్రజా జ్యోతి)** గ్రామపంచాయతీ పాలకవర్గంతో గ్రామస్తులు సహకరించి గ్రామ అభివృద్ధికి తోడ్పాటునందించాలని బండ తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ బోయిని శేఖర్ తెలిపారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ బోయిన శేఖర్ అధ్యక్షతన జరిగిన గ్రామసభ లో ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొనగా గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం మొట్టమొదటి గ్రామసభను విజయవంతంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరించుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుదామని తెలిపారు. ముఖ్యంగా అండర్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు,మిషన్ భగీరథ పైప్లైన్ ఏర్పాటు,మహిళా భవన నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించడంతో పాటు ఇతర సమస్యలపై గ్రామ సభలో చర్చించి దశలవారీగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా అన్ని విధాలుగా కృషిచేసి గ్రామ సభలో తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని హోల్ పర్సన్ ఉన్నట్లు తెలిపారు.

# శిథిలావస్థలో పాత ఎంపీడీవో కార్యాలయం

- కూలుతున్న పైకప్పు పెచ్చులు





**నర్సాపూర్, జనవరి 22 (ప్రజాజ్యోతి)** నర్సాపూర్ పట్టణ కేంద్రంలోని పాత ఎంపీడీవో కార్యాలయ భవనం రోజురోజుకూ శిథిలావస్థకు చేరుతోంది. సుమారు రెండున్నర దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ భవనం ప్రస్తుతం పగుళ్లు వచ్చి, ఏ క్షణాన కూలుతుందోనన్న భయాందోళనలు కలిగిస్తోంది. గురువారం ఈ భవన పైకప్పు పెచ్చులు ఒక్కసారిగా ఊడి కింద పడ్డాయి.

**పెరుగుతున్న మొక్కలు.. వీడుతున్న పటుత్వం**

దాదాపు 26 ఏళ్లకు పైగా చరిత్ర ఉన్న ఈ భవనాన్నీ పరామర్శించేవారు లేక అధ్వానంగా మారింది. ప్రహరీ గోడలు, పైకప్పు పగుళ్ల నుంచి మొక్కలు మొలవడంతో భవన పటుత్వం పూర్తిగా దెబ్బతింది. భవనం ప్రమాదకరంగా మారడంతో అధికారులు ఇప్పటికీ పక్కనే ఉన్న నూతన భవనంలోకి తమ కార్యకలాపాలను సాగిస్తున్నారు. ప్రస్తుతం అధికారులు, సిబ్బంది నూతన భవనంలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ, వారు మరియు తదితర విధులు నిర్వహిస్తున్న వారి ద్విచక్ర వాహనాలను మాత్రం పాత కార్యాలయ వరండాలోనే పార్కింగ్ చేస్తున్నారు. గురువారం పెచ్చులు ఊడిపడిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పినట్లయింది. వాహనాలు నిలిపి ఉంచిన అతి సమీపంలోనే పైకప్పు పెచ్చులు పెద్ద ఎత్తున రాలిపడ్డాయి. ప్రమాదకరంగా మారిన ఈ భవనం వైపు ఎవరూ వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, శిథిలమైన ఈ కార్యాలయంపై అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రాణ సంకటంగా ఆర్టీసీ ప్రయాణం.. పట్టు జారితే పాతాళమే!

- ఫుట్‌బోర్డుపై వేలాడుతూ విద్యార్థుల ప్రయాణం - నర్సాపూర్‌లో గురువారం కనిపించిన భీతి గొలిపే దృశ్యం



**నర్సాపూర్, జనవరి 22 (ప్రజాజ్యోతి)** ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం రోజురోజుకూ ప్రాణాల మీదకు వస్తోంది. 'పట్టు జారితే ప్రమాదమే' అన్నట్లుగా ప్రయాణికులు, విద్యార్థులు బస్సు మెట్లపై వేలాడుతూ ప్రయాణిస్తున్న తీరు గురువారం నర్సాపూర్‌లో కలకలం రేపింది. నర్సాపూర్ బస్టాండ్ నుండి జేబీఎస్ వైపు వెళ్లే బస్సులో ప్రయాణికుల రద్దీ పెరిగి, బస్సు లోపల కనీసం నిలబడే స్థలం లేకపోయినా.. కండక్టర్, డ్రైవర్లు బస్సును నడపడంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రాణాల కంటే ప్రయాణమే ముందా.?**

ప్రస్తుతం విద్యా సంస్థల్లో పరీక్షలు జరుగుతుండటంతో విద్యార్థుల రద్దీ పెరిగింది. మరోవైపు ఉచిత బస్సు పథకం కారణంగా మహిళా ప్రయాణికుల సంఖ్య కూడా అధికమైంది. గురువారం సాయంత్రం బస్సు బయలుదేరుతున్న సమయంలో బస్సు లోపల నిలబడలేక, బయట ఫుట్‌బోర్డుపై విద్యార్థులు గాలిలో వేలాడుతూ ప్రయాణించారు. ఏ మాత్రం పట్టు తప్పినా లేదా వాహనం ఒక్కసారిగా బ్రేక్ వేసినా పెను ప్రమాదం సంభవించేలా ఈ దృశ్యం కనిపించింది.

**అధికారులు స్పందించరా.?**

బస్సు అంచుల్లో వేలాడుతున్న విద్యార్థులను చూసి వాహనదారులు, స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఒకవేళ ప్రమాదం జరిగి ప్రాణనష్టం జరిగితే బాధ్యత ఎవరిదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.? రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు నడపాలని, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడకుండా ఆర్టీసీ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ బాకీ కార్డు ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

- ఎన్నికల ఇంచార్జ్ దేవీప్రసాద్ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం ముఖ్య నాయకులు





**జహీరాబాద్, జనవరి 22( ప్రజా జ్యోతి న్యూస్ )** గడిచిన బీఆర్ఎస్ పాలన కాలంలో జహీరాబాద్ పట్టణంలో జరిగిన అభివృద్ధి మీ ముందే ఉందని, అభివృద్ధి అనేది ఒక రోజు జరిగేది కాదని, అది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో ప్రతి వార్డులో సగటున రూ.కోట్ల వరకు అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా కేసీఆర్ నాయకత్వంలో పేదల సంక్షేమం కోసం ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని గుర్తు చేశారు. అసాధ్యమైన హామీలు ఇచ్చి ప్రజలను మోస చేస్తూ కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిందని విమర్శించారు. ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్ముతారు అని రేవంత్ రెడ్డి బహిరంగంగానే చెప్పిన విషయం ప్రజలకు గుర్తుండాలన్నారు. అబద్ధా లకు అంబాసిడర్‌గా రేవంత్ రెడ్డి మారారని తీవ్రంగా మండి పడ్డారు. రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అబద్ధపు హామీలతోనే ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ వెళ్తోందనిఆరోపించారు. రేవంత్ రెడ్డి నోటి దుర్భాష భరించలేనిదిగా మారిందని, నోటికి మొక్కాలి అన్న స్థాయికి వెళ్లిందన్నారు. ప్రతి ఇంటికి, ప్రతి గడపకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఈ ఎన్నికల్లో 37 వార్డుల బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. 26 నెలల్లో అభివృద్ధి లేకుండా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు పై విమర్శలే. రేవంత్ మాటల వల్ల పిల్లలు చెడిపోతారని టీవీ చూడనివ్వని తల్లిదండ్రులు. అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తల సమన్వయంతో రానున్న ఎన్నికల్లో పట్టణంపై గులాబీ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం,మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, ఆర్ సుభాష్, గడ్డం జనార్దన్, మహిళ పట్టణ అధ్యక్షురాలు మంజుల, అనుషమ్మ, వెంకట్, విశ్వేశ్వర్, బరూర్ దత్తాత్రి, వెంకట్ సాగర్, నసీర్, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పురస్కారానికి డాక్టర్ శ్రీనివాస్ ఎంపిక

- ఈ నెల 25 న వరంగల్‌లో ప్రధానం



**సిద్దిపేట, జనవరి 22(ప్రజాజ్యోతి):-** ప్రముఖ దంతవైద్యులు డాక్టర్ శ్రీనివాస్ నాయక్(శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల)తెలుగు వెలుగు మహానంది పురస్కారానికి ఎంపికయ్యారు. వైద్య సేవా రంగంలో చేస్తున్న కృషిని గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ చైర్మన్ విశ్వకళ రత్న పోలోజు రాజ్ కుమార్ ఆచార్య నేతృత్వంలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలు 2026 సందర్భంలో ఈ నెల 25 న ఉదయం 10 గంటలకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో పురస్కార ప్రదానోత్సవం జరగనుంది. అసిస్టెంట్ ప్రొపెసర్ డాక్టర్ ఎల్ శ్రీనివాస్ నాయక్ వైద్య సేవారంగంలో తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం అందుకోనున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వైద్య రంగంలో చేస్తున్న విశేష కృషిని గుర్తించి తెలుగు వెలుగు జాతీయ పురస్కారం కోసం డాక్టర్ శ్రీనివాస్ ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## డాక్టర్ రాజేశ్వర్ రెడ్డికి

# అక్షర ప్రావీణ జాతీయ పురస్కారం

**సిద్దిపేట,జనవరి 22 (ప్రజాజ్యోతి):-** సిద్దిపేట పట్టణానికి చెందిన ప్రముఖ జ్యోతిష్యుడు, కవి డాక్టర్ కలకుంట్ల రాజేశ్వర్ రెడ్డి కి మరోసారి అరుదైన పురస్కారం దక్కింది. ప్రతి సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సాహిత్య రంగంలో విశిష్ట సేవలను అందించిన వారికి తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ శ్రీ శ్రీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ ప్రతిభా పురస్కారాలు అందజేస్తారు. ఈ సంవత్సరం వారు బుధవారం సాయంత్రం విజయవాడ లోని ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో సిద్దిపేటకు చెందిన కలకుంట్ల రాజేశ్వర్ రెడ్డి సాహిత్య రంగంలో అందించిన సేవలను గుర్తించి "అక్షర ప్రవీణ" జాతీయ ప్రతిభా పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రెడ్డిని సిద్దిపేటలోని పలువురు ప్రముఖులు ప్రశంసించారు.



# పది ఫలితాల్లో జిల్లా ముందుండాలి

- జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి



**సిద్దిపేట,జనవరి 22(ప్రజాజ్యోతి):-** పదవ తరగతి ఫలితాల్లో సిద్దిపేట జిల్లా మొదటి స్థానంలో ఉండేలా చూడాలని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. గురువారం నాడు జిల్లా విద్యాధికారి కార్యాలయంలో (బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ) బిబిస్మాట్ స్టేట్ జనరల్ సెక్రెటరీ జగ్గు మల్లారెడ్డి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా డిఈఓ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత శాతంలో మన సిద్దిపేట జిల్లా ముందు వరుసలో ఉండాలని, రాష్ట్రస్థాయిలో కీర్తి ప్రతిష్టలు తేవడానికి పనిచేయాలని కోరారు. విద్యార్థులు ఒక లక్ష్యంతో చదివి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు పేరు ప్రతిష్టలు తేవాలని తెలిపారు. విద్యాసంస్థలు విలువలతో కూడినవిగా నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ బిస్మాట్ ప్రతినిధులు మహమ్మద్ సికిందర్, ఎజాస్ అలీ, అజీముద్దీన్ ,శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

## దుద్దెడ టోల్

# ప్లాజాలో ఉచిత వైద్య శిబిరం

**కొండపాక జనవరి 22 (ప్రజా జ్యోతి):-** రహదారి భద్రత మాస ఉత్సవాల సందర్భంగా కొండపాక మండలం దుద్దెడ రాజీవ్ రహదారిపై గల టోల్ ప్లాజా వద్ద గురువారం కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు . వైద్య శిబిరాన్నిఆరండి ఒజనీర్ పివి రావు,హెచ్ కె ఆర్ డి జె యం విజయ భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పి. హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో టోల్ ప్లాజా సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు కార్యక్రమంలో టోల్ ప్లాజా మేనేజర్ అశోక్ రెడ్డి, వైద్య సిబ్బంది టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులు సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి





జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 22( ప్రజా జ్యోతి):** విద్యార్థులు శాస్త్ర విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచి పనులకు ఉపయోగించి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో సోహం అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినూత్న కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు రూపొందించిన వినూత్న నమూనాలను పరిశీలించారు. నగర రహదారులపై వాహనాల వేగ నియంత్రణ ద్వారా ప్రమాదాలను తగ్గించే నమూనా, ధాన్యాన్ని తేమ, పురుగుల నుంచి రక్షించే నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల సృజనాత్మకతను కలెక్టర్ ప్రశంసించి, సాంకేతికతను వాస్తవ జీవిత సమస్యల పరిష్కారానికి ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపికైన ఐదు పాఠశాలల నుంచి 50 నుండి 70 మంది విద్యార్థులు పాల్గొని, ఈ శిక్షణ వల్ల తమలో ఆత్మవిశ్వాసం, జట్టు పని నైపుణ్యాలు పెరిగాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి రేణుకా దేవి, సోహం అకాడమీ వ్యవస్థాపకులు సహదేవ్ కొమరగిరి, ప్రత్యేక అతిథి గోపీ ఉడురు, కార్యక్రమ సమన్వయకర్త జేశ్వంత్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రస్తుతం సోహం అకాడమీ నిర్వహిస్తున్న విద్యలో రోబోటిక్స్ కార్యక్రమం తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లో అమలులో ఉంది. ఫిబ్రవరి 28న హైదరాబాద్?లో ఐదవ వార్షిక రోబోటిక్స్ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# కేసారం క్లస్టర్‌లో వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం



## 97 మంది రైతులకు వ్యవసాయ ప్రోత్సాహకాలు పంపిణీ

**మోమిన్ పేట్ జనవరి 22 (ప్రజా జ్యోతి) :** మోమిన్‌పేట్ మండల పరిధిలోని కేసారం క్లస్టర్లో వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం (Rainfed Area Development Scheme)ను ఉద్యానశాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ పథకం కింద సయ్యద్ అలీపూర్, కేసారం, ఎన్కతల, ఎన్కేపల్లి, ఇజ్రాచిట్టం పల్లి గ్రామాల నుంచి ఎంపికైన 97 మంది రైతులకు ఒక్కొక్కరికి 18 ప్లాస్టిక్ క్రేట్లు, రెండు వర్మీకంపోస్టింగ్ బెడ్లు, రెండు తేనెటీగల బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు ఉద్యానశాఖ అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ పథకాలపై అధికారులు వివరించారు. ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయం, తేనెటీగల పెంపకం ద్వారా అదనపు ఆదాయం, పంటల విలువ పెంపుదల వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన ఉద్యాన అధికారి ఖ. అక్షిత రెడ్డి రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటూ, ప్రభుత్వ పథకాలు అర్హులైన రైతులకు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నారని అధికారులు తెలిపారు. రైతులతో నేరుగా సంప్రదింపులు నిర్వహిస్తూ ఆధునిక సాగు పద్ధతులపై సూచనలు అందించడం ద్వారా ఆమె రైతుల మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ాావీజ చైర్మన్ మహేందర్ రెడ్డి, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమశాఖ అధికారి వీూా. సత్తార్, కేసారం సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య, సయ్యద్ అలీపూర్ సర్పంచ్ లలిత, ఎన్కేపల్లి సర్పంచ్ సురేందర్, హెచ్ ఇ ఓ. రాజేందర్, ఏఈఓ శ్రీనివాస్ పాల్గొని రైతులను ప్రోత్సహించారు. కార్యక్రమానికి మీడియా ప్రతినిధులు హాజరయ్యారు. వర్షాధార ప్రాంతాల్లో వ్యవసాయం చేస్తున్న రైతులకు ఈ పథకం ఆర్థికంగా ఎంతో దోహదపడుతుందని, భవిష్యత్తులో మరిన్ని రైతులను ఈ పథకం కింద చేర్చేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# కంటోన్మెంట్ బస్తీల్లో ముదిరుతున్న నీటి, డ్రైనేజీ సమస్యలు

## బోర్డు నిర్లక్ష్యమే ప్రజల ఇబ్బందులకు కారణం: జంపన ప్రతాప్







**బోయిన్ పల్లి, జనవరి 22. (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని పలు బస్తీల్లో నీటి ఎద్దడి, భూగర్భ డ్రైనేజీ సమస్యలు రోజు రోజుకు తీవ్రమవుతున్నాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్య క్షులు జంపన ప్రతాప్ ఆరోపించారు. గతంలో బస్తీల్లో ఏర్పాటు చేసిన పవర్ బోర్‌వెల్స్‌కు సంబంధించిన విద్యుత్తు బిల్లులను బోర్డు చెల్లించకపోవడంతో, విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారని తెలిపారు. ఈ విషయమై విద్యుత్ శాఖ అధికారులను ప్రశ్నించగా, బోర్?వెల్స్?కు సంబంధించిన విద్యుత్తు బిల్లులు చెల్లించాలంటూ ఇప్పటికే నాలుగు సార్లు బోర్డు సీఈవోకు లేఖలు రాసినప్పటికీ ఎటువంటి స్పందన లేదని వారు వెల్లడించినట్లు ప్రతాప్ తెలిపారు. దీంతో ప్రజలు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటు న్నారని అన్నారు. అలాగే భూగర్భ డ్రైనేజీ పైపులైన్లలో పూడిక పేరుకుపోవడంతో మురుగు నీరు బస్తీల రోడ్లపైకి వచ్చి ప్రజారో గ్యానికి ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రైనేజీ శుభ్రం చేసేందుకు గల్ఫర్ మిషన్ బుక్ చేస్తే ఒక్కసారికి రూ.1500 వరకు ఖర్చు అవుతోందని, ఇది సామాన్యులకు భారమవుతోం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ల విస్తరణలో భాగంగా భవనాలను కోల్పోనున్న బాధితుల పరిస్థితి 'ముల్లే నక్కపై తాటి పండు పండినట్లుగా' మారిందని విమర్శించారు. ఒకవైపు ఇళ్లు కోల్పోతున్న ప్రజలపై మరోవైపు 300 శాతం అధికంగా ఆస్తి పన్ను విధిస్తూ, వెంటనే చెల్లించాలని అధికారులు ఒత్తిడి చేయడం అన్యాయమన్నారు. న్యూ బోయిన్ పల్లి మహాత్మా నగర్?లో నివసిస్తున్న పేదలకు ఒక్కొక్కరికి రూ.50 వేల నుంచి రూ.70 వేల వరకు నీటి బిల్లులు జారీ చేయడం దారుణ మని, అంత పెద్ద మొత్తాన్ని పేదలు ఎలా భరిస్తారని ప్రశ్నించారు. ఈ బిల్లులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 23న జరగనున్న బోర్డు పాలకమండలి సమావేశంలో స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యలను ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేయాలని జంపన ప్రతాప్ కోరారు. ప్రజాప్రతినిధులు బోర్డు దృష్టికి సమస్యలను తీసుకెళ్తే తప్పకుండా పరిష్కారం లభిస్తుందన్న నమ్మకం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో షకీబ్ తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ బోర్డు విలీనానికి రిలే నిరహార దీక్షకు సంఘీభావం



## ఎమ్మెల్యే శ్రీగణేష్ దీక్షా శిబిరానికి దీపక్ జాన్ మద్దతు




**బోయిన్ పల్లి, జనవరి 22.(ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం వెంటనే కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలనే డిమాండ్?తో కార్ఖానాలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపట్టిన రిలే నిరహార దీక్ష మూడవ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు మూడవ రోజైన గురువారం సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ దీపక్ జాన్ హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా దీపక్ జాన్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపట్టిన దీక్ష విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ప్రజల ఆకాంక్ష మేరకు కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్?లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఇంత పెద్ద ఎత్తున ప్రజలు ఉద్యమం చేస్తున్నా ఎంపీ ఈటెల రాజేందర్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ప్రజలు తిరగబడే వరకు వేచి చూడకుండా, వెంటనే కేంద్రంతో చర్చలు జరిపి విలీన ప్రక్రియను ప్రారంభించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా తన దీక్షకు సంఘీభావం తెలిపిన దీపక్ జాన్?కు, అలాగే బోయిన్?పల్లి యాదవ సంఘం, చిన్నతోకట్ట ఓల్టాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, పలు సంఘాల నాయకులకు నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే శ్రీగణేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఇక్రిసాట్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం





**బోయిన్ పల్లి, జనవరి 22.(ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్ పరిధిలోని ఇక్రిసాట్ కాలనీలో కంటోన్మెంట్ బోర్డు నిధులు రూ.15 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ పనులను నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖార్జున్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బానుక నర్మదా మాట్లాడుతూ, గతంలో తాను వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయం లో కాలనీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. ప్రస్తుతం కాలనీలో ఉన్న డ్రైనేజీ పైపులైన్ చిన్నదిగా ఉండటంతో తరచూ ఓవర్?ఫ్లో అవుతూ, మురికి నీరు సాఫీగా వెళ్లక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటీవల పోలీస్ డీజీపీ మేడమ్ చారుసిన్హా కూడా డ్రైనేజీ సమస్యపై ఆందోళన వ్యక్తం చేసిన విషయాన్ని తాను కంటోన్మెంట్ సీఈఓ దృష్టికి తీసుకెళ్లగా, వారు స్పందించి వెంటనే వర్క్ ఆర్డర్ జారీ చేయడంతో ఈరోజు పనులు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేస్తూ, కంటోన్మెంట్ విషయం లో ఎన్నికలైనా లేదా విలీనమైనా ఏదో ఒక నిర్ణయం తీసుకునే వరకు అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోకుండా చూడాలని కోరారు. విలీనం పేరుతో చేపట్టే ధర్నాలు, ఆందోళనలు అభివృద్ధి పనులకు అడ్డంకులు కలిగిస్తున్నాయని వ్యాఖ్యానించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి కంటోన్మెంట్?కు రావాల్సిన టీపీటీ బకాయిలను విడుదల చేయాలని, అవసరమైన నిధులు సమీకరించి అందరం కలసి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని ఆమె సూచించారు. ఇటీవలి రోజుల్లో ఎమ్మెల్యే చేసిన కొన్ని వ్యాఖ్యలు విచారకరమని, నిరాహార దీక్ష సభాస్థలంలో మాట్లాడిన తీరు వివేకం కోల్పోయినట్లుగా ఉందని అన్నారు. బాధ్యతాయుతమైన నాయకులు సంయమనం పాటించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఇక్రిసాట్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సోమేశ్వర రావు, సెక్రటరీ శివకాంత్ గౌడ్, నర్సింగరావు, భాస్కర్, బీజేపీ 6వ వార్డు అధ్యక్షులు ప్రతిక్ జైన్, బాణాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా భవనం నిర్మాణానికి మార్కింగ్

## – నూతన భవనాన్ని నిర్మిస్తాం గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్



**తాండూరు జనవరి 22 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం చెన్గేష్పూర్ గ్రామానికి నూతనంగా మంజూరైన డ్వాక్రా భవన నిర్మానానికి ముగ్గువేయడం (మార్కింగ్) వేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఏఈ నందిని రెడ్డి సమక్షంలో నూతన డ్వాక్ర భవన నిర్మాణానికి ముగ్గు (మార్కింగ్) వేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ గుప్తా, పంచాయత్ కార్యదర్శి వీరన్న, ఉపసర్పంచ్ గూడెపు శ్రీనివాస్, వార్డు సభ్యులు పి. శ్రీనివాస్ రెడ్డి,బి. గుండప్ప,అనిత,గ్రామ పెద్దలు, మహిళా సంఘ సభ్యులు, గ్రామస్తులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# డ్వాక్రాసంగా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

## – సర్పంచును సన్మానించిన మహిళా సంఘాలు



**తాండూరు జనవరి 22 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం చెన్గెస్ పూర్ గ్రామంలో డ్వాక్రా మహిళ సంఘాల సభ్యులకు గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం డ్వాక్రా సంఘాల మహిళలు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన అందరికీ అందించే విధంగా కృషి చేస్తానని చెప్పారు. మహిళా సంఘాలకు నూతన భవనం నిర్మాణం కోసం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కృషి అన్ని విధాలఉందని చెప్పారు.


# డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## – తాండూర్ డిపో మేనేజర్ సురేష్ కుమార్

**తాండూరు జనవరి 22 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు బస్ డిపో పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు బస్సు ప్రయాణంలో ఎదుర్కొంటున్న సమస్యలపై నేరుగా డిపో మేనేజర్‌తో సంప్రదించవచ్చని చెప్పారు. ఇట్టి అవకాశాన్ని తాండూర్ బస్ డిపో పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు శుక్రవారం రోజు ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు (డయల్) స్వయంగా ఫోన్ చేసి డిఎంతో మాట్లాడే అవకాశం ఉందని డిపో మేనేజర్ సురేష్ కుమార్ తెలిపారు. ముఖ్యంగా ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల ద్వారా అందిస్తున్న సేవలపై మాత్రమే ఈ క్రింద ఇచ్చిన సెల్ నెంబరు 9959226251కు ఫోన్ చేయాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రయినికులందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తాండూర్ మున్సిపల్ కమిషనర్‌గా పి మధుసూదన్ రెడ్డి

## – బాధ్యతలు చేపట్టిన నూతన కమిషనర్



**తాండూరు జనవరి 22 ప్రజాజ్యోతి :** తాండూరు మున్సిపల్ నూతన కమిషనర్‌గా మధుసూదన్ రెడ్డి గురువారం రోజు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది, పలు విభాగలకు చెందిన అధికారులు సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తాండూర్ మున్సిపల్ కమిషనర్ గా రావడం జరిగిందని చెప్పారు. మున్సిపల్ అధికారులు సిబ్బందితో కలిసి ఎన్నికల నిర్వహణ, తాండూర్ పట్టణ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషిచేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్తున్న కమిషనర్ యాదగిరి, మేనేజర్ నరేందర్ రెడ్డి, డీఈ మణిపాల్, ఏఈ ఖాజా,ఇంచార్జ్ శానిటేషన్ అధికారులు వెంకటయ్య, ఉమేష్ పటేల్, తదితరులు ఉన్నారు.

# టిపియూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**మోమిన్ పేట జనవరి 22 (ప్రజా జ్యోతి) :** టిపియూఎస్ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ను ఎంపీడీవో సృజన సాహిత్య ఎంఈఓ మల్లేశం చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల ఐక్యతతో పాటు విద్యారంగ అభివృద్ధికి టిపియూఎస్ సంఘం చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణతో పాటు, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయ సంఘాల పాత్ర కీలకమని అన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తపస్ సంఘం నాయకులు మధుకర్, వెంకటేశం సంఘ కార్యవర్గ సభ్యులు, పులిందర్ రెడ్డి, భార్గవి, చంద్రశేఖర్, ప్రభాకర్, నాగరాజు, శ్రీనివాస్ చారి, పద్మారావు, శ్రీనివాస్, మహేందర్, బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో ఓ కార్మికుడు మృతి



**తాండూరు జనవరి 22 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం గౌతాపూర్ గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు లారీ కిందపడి ఓ కార్మికుడు మృతిచెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. కరెంట్ కోర్టు ఎస్సై వినోద్ కుమార్ చెప్పిన వివరాలు ప్రకారం మండలంలోని ఓగిపూర్ నాపరాతి గని లోనుండి తాండూరు వైపు వెళ్తున్న నాపరాయి లారి ఎదురుగ వస్తున్న మరో లారిని గుర్తించి లారీ డ్రైవర్ బ్రేక్ వేయడంతో అందులో ప్రయాణిస్తున్న కార్మికుడు లారీలోనుండి కింద పడ్డ కార్మికుడు వడ్డే లక్ష్మప్ప కిందపడిపోయాడు అదే సమయంలో లారీ కార్మికుడి వెళ్ళడంతో అక్కడికక్కడే కార్మికుడు మృతి చెందినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని తాండూరులోని ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించామని చెప్పారు. పోస్టుమార్టం అనంతరం శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణం కోసం 50 సంచుల సిమెంట్ విరాళం





**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 22 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల్ కొత్తపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణం కోసం మాజీ ఎంపిటిసి కుమ్మరి యశోద,కుమ్మరి రాములు వారి జ్ఞాపకార్థంతో గుడి నిర్మాణం కోసం అడగగానే నేనున్నానంటూ 50 సంచుల సిమెంట్ ఇప్పించడం జరిగింది.కుమ్మరి చెన్నయ్య వారి కుటుంబానికి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని గ్రామస్తులు కోరుతూ వారికి శాలువాతో సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ పెంటల చెన్నయ్య,9.వ వార్డ్ మెంబర్ జోగు వెంకటమ్మ శ్రీనయ్య, పెంటయ్య, చంద్రయ్య, జోగు రాములు, చెన్నయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెంటల విష్ణు, వెంకటయ్య, శేఖర్, జోగు సతీష్, విజయ్, కుర్మయ్య, నరేష్, జోగు యాదయ్య, పెంటల రామచందర్, దుబాయ్ బాలు, నవీన్, కుమార్, కేశవులు, కుమార్ మరియు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు పటిష్ట బందోబస్తు

## పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ బ్యూరో, జనవరి 22 (ప్రజాజ్యోతి):
కరీంనగర్ మార్కెట్ రోడ్డులోని శ్రీ వేంకటేశ్వర దేవస్థానంలో జనవరి 23 నుంచి





29 వరకు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. భారీగా భక్తులు వచ్చే అవకాశ ముండటంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా క్యూ లైన్ల వద్ద బారికేడింగ్, కళ్యాణ మండపం వద్ద ప్రత్యేక నిఘా, ప్రసాద కేంద్రాల వద్ద క్రమశిక్షణతో బందోబస్తు నిర్వహించాలని సూచించారు. అలాగే మార్కెట్ రోడ్డులో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# అవినీతికి-నీతికి మధ్య పోటీ

## సునీల్ రావును ఓడించడం ఖాయం వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్ టౌన్, జనవరి22( ప్రజాజ్యోతి):
భయంకరమైన అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మేయర్ సునీల్



రావును డివిజన్ ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. ప్రజలను పీడించి వందల కోట్ల అవినీతికి పాల్పడ్డారని తీవ్ర ఆరోపణలు చేశారు. 42వ డివిజన్‌లో అవినీతికి–నీతికి మధ్య పోటీ జరుగుతోందని, నీతి నిజాయితీకి మారుపేరు డాక్టర్ రాజన్న గౌడ్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. గురువారం కొత్తపెల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో పశుసంవర్ధక శాఖ రిటైర్డ్ జిల్లా అధికారి డాక్టర్ పంజాల రాజన్న గౌడ్ 150 మందితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాజన్న గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ సముచితంగా గౌరవిస్తుందని హామీ ఇచ్చారు.కాంగ్రెస్‌లో చేరిన అనంతరం రాజన్న గౌడ్ మాట్లాడుతూ ప్రజాసేవే తన లక్ష్యమని, డివిజన్ ప్రజల ఆశీర్వాదంతో కార్పొరేటర్‌గా గెలుస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్లాక్ స్పాట్స్ వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, జనవరి 22( ప్రజాజ్యోతి):
ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న బ్లాక్ స్పాట్లను గుర్తించి రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా రోడ్డు భద్రత కమిటీ, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ సమావేశం నిర్వహించి, గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను సమీక్షించారు.ప్రమాద ప్రాంతాల్లో హెచ్చరిక సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం, వాహనాల వేగ నియంత్రణ, తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల కారణాలను విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఆర్టీసీ, ప్రైవేట్ బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్ తప్పనిసరిగా ఉండాలని, ట్రాఫిక్ రూల్స్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ కీర్తి భరద్వాజ్‌తో పాటు అదనపు కలెక్టర్, రవాణా, పోలీస్, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.






# అభివృద్ధే మా విధానం - హిందుత్వమే మా నినాదం

## కేంద్ర మంత్రి బండి సంజయ్

### బిజెపిలో చేరిన మాజీ జడ్ పి చైర్ పర్సన్ దంపతులు కనుమల్ల విజయ గణపతి

కరీంనగర్ బ్యూరో, జనవరి 22 (ప్రజాజ్యోతి):
రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో జరిగిన అభివృద్ధినే ఎజెండాగా ప్రజల్లోకి వెళ్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో జిల్లా పరిషత్ తాజా మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నేత కనుమల్ల విజయ గణపతి దంపతులు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారితో పాటు జమ్మికుంటకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కూడా బీజేపీ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, కరీంనగర్ కార్పొరేషన్ సహా పార్లమెంట్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల్లో జరిగిన అభివృద్ధి మొత్తం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే సాధ్యమైందన్నారు. స్మార్ట్ సిటీ, అమృత్ 1, 2, స్వచ్ఛ భారత్, 14–16వ ఆర్థిక సంఘ నిధులతోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు నయాపైసా కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికల వేళ శంకుస్థాపనలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో అధికారంలో లేని బీఆర్ఎస్‌కు ఓటేయడం దండగేనని పేర్కొన్నారు. బీజేపీని ఆశీర్వదించి కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో అధిక స్థానాల్లో గెలిపిస్తే కేంద్రం నుంచి మరింత నిధులతో పాటు సీఎస్సార్ నిధులు తీసుకువచ్చి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ డి.శంకర్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, జమ్మికుంట నేతలు ఆకుల రాజేందర్, పుప్పాల రఘు తదితరులు పాల్గొన్నారు.



# సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

## ఇందిరమ్మ ఇండ్లకు వేగం పెంచాలి: ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, జనవరి 22 (ప్రజాజ్యోతి):
రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని



జిల్లాలో మిషన్ భగీరథ సమ్మర్ యాక్షన్ ప్లాన్ను తక్షణమే సిద్ధం చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి హౌసింగ్ ఏఈలు, ఎంపీడీఓలు, మిషన్ భగీరథ ఏఈలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. గ్రామాలు, మున్సిపాలిటీల వారీగా నీటి సరఫరా పరిస్థితి, వేసవి అంచనాలు సిద్ధం చేయాలని, ట్యాంకులను ప్రతి నెల 1, 11, 21 తేదీల్లో శుభ్రపరచాలని సూచించారు. నీటి సరఫరాలో ఇబ్బందులు ముందుగానే గుర్తించి పరిష్కరించాలని తెలిపారు.సీఎం కప్ పోటీలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పోటీలు నిర్ణీత తేదీల్లో పూర్తిచేయాలని, గ్రామీణ క్రీడా ప్రాంగణాలను వినియోగించుకోవాలని సూచించారు.
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రతిరోజూ పర్యవేక్షించాలి అని స్పష్టం చేశారు. లబ్ధిదారులకు అవసరమైన సామగ్రి అందించి, పూర్తైన ఇండ్ల ఫొటోలు అప్‌లోడ్ చేయాలని, నెలాఖరు లోపు లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే గ్రామ పంచాయతీల్లో మహిళా సంఘ భవనాల నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు ఉపాధి హామీ పథకం నుంచి అందనున్నాయని తెలిపారు. ఎస్సీ స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సుకు అర్హులు ఈ నెల 30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# లేక్ పోలీస్ అవుట్‌పోస్ట్ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

కరీంనగర్ బ్యూరో,జనవరి 22( ప్రజాజ్యోతి):
నగరంలోని మానేరు రివర్ ఫ్రంట్ పరిధిలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే ఉద్దేశంతో లేక్ పోలీస్ అవుట్‌పోస్ట్ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా






కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి, వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ రాంచందర్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా వాకర్స్, విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏసీపీ వెంకటస్వామి మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ ప్రయాణికులు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, మితిమీరిన వేగం, బైక్‌పై ముగ్గురు ప్రయాణించడం ప్రమాదకరమని హెచ్చరించారు.
అనంతరం రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల రహిత సమాజం కోసం కృషి చేస్తామని పాల్గొన్నవారితో అధికారులు ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో లేక్ అవుట్‌పోస్ట్ ఆర్ఎస్ఐ రమేష్, ఇతర పోలీస్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# వైద్య సేవల నాణ్యత పై దృష్టి సారించాలి

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి,జనవరి 22(ప్రజాజ్యోతి) :
ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు అందించే వైద్య సేవల్లో నాణ్యత పెంచడంపై దృష్టి సారించి, పారదర్శకమైన వైద్య సేవలు అందించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గురువారం వేములవాడ పట్టణం తిప్పాపూర్ లోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని ఇంచార్జి కలెక్టర్



ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్, అత్యవసర విభాగం, డీఈఐసీ (డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్)తో పాటు ఇతర విభాగాలను సందర్శించారు. ఆసుపత్రికి రోజూ వచ్చే పేషెంట్ల సంఖ్య, అత్యవసర సేవల నిర్వహణ, ప్రసూతి విభాగంలో జరుగుతున్న డెలివరీల వివరాలపై వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, గర్భిణీ మహిళలకు మెరుగైన ప్రసూతి సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో ఉన్న ఆడియోమెట్రిక్ మెషిన్‌ను, అందుబాటులో ఉన్న వైద్య పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు.ప్రజజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని, వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో ఆర్ఎంఓ డా.రవీందర్, సివిల్ సర్జన్ డా.పెంచలయ్య తదితరులు ఉన్నారు.

# ఫిబ్రవరి చివరి నాటికి ప్యాక్స్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంథని / పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 22,( ప్రజాజ్యోతి)
పెద్దపల్లి జిల్లాలో సహకార సంస్థల ఆధ్వర్యంలో చేపడుతున్న పీఎం–కుసుమ్ సోలార్ ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలని, ఫిబ్రవరి నెలాఖరు లోగా గ్రిడ్ కు అనుసంధానం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలం కన్నాల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నాగారం గ్రామంలో ఎంపిపిఎస్, పీ.హెచ్.సి సబ్ సెంటర్ , గుంజపడుగు గ్రామంలో నిర్మాణంలో ఉన్న పీ.హెచ్.సి భవనం, జడ్పీహెచ్ఎస్, 1 మెగా వాట్ సోలార్ ప్లాంట్ నిర్మాణం, మంథని లోని ఆర్డిఓ కార్యాలయ నిర్మాణ పనులు, జడ్పీహెచ్ఎస్ బాలికలు, బుట్టుపల్లి లోని ఆర్ అండ్ ఆర్ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కన్నాల పాఠశాలలో ప్రహరి గోడ, గేట్ ఏర్పాటు, మైనర్ మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నాగారం గ్రామం లోని పాఠశాలలో మంజూరు చేసిన పనులు, సబ్ సెంటర్ నిర్మాణ పనులు నెల రోజుల్లో లోగా పూర్తి చేయాలని అన్నారు. గుంజపడుగు జడ్పీహెచ్ఎస్ లో మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు.గుంజపడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ నిర్మాణ పనులు, అవసరమైన పరికరాల బిగింపు పూర్తి చేసి మార్చి నాటికీ హ్యాండ్ ఓవర్ చేయాలనిఅన్నారు. గుంజపడుగు లో ఫ్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసే సోలార్ ప్లాంట్ పనులు పూర్తి చేసి ఫిబ్రవరి చివరి నాటికి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.
మీసోలార్ ప్యానెల్స్ ఏర్పాటుతో పాటు, సమాంతరంగా విద్యుత్ రవాణా కోసం ట్రాన్స్ మిషన్ లైన్ నిర్మాణ పనులు కూడా రెండు రోజుల్లో మొదలు పెట్టాలని, దీనికి డిస్కం అధికారులు సహకరించాలని పేర్కొన్నారు. రెడ్కో, విద్యుత్ శాఖలను మంచి సమన్వయం చేస్తున్నారని డిసీఓ ను అభినందించారు.
తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా సహకార రంగంలో నిర్మిస్తున్న తొలి ప్రాజెక్టులు పెద్దపల్లి జిల్లాలో చేపట్టడం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నామని, అందుకు సంబంధిత అధికారులు సంకల్ప సిద్ధితో



కృషి చేయాలని సూచించారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా గోదాముల ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. బిట్టు పల్లి ఆర్&ఆర్ కాలనీ లో పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని అన్నారు. ఆర్ &ఆర్ కాలనీ లో అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డీసీఓ శ్రీమాల, రెడ్కో జిల్లా మేనేజర్ దురిశెట్టి మనోహర్, కేడీసీసీ బ్యాంకు సీఈఓ సత్యనారాయణ రావు, ఎంపిడిఓ శ్రీజ, తహశీల్దార్ అరీఫోద్దిన్, ఏడీఈ వెంకటనారాయణ, రెడ్కో డిఓ మునీందర్, ఏడీఓ లక్ష్మీకాంత్, గ్రీన్ సెక్యూర్ రమాకాంత్ , ఏఈ పి.ఆర్. అనుదీప్, విక్రమ్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ బయ్యారం క్రాస్ రోడ్డు చెత్త సేకరణ పనులు చేపట్టండి

పినపాక,జనవరి 22(ప్రజాజ్యోతి): పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో చెత్తాచెదారం పేరు కొనిపోయి రోడ్డుకు ఇరువైపులా ఉందని వాటిని వెంటనే పంచాయతీ సిబ్బంది తొలగించే కార్యక్రమం చేపట్టాలని వర్తక సంఘం అధ్యక్షులు సురేష్ కోరారు. గురువారం పిరపాక మండలం ఈ బయ్యారం గ్రామపం



చాయతీ సర్పంచ్ వాగబోయిన చంద్రరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈనెల 10వ తేదీ నుండి ఇంతవరకు చెత్త సేకరణ ట్రాక్టర్ ఈ బయ్యారం క్రాస్ రోడ్ కి రాలేదని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. రోడ్డు ఇరువైపులా వాటర్ బాటిల్స్ సైతం విపరీతంగా ఉంటున్నాయని సందర్భంగా వారు తెలిపారు. గతంలో మేడారం సందర్భంగా ఎంపీవో వెంకటేశ్వరరావు ఇతర అధికారులు, సెక్రటరీలు డ్రైనేజీ వరకు ఎటువంటి ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకున్నారని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. రోడ్డు కు డ్రైనేజీ వరకు ఉన్న ఇరువైపులా ఆక్రమిత దుకాణాలు సైతం తొలగించడానికి అధికారులకు వర్తక సంఘం సహాయ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వి రెడ్డి, మురళి,లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్లస్టర్ స్థాయి పోటీలకు ఘనంగా శ్రీకారం

### ఎర్రగుంట, అన్నపురెడ్డిపల్లి క్లస్టర్లలో వాలీబాల్ పోటీలు ప్రారంభం

అన్నపురెడ్డిపల్లి, జనవరి 22, ప్రజాజ్యోతి: అశ్వారావుపేట నియోజకవర్గం, అన్నపురెడ్డిపల్లి మండలంలోని ఎర్రగుంట, అన్నపురెడ్డిపల్లి క్లస్టర్లలో సీఎం కప్ ఆటల పోటీలను మండల విద్యాశాఖాధి కారి, క్రీడల కన్వీనర్ ఉండేటి ఆనంద కుమార్ గురువారం ప్రారంభించారు. ఎర్రగుంట క్లస్టర్‌లో పెద్దిరెడ్డిగూడెం గ్రామ ఉపసర్పంచ్





వేముల నరేష్ వాలీబాల్ పోటీలను లాంఛనంగా ప్రారంభించగా, అన్నపురె డ్డిపల్లి క్లస్టర్‌లో మర్రిగూడెం గ్రామ ఉపసర్పంచ్ గాలం కాటమరాజు వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ వేముల నరేష్ మాట్లాడుతూ క్రీడాకారులు మంచి ప్రతిభ కనబర్చి జిల్లా, రాష్ట్ర స్థాయిలో బహుమతులు గెలుచుకోవాలని పిలుపునిచ్చారు. మండల విద్యాశాఖాధికారి ఆనంద కుమార్ మాట్లాడుతూ సీఎం కప్‌లో జిల్లా స్థాయి వరకు క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయి క్రీడలు ఈ నెల 28 నుంచి 31 లోపు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. క్లస్టర్ వ్యాయామ ఉపాధ్యాయులు సున్నం కృష్ణారావు, లకావత్ జయరాం క్రీడా పోటీల నిర్వహణ బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిపారు

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి: డిఎం గురిజాల

సత్తుపల్లి జనవరి22(ప్రజా జ్యోతి ): ఒకరి రక్తదానం ముగ్గురికి ప్రాణదానం కల్పించవచ్చని సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల లో భాగంగా స్థానిక లయన్స్ క్లబ్ సహకారంతో సత్తుపల్లి డిపోలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా ఉండాలని అన్నారు. ఒకరి రక్తదానం ముగ్గురికి ప్రాణదానమని ఈ సందర్భంగా ఆయన అన్నారు రక్తదానానికి మించిన దానం మరొకటి ఉండదని రక్తదానం చేసిన వ్యక్తి మరొకరికి ప్రాణాన్ని ఇచ్చినట్లే అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రక్తదానం చేస్తున్న ప్రతి ఒక్కరు ప్రాణదాతలుగా మిగులుతారు అని ఈ సందర్భంగా రక్తదాతలను ఆయన కొనియాడారు. చాలామందికి రక్తదానం చేయటం వలన ఏదో జరుగుతుంది అపోహలో ఉన్నారు కాబట్టి అపోహను పోగొట్టి ప్రతి ఒక్కరు రక్తదానం చేసి సమాజంలో ఆదర్శంగా నిలిచేటట్టు తెలియజేయాలని అన్నారు. అదేవిధంగా సత్తుపల్లి లైన్స్ క్లబ్ వారి సహకారం మరువలేనిది అని ఆయన అన్నారు. లయన్స్ క్లబ్ సత్తుపల్లి అధ్యక్షులు గోగడ. రవికుమార్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు చేస్తుంది అని, ముఖ్యంగా రక్తదాన శిబిరం నిర్వహించడంలో సత్తుపల్లి క్లబ్ సహకారం తీసుకోవడం సంతోషకరంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సాహితి, పి రమేష్, వీ జగన్మోహ న్రావు, జె సత్యనారాయణ, విశ్వశాంతి స్కూల్ కరస్పాండెంట్ పసుపులేటి నాగేశ్వరరావు, ఆర్టీసీ వి బి వో కిన్నెర ఆనందరావు, డిఐ ప్రభాకర్, సేఫ్టీ వార్డెన్ రఘురాం, కాంతారావు, ఏడీసీలు వెంకటయ్య, బాలస్వామి, ఇజ్రాయిల్, జాకబ్, ఆనందం, వెల్ఫేర్ కమిటీ మెంబర్ సైదిరెడ్డి ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# శివశక్తి దండు సారయ్య ఆధ్వర్యంలో... సమ్మక్క- సారలమ్మ గద్దెల ప్రతిష్ట



- కొత్త కాలనీలో మినీ మేడారం జాతరకు ఏర్పాట్లు
- గద్దెలు, గుడి నిర్మాణం పూర్తి
- 21న సారలమ్మ గద్దె
- 22న సమ్మక్క గద్దెల ప్రతిష్ట
- 23న అమ్మవారి పసుపు, కుంకుమ, ఒడి బియ్యం, భోనాలతో ఊరేగింపు
- ఎత్తు బంగారం, మొక్కులు చెల్లింపులు
- పనులను పర్యవేక్షిస్తున్న దండు సారయ్య
- 23 రాత్రి మహా అన్నదానం
- భక్తులు అధిక సంఖ్యలో భాగస్వాములు కావాలంటున్న దండు సారయ్య



నమ్మి కొలిచే వారి కోరికలు తీర్చే కొంగు బంగారంలా మొక్కే వనదేవత లను కొలవడం తెలంగాణ ప్రజల భక్తికి నిదర్శనం. మహా కుంభమేళాగా పేరుగాంచిన మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రసిద్ధి. ఇదే తరహాలో మినీ మేడారం జాతరగా ఇల్లందు పట్టణం 13వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన శివశక్తి దండు సారయ్య (సారిక చౌదరి) ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రతిష్ట మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. గత కొన్ని నెలల నుండి 13వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీలో సమ్మక్క సారలమ్మల గద్దెల ఏర్పాట్లతో పాటు



ఇల్లందు, జనవరి 22, ప్రజాజ్యోతి: నమ్మి కొలిచే వారి కోరికలు తీర్చే కొంగు బంగారంలా మొక్కే వనదేవ తలను కొలవడం తెలంగాణ ప్రజల భక్తికి నిదర్శనం. మహా కుంభమేళాగా పేరుగాంచిన మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రసిద్ధి. ఇదే తరహాలో మినీ మేడారం జాతరగా ఇల్లందు పట్టణం 13వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన శివశక్తి దండు సారయ్య (సారిక చౌదరి) ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రతిష్ట మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. గత కొన్ని నెలల నుండి 13వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీలో సమ్మక్క సారలమ్మల గద్దెల ఏర్పాట్లతో పాటు గుడి నిర్మాణ పనులను శివశక్తి దండుసారయ్య (సారిక చౌదరి) దగ్గరుండి పర్యవేక్షిస్తూ సూచనలు సలహాలు ఇవ్వడంతో త్వరితగతిన పనులు పూర్తి అయ్యాయనేది ఆ ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు. ఈనెల 21న సారలమ్మ గద్దె ప్రతిష్ట, 22న సమ్మక్క గద్దె ప్రతిష్టతో పాటు పలు పూజా కార్యక్రమాలు



నిర్వహించడం జరిగింది. అదేవిధంగా 23న అమ్మవారి పసుపు, కుంకుమ, ఒడి బియ్యం బోనాలతో ఊరేగింపుతో పాటు ఎత్తు బంగారం, మొక్కులు చెల్లించే కార్యక్రమాలు ఉంటాయని, 23 సాయంత్రం ఏడు గంటల నుండి మహా అన్నదానం నిర్వహించను న్నట్లు శివశక్తి దండు సారయ్య (సారిక చౌదరి) తెలిపారు. ఇల్లందు పట్టణ, మండలంతో పాటు ఇతర ప్రాంతాల నుండి ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై వనదేవతల తల్లుల దర్శనం చేసుకోని, మహా అన్నదానంలో భాగస్వాములు కావాలని శివశక్తి దండు సారయ్య (సారిక చౌదరి) కోరారు. ఇల్లందు పట్టణ, మండల, 13వ వార్డు, ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజలు సంతోషంగా ఉండాలని శ్రీ సమ్మక్క సారలమ్మలను దండు సారయ్య వేడుకున్నారు.

**మినీ మేడారంలా ఏర్పాట్లు:**

ఇల్లందు పట్టణంలోని 13వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీలో శివశక్తి దండు సారయ్య (సారిక చౌదరి) ఎంతో ఖర్చుతో మినీ మేడారం జాతర తరహాలో శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రతిష్ట చేయడం జరిగింది. ప్రజలు ఎల్లవేళలా వనదే వతల దర్శనం చేసుకునేందుకు వీలుగా అన్ని ఏర్పాటు చేశారు.



భక్తులు అధిక సంఖ్యలో హాజరైనా కానీ వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులు ఏర్పాటు చేశారు. ప్రజలు, భక్తులు ప్రశాంతంగా శ్రీ సమ్మక్క-సారలమ్మ గద్దెలను దర్శించుకోని మొక్కులు చెల్లించుకోవాలని శివశక్తి, పూజారి దండు సారయ్య (సారిక చౌదరి) కోరారు.

**23న ముఖ్య అతిథులు హాజరు:**

పట్టణంలోని 13వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీలో శివశక్తి దండు సారయ్య (సారిక చౌదరి) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రతిష్టకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, డి 2 విన్నర్ జాను రిలీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ లతో పాటు ఇల్లందు పుర ప్రముఖులు హాజరుకానున్నట్లు దండు సారయ్య తెలిపారు. పట్టణ, మండల, వివిధ ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాల న్నారు.

## ఓటిపిఎస్ (ఆన్లైన్ ట్రాన్సిట్ పాస్ సిస్టమ్) ద్వారా ఇసుక సరఫరా

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.. పారదర్శకంగా ఇసుక సరఫరాకు చర్యలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఓటిపిఎస్ (ఆన్లైన్ ట్రాన్సిట్ పాస్




సిస్టమ్) ద్వారా పూర్తి పారదర్శకంగా ఇసుక పంపిణీ కి చర్యలు తీసుకోవా లని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మన ఇసుక వాహనం ఆన్లైన్ వెబ్, మొబైల్ అప్లికేషన్ పై తహశీల్దార్లకు,ఎంపిడివో లకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఇసుక పారద ర్శకంగా పంపిణీకి ఓటిపిఎస్ వెబ్, మొబైల్ అప్లికేషన్ ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.అప్లికేషన్ అమలుకు వచ్చిన తర్వాత మాన్యువల్ గా ఇసుక పంపిణీ చేయవద్దని కలెక్టర్ అన్నారు. అప్లికేషన్ లాంచ్ కాగానే జిల్లాలో ఉన్న ఇసుక రీచ్ లు,వాటిలో ఇసుక లభ్యతపై జాయింట్ తనిఖీలు చేపట్టి నివేదిక సమర్పించాలన్నారు. డాటాలో ఖచ్చితత్వం ఉండాలని, ఏ మండలంలో, ఏ రీచ్ లో ఎంత క్యూబిక్ మీటర్ల మేర ఇసుక లభ్యత ఉందో అప్లికేషను కు మ్యాపింగ్ చేయాలన్నారు. వచ్చే సోమవారం కల్లా మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.ఇసుక పంపిణీకి ధర నిర్ణయం చేపట్టాలన్నారు.సరసమైన ధరలో,సమయానికి ఇసుకను అందిస్తే, వినియోగదారుడు ప్రయివేటు కు వెళ్ళి, నాసిరకం ఇసుక కొనే అవసరం కలగదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు,గృహ అవసరాలకు మొదటగా ఇట్టి అప్లికేషన్ ద్వారా ఇసుక పంపిణీ చేపట్టి, ఆ తర్వాత ప్రభుత్వ నిర్మాణాలకు అమలుచేయను న్నట్లు కలెక్టర్ అన్నారు.మన ఇసుక వాహనం వెబ్,మొబైల్ అప్లికేషన్ పై అధికారులు పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. యాప్ ప్రకారం పంచాయతీ కార్యదర్శులకు క్షేత్ర తనిఖీ, ఆమోదం తెలపాల్సి ఉన్నందున ఇట్టి దానిపై ఎంపిడివోలు మండల స్థాయిలో వర్క్ షాప్ ఏర్పాటుచేసి పంచాయతీ కార్యదర్శు లకు,ట్రాన్స్పోర్ట్ వారికి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీ కార్యదర్శుల ఆమోదం పిదప తహసీల్దార్ చే టోకెన్ జారీచేయుట జరుగుతుందని అన్నారు. అధికారులు, ప్రజల్లో ఓటిపిఎస్ వెబ్, మొబైల్ అప్లికేషన్ పై పూర్తి అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాధాకృష్ణ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తహశీల్దార్లు,ఎంపిడివోలకు ఓటిపిఎస్ వెబ్,మొబైల్ అప్లికేషన్ పై అవగాహన కల్పించారు.అనంతరం తహశీల్దార్లు, ఎంపిడివోలు లేవనెత్తిన సందేహాల నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్,జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ.పద్మశ్రీ, ఏడి మైన్స్ సాయినాథ్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు,తహశీల్దార్లు,ఎంపిడి వోలు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్దే ప్రధాన ధ్యేయం

### ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి జనవరి22(ప్రజా జ్యోతి): పట్టణ ప్రజల కోసం అభివృద్ధి ప్రధాన ధ్యేయం అని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. పట్టణంలోని 19 వ వార్డు రవీంద్ర ఆర్ట్స్ రోడ్డు లోని 54 మీటర్లు



రూ..5 లక్షల రూపాయలతో సిసి రోడ్డుకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి కాలయాపన లేకుండా,ప్రతి ఒక్కరికి, నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధిలో ముందు ఉంచడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎనలేని కృషి చేస్తూ,రాష్ట్రాన్ని ప్రజాపాలనలో నడిపిస్తున్నారని తెలియజేశారు. ప్రతి ఇంటికి ఒక సంక్షేమ పథకం అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కిందని, రాబోయే మున్సిపాలిటీ ఎలక్షన్లో అందరూ ఏకతాటిపై ఉండి, కాంగ్రెస్ ని గెలిపిస్తే అభివృద్ధిలో ఇంకా ముందు ఉంటుందని తెలియజేశారు. నిరుపేదల అభివృద్ధి చెందాలి అంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, పట్టణంలోని ప్రతి ఓటరు ఆలోచించి ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, మందపాటి రవీందర్ రెడ్డి, తోట సుజలారని,మాను కోట ప్రసాద్,మట్టా చెన్నారావు, మున్సిపల్ సిబ్బంది కాంగ్రెస్ అభిమానులు ఉన్నారు.

# ఆదివాసీల సమస్యల పరిష్కా రమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర దేవాదాయ, అటవీ, ప ర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ.. కేస్లాపూర్ జాతరలో నాగోబా దర్బార్

ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 22, (ప్రజా జ్యోతి) ఆదివాసి గిరిజనుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమ ని రాష్ట్ర దేవాదాయ అటవీ ప ర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. ఆదిలా బాద్ జిల్లా ఇంద్రవె ల్లిమండలం కేస్లాపూర్ గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ప్రసిద్ధ నాగోబా జాతర సందర్భంగా ని ర్వహించిన 'నాగోబా దర్బార్' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవా దాయ, అటవీ, పర్యావరణ శా ఖ మంత్రి కొండా సురేఖ ము ఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి నాగోబా దే వతను దర్శించుకుని భక్తి శ్రద్ధ లతో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మాట్, ఎస్పీ అఖిల్ మహాజ న్, మేస్రం వంశీయులు మంత్రి కి సాదర స్వాగతం పలికారు. మేస్త్రం వంశీయులు, అధికా రులు మంత్రిని శాలువాలతో సత్కరించి నాగోబా చిత్రపటా న్ని అందించారు.

### నాగోబా జాతర గిరిజనుల ఆత్మగౌర వానికి ప్రతీక

అనంతరం నిర్వహించిన నాగో బా దర్బార్ లో మంత్రి పాల్గొని మాట్లాడుతూ, నాగోబా జాతర భారత దేశంలో ఆదివాసీలు ని ర్వహించే పండుగల్లో రెండవ అతిపెద్ద జాతర అని పేర్కొన్నా రు. ఈ జాతర గిరిజన సంస్కృ తి, సంప్రదాయాలు, ఆత్మ గౌర వానికి ప్రతీకగా నిలుస్తుందన్నా



రు. ఆదివాసీలు, ప్రజలందరికీ నూతన సంవత్సరం, సంక్రాం తి, సమ్మక్క, సారలమ్మ జాతర శుభాకాంక్షలు తెలిపారు.

### ఆలయ అభివృద్ధికి రూ. 22 కోట్లు

నాగోబా దేవాలయ సమగ్ర అ భివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 22 కోట్లు మంజూరు చేసి నట్లు మంత్రి ప్రకటించారు. భ క్తులకు మెరుగైన సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పనతో పా టు ఆలయ పరిసరాల అభివృ ద్ధికి ఈ నిధులు ఉపయోగించ నున్నట్లు తెలిపారు. నాగోబా చరిత్ర, విశిష్టత,



సాంప్రదాయా లను మంత్రి వివరించారు.

### ఆలయ సిబ్బందికి ప్రభుత్వ వేతనాలు

ధూప, దీప, నైవేద్యం పథకం కింద నాగోబా ఆలయంలో ప నిచేస్తున్న ఏడుగురు సిబ్బందికి ప్రభుత్వం తరఫున వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. దేవాలయంలో సిబ్బంది ని యామకానికి చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు. గిరిజన సంప్రదాయ దేవాల యాల పరిరక్షణకు ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలుస్తుంద న్నారు.

### 1942 నుంచే కొనసాగుతున్న దర్బార్ – సమస్యల పరిష్కార మే ఉద్దేశ్యం

1942 నుంచి కొనసాగుతున్న నాగోబా దర్బార్ ప్రధాన ఉద్దే శ్యం ఆదివాసీల అర్జీల పరిష్కా రమేనని మంత్రి స్పష్టం చేశా రు. అటవీ భూముల సమస్య లు, పోడు భూముల సమస్య లను ప్రాధాన్యత క్రమంలో పరి ష్కరిస్తామని తెలిపారు. అట వీ ప్రాంతాలు రహదారులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ ధర్బార్ కు అ ధ్యక్షత వహించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతా ల్లో విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. రూ. 200 కోట్లతో యంగ్ ఇం డియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ స్కూల్‌కు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేసినట్లు తెలిపా రు. అలాగే రూ. 13 కోట్లతో వి ద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటు, పోడు భూముల సర్వే వేగ వం తం చేయనున్నట్లు వెల్ల డించా రు.



ఆదిలాబాద్ ఎమ్మెల్యే పా యల్ శంకర్ మాట్లాడుతూ, ఆ దివాసీ తెగల సమస్యల పరి ష్కారానికి రాష్ట్ర, కేంద్ర ప్రభు త్వాల సమన్వయంతో నిరం తరం కృషి చేస్తామని భరోసా



ఇచ్చారు. వరంగల్ జిల్లా మే డారం సమ్మక్క సారక్క జాతర సందర్భంగా అక్కడే నిర్వహిం చిన క్యాబినెట్ మంత్రి వర్గ స మావేశం మాదిరిగా వచ్చే జా తరకల్లా ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్ లో కూడా నిర్వహిం చి ఈ ప్రాంత సమస్యలను మ రింత అవగాహన చేసుకుని అ భివృద్ధికి సహకరించాలని కో రారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, జిల్లాలో ఇంది రమ్మ ఇండ్ల పథకం కింద 16,4 05 ఇండ్లు మంజూరు చేశామ ని, ఇందుకోసం రూ. 156 కో ట్లు విడుదల చేసినట్లు తెలిపా రు. పీవీటీజీ కుటుంబాలకు ప్రత్యేకంగా 639 ఇళ్లు మంజూ రు చేసినట్లు పేర్కొన్నారు. ఇం దిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగ వంతం చేస్తామని ఈ సంద ర్భంగా కలెక్టర్ వివరించారు. ఆ దివాసీ కనకరాజు కు పద్మశ్రీ ల భించిందని తెలిపారు. ఈనెల 26న దేశ రాజధాని ఢిల్లీలో జ రగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలలో పెందూర్ శాంతా బాయికి ఆహ్వానం లభించిం దని వివరించారు.ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మాట్ మాట్లా డుతూ, గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, మౌలిక వసతులు, ఆర్ ఓ ఎఫ్ఆర్ పట్టాల సమస్యల పరిష్కారానికి ఐటీడీఏ నిరంత రం కృషి చేస్తోందని తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతా లలో విద్యా, వైద్యం, రవాణా సౌకర్యం వంటి సమస్యల పరి ష్కారానికి ఐటీడీఏ చర్యలు తీసుకుం టుందని వివరించా రు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, శాంతిభద్ర తల పరిరక్షణతో పాటు ఆదివాసీల సమస్యల పరిష్కారంలో పోలీ స్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, తండాల సమస్య లపై ప్రత్యేక దృష్టి



సారిస్తామని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీలు రాయి సెంటర్లను ఏర్పాటు చేసుకొని చిన్న చిన్న సమస్య లను అక్కడే పరిష్క రించుకునే పద్ధతి బావుందని అన్నారు.అనంతరం 9 మంది ఆదివాసీ గిరిజన రైతులకు ఆ ర్ఓ ఎఫ్ఆర్ పట్టాలను గిరిజ నులకు మంత్రి, కలెక్టర్ అంద జేశారు.అలాగే అటవీశాఖ కు సంబంధించి పాటల సీ డి ని మంత్రి ఆవిష్కరించారు. అంత కుముందు దర్బార్ లో గిరిజన, ఆదివాసి చిన్నారులు చేసిన నృత్యాలు, భద్రాచలం, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర ల నుండి వచ్చిన ఆదివాసిల సాంస్కృ తిక నృత్యాలు అందరిని ఆక ర్షించాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి ప్ర శాంత్ బాజీరావ్ పాటిల్, పోలీ స్ శాఖ అధికారులు, కెస్లాపూర్ సర్పంచ్ మెస్రం తుకారం జిల్లా సార్ మేడి తొడసం అమృత్ రావ్, వివిధ శాఖల అధికారు లు, ప్రజా ప్రతినిధులు, మేస్రం వంశీయులు, పెద్ద సంఖ్యలో ఆ దివాసీ గిరిజనులు పాల్గొన్నా రు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతం చేయాలి:జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్

గద్వాల జనవరి 22(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రత్యేక దృష్టి సారించి పురోగతిని సాధించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత ఎంపీడీవోలతో నిర్మాణపు పనుల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఇంది



రమ్మ ఇండ్ల నిర్మాణంలో జిల్లా ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో 19వ స్తానంలో ఉందని,అందరూ సమన్వయంతో పనులను వేగవంతం చేసి పురోగతి సాధించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వము ఇప్పటివరకు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు జిల్లాకు రూ.75 కోట్లను లబ్ధిదారులకు మంజూరు చేసినట్లు తెలిపారు.మంజూరీలు పొందిన వారందరూ తక్షణమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ, క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ చేయాలని సూచించారు.45 రోజుల లోపు మార్క్ అవుట్ చేయని లబ్ధిదారులకు రద్దు చేసి వారి స్థానంలో అర్హులైన కొత్త లబ్ధిదారులను గుర్తించి ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు.అలంపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మరింత ప్రగతి సాధించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఇండ్ల నిర్మాణ పనులు నిర్దేశిత గడువులో పూర్తయ్యేలా ఎంపీడీవోలు గ్రామ కార్యదర్శులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఆయా నిర్మాణ దశలను బట్టి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాలలో బిల్లులు జమ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.ప్రతి గ్రామ పంచాయతీలో లబ్ధిదారుల వివరాలను ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పోర్టల్‌లో ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస రావు,జెడ్.పి.డిప్యూటీ సి.ఈ.ఓ నాగేంద్రం,డిపిఒ శ్రీకాంత్, ఎంపీడీఓలు,తదితరులు పాల్గొన్నారు.

## 'నుమాయిష్ సుర్-స్టార్ – 2026' గాన పోటీలు

హైదరాబాద్(ప్రజాజ్యోతి): ప్రతిష్ఠాత్మక ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ (AIIE) – నుమాయిష్‌లో భాగంగా యువ గాయకుల ప్రతిభను వెలికి




తీయాలనే ఉద్దేశంతో 'నుమాయిష్ సుర్–స్టార్ – 2026' పేరుతో ఘనమైన గాన పోటీని నిర్వహించనున్నట్లు ఎగ్జిబిషన్ సొసైటీ, హైదరాబాద్ ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో పోటీ వివరాలను వెల్లడించారు. దేశవ్యాప్తంగా నిర్వహించే ప్రముఖ గాన పోటీల తరహాలో ఈ కార్యక్రమాన్ని రూపొందించామని నిర్వాహకులు తెలిపారు. హైదరాబాద్, తెలంగాణకు చెందిన యువ గాయకులకు ప్రత్యక్ష ప్రేక్షకులు, ప్రముఖ జడ్జీల ముందు తమ ప్రతిభను ప్రదర్శించే అరుదైన అవకాశాన్ని ఈ పోటీ కల్పించనుందని చెప్పారు. 16 నుంచి 35 ఏళ్ల వయస్సు గల అభ్యర్థులు ఈ పోటీలో పాల్గొనవచ్చని, బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌కు సంబంధించిన వివిధ గాన శైలుల్లో ప్రతిభ కనబర్చే అవకాశం ఉందన్నారు. ఆడిషన్లు, నాకౌట్ రౌండ్లు, గ్రాండ్ ఫినాలే షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలు నడుస్తున్న AIIE నుమాయిష్ వేడుకల సమయంలోనే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. యువ ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు మీడియా ప్రతినిధులు విస్తృత ప్రచారం కల్పించాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రానికి కొత్త గాన ప్రతిభ వెలుగులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు

## తమిళనాడు, కేరళ తరహాలో కర్నాటక గవర్నర్

మొదటిపేజీ తరువాయి..

విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా' అంటూ రెండు లైన్లలో తన ప్రసంగాన్ని ముగించారు. అనంతరం సభ నుంచి వెళ్లిపోయారు. ఈ వ్యవహారం గవర్నర్ కార్యాలయం, రాష్ట్ర ప్రభుత్వం మధ్య విభేదాలకు దారితీసింది. ఈ తీరుపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తంచేసింది. ఇది రాజ్యాంగ వ్యతిరేక చర్యగా సీఎం సిద్ధరామయ్య వ్యాఖ్యలు చేశారు. రెండేళ్లుగా గవర్నర్ థావర్‌చంద్ కాంగ్రెస్ సర్కారు తయారుచేసిన సభా ప్రసంగాలను ఉభయ సభల్లో యథావిధిగా చదివారు. అయితే ఈసారి తన ధోరణిని మార్చుకున్నట్లు తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే అంశాలతో తన ప్రసంగాన్ని సిద్ధంచేసిన తీరును ఆయన ముందుగానే ఆక్షేపించారు. దాంతో గురువారం అసలు ఆయన సభకు వస్తారా లేదా అనే ఉత్కంఠ కనిపించింది. అయితే ఎట్టకేలకు సభకు వచ్చిన ఆయన్ను సీఎం ఆహ్వానించారు. దాంతో ఆ ప్రసంగంపై అభిప్రాయభేదాలు పరిష్కారం అయ్యాయనే అభిప్రాయం కలిగింది. కానీ కొద్దిసేపటికే అలాంటిది ఏమీ లేదని అర్థమైంది. ఆయన కేవలం రెండులైన్లు చదివి సభ నుంచి వెళ్లిపోయారు. క్యాబినెట్ సిద్ధం చేసిన ప్రసంగాన్ని చదవకుండా తాను సిద్ధం చేసుకున్న ప్రసంగాన్ని గవర్నర్ చదివారు. ఆయన రాజ్యాంగబద్ధంగా వ్యవహరించలేదు. దీనిపై మేం నిరసన తెలియజేయ నున్నాం. అలాగే సుప్రీంకోర్టును ఆశ్రయించే అంశాన్ని పరిశీలిస్తున్నాం అని సిద్ధరామయ్య అన్నారు. కర్ణాటక అసెంబ్లీ సమావేశాల్లో ప్రారంభం రోజే హైడ్రామా నడిచింది. ఉపాధి హామీ పథకానికి సవరణలు వద్దనే తీర్మానంపై కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం చేసిన ప్రసంగాన్ని గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్.. కేవలం రెండు లైన్లు చదివేసి సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక, సామాజిక పురోగతి వేగాన్ని రెట్టింపు చేయడానికి కట్టుబడి ఉంది. జై హింద్, జై కర్ణాటక!' అంటూ ప్రసంగాన్ని ముగించారు గవర్నర్.

## ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోండి

మొదటిపేజీ తరువాయి..

ఇందిరమ్మ లబ్ది దారులు ఏ ఒక్కరోజు ఆలస్యం చేయకండి. వడివడిగా ఇండ్లు కట్టుకోండి.. బిల్లు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిదే అని భట్టి తెలిపారు. జైనూర్ మండలంలోని జంగాం గ్రామంలో భట్టి విక్రమార్క పర్యటించారు. స్వయం సహాయక మహిళ సంఘాలకు రూ.3.41 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించిన పత్రాలు అందజేశారు. ఈ సంద్భంగా భట్టి మాట్లాడుతూ.. నీటి పారుదల సమస్యలు అడిగారు. అప్పుడు బ్రిడ్జి అడిగారు. వాటి పనులు పూర్తి చేసే పనిలో ఉన్నామన్నారు. ఓజా కళాకారుల కళ ఎంతో గొప్పది అని కొనియాడారు. కళాకారులను ఆదుకుంటాం అని అండగా ఉ ంటామని చెప్పాను. అందులో భాగంగా మీ ఓజా కళను కాడుకోవడం కోసం రుణాలు ఇచ్చే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇందిరమ్మ చీరలు కట్టుకొని మహాలక్ష్మి ల్లాగా ఉన్నారు.. మహిళలకు ఇప్పటికే రూ.26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. మహిళల్ని కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. మీరు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తే మేము డబ్బులు కడుతున్నామని తెలిపారు. నాడు వెయ్యి రూపాయలు లేని పరిస్థితిలో ఉన్న మహిళను నేడు బస్సులకు ఓనర్లను చేశాం.. చెప్పినట్టుగానే ధరణి తీసి భూ భారతి తెచ్చామని భట్టి తెలిపారు. కొమరం భీం ప్రాజెక్ట్ కెనాల్ కాలేదు అన్నారు.. వారికి ప్రపోజల్స్ పంపారు..

## ధాన్యం దిగుబడి, కొనుగోలులో రికార్డు

మొదటిపేజీ తరువాయి..

రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకై పౌర సరఫరా శాఖ రూపొందించిన ప్రణాళికలపై గురువారం రోజున బేగంపేట ఐ.ఏ.ఎస్.ఆఫీసర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో జరిగిన సమీక్ష సమావేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల వ్యవదిలో అనుసరించిన విధానాల ఫలితమే ధాన్యం దిగుబడి, కొనుగోలులోనూ సంచలనాత్మక రికార్డ్ నమోదు చేసుకుందని ఆయన చెప్పారు. పౌరసరఫరాల శాఖ,నీటిపారుదల, వ్యవసాయ శాఖలు పరస్పరం సమన్వయం చేసుకోవడంతో పాటు తెలంగాణా రైతాంగం భాగస్వామ్యంతోటే ఇంతటి విజయం సాధించామని ఆయన చెప్పారు. స్వాతంత్య్రం వచ్చిన 75 సంవత్సరాల చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన ఘనత తెలంగాణా రాష్ట్రానికి దక్కిందన్నారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్ద స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన దాఖలాలు దేశంలోని మరే ఇతర రాష్ట్రాలలో లేవని ఆయన తెలిపారు. 2020–21 లో నమోదు అయిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు రికార్డ్ ను అధిగమించి తాజాగా జరిగిన ఖరీఫ్ సీజన్ లో71.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి దేశ చరిత్రలోనే కొత్త అధ్యాయం సృష్టించిందన్నారు. మద్దతు ధర తో పాటు సన్నాలకు మొట్టమొదటి సారిగా తెలంగాణా ప్రభుత్వం అందిస్తున్న బోనస్ తో కలిపి మొత్తం 18,532.98 కోట్ల రూపాయలను 14.20 లక్షల మంది రైతులకు చెల్లించామన్నారు. ఖరీఫ్ సీజన్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్దంగా రూపొందించిన మేరకు అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 8,548 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు కొనుగోలు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో రైతులు ఎక్కడ ఇబ్బంది పడకుండా కొనుగోలు ప్రక్రియ ముగిసిందని ఆయన వివరించారు. అందుకు పౌర సరఫరాల శాఖ సిబ్బంది పని తీరును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అధిక దిగుబడులతో పాటు రికార్డ్ స్థాయిలో కొనుగోలు చెసిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి భారత ఆహార సంస్థతో పాటు ప్రజాపంపిణీ వ్యవస్థ కు సరఫరా చేయడంతో పాటు తెలంగాణా బియ్యానికి అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న డిమాండ్ ను పట్టి విదేశాలకు ఎగుమతి చేసేందుకు విధి విధానాలను రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉన్న ధాన్యాన్ని పండించేందుకు గాను రైతులను ప్రోత్సహించేందుకు ప్రోత్సాహకాల ఆవశ్యకతను ఆయన వివరించారు. అంతర్జాతీయ మార్కెట్ కు బియ్యాన్ని ఎగుమతి చెసేందుకు కుడా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు పక్రియలో రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 38,000 కోట్లను నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం కుడా ఒక అరుదైన రికార్డే అని ఆయన చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతాంగం పట్ల అనుసరించిన విధానాలతో సంచలనాత్మక ఫలితాలు సాధించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థలోనూ విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు.అర్హులైన నిరుపేదలందరికీ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్నబియ్యం 3.17 కోట్ల మందికి ఉ చితంగా పంపిణీ చేస్తున్నామని,అంటే రాష్ట్ర జనాభాలో 85? లబ్ది పొందుతున్నారని ఆయన వివరించారు.అర్హులైన ప్రతి లబ్దిదారుకు నెలకు ఆరు కిలోల బియ్యం ఉచితంగా అందిస్తున్నామన్నారు. సన్నబియ్యం పంపిణీ మీద 13,650 కోట్లు ఖర్చు పెడుతున్నట్టు ఆయన తెలిపారు. ÷–రజాపంపిణీ వ్యవస్థలో ఉన్న నాణ్యతా లోపాలు గుర్తించడంతో పాటు అక్రమంగా బ్లాక్ మార్కెట్ కు తరలి పోయే విధానానికి క్లళెం వేసి నాణ్యతా ప్రమాణాలపై కఠిన నిబంధనలు అమలులోకి తెచ్చామన్నారు. ధాన్యం కొనుగోళ్ల పక్రియ సీజన్ కు సీజన్ కు పెరుగుతున్న నేపద్యంలో అందుకు అనుగుణంగా నిల్వ చేసేందుకు మౌలిక సదుపాయాల ఆధునీకరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ధాన్యాన్ని నిల్వచేసే గోదాముల సామర్థ్యం 29 లక్షల మెట్రిక్ టన్నుల వరకు పరిమితము అయ్యిందని,ఈ గోదాములను భారత ఆహార సంస్థ,రాష్ట్ర గోదాముల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ కొనసాగుతుందని అయితే నాణ్యతా లోపాలతో నిల్వ ఉంచిన బియ్యం చేడి పోయి రాష్ట్ర ప్రభుత్వానికి భారీ నష్టం వాటిల్లుతుందని ఆయన తెలిపారు. ÷ంిందప్రభుత్వం సహకారంతో పాటు ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యం తో ధాన్యం నిలువ ఉంచే గోదాములను సైలో పద్దతిలో ఆధునికరించేందుకు ప్రభుత్వం యోచిస్తోందన్నారు.. ఆధునీకీకరణతో తేమ శాతం నియంత్రణలో ఉండడంతో పాటు నష్టానివారణ చర్యలు చేపట్టవచ్చన్నారు. అయితే ప్రారంభంలో ఆధునీకరణకు ఖర్చు ఎక్కువే అయినప్పటికీ నిల్వ చేసిన బియ్యం చెడిపోకుండా ఉంటే అది ప్రయోజనం కలిగిస్తుందన్నారు.

## తెలుగు సినిమాలకు గద్దర్ అవార్డులు

మొదటిపేజీ తరువాయి..

పరిశ్రమాభివృద్ధి సంస్థ తెలిపింది. ఫీచర్ ఫిల్మ్స్, జాతీయ సమైక్యతపై ఫీచర్ ఫిల్మ్స్, పర్యావరణం, హెరిటేజ్, చరిత్ర, సామాజిక చైతన్యం, బాలల చిత్రాలు, చలన చిత్ర రంగంలో టెక్నీషియన్లు, డాక్యుమెంటరీ, షార్ట్ ఫిల్మ్స్,సినిమా రంగంపై బుక్స్ తదితర రంగాలలో ఈ అవార్డులు ప్రదానం చేయనున్నట్టు తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వెల్లడించారు. ఇప్పటివరకు ఉన్న అవార్డు విభాగాలకు తోడు ఈసారి కొత్త విభాగాలను కూడా ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. సామాజిక స్పృహను ప్రతిబింబించే చిత్రాలకు 'ఉత్తమ సామాజిక సందేశ చిత్రం' అవార్డు, ప్రత్యేక విభాగంలో డా. సి. నారాయణరెడ్డి అవార్డులను అందజేయను న్నామన్నారు. ఈ గద్దర్ అవార్డులకు అర్హులైన నిర్మాతలు, ఇతర దరఖాస్తుదారులు అవార్డులకు సంబంధించిన దరఖాస్తు పత్రాలు, మార్గదర్శకాలను జనవరి 31, 2026 వరకు పొందవచ్చని, తగిన డాక్యుమెంట్లతో కూడిన ఎంట్రీల సమర్పణకు ఫిబ్రవరి 3 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ అవార్డుల వివరాలు వెబ్‌సైట్ లో అందుబాటులో ఉ న్నాయని పేర్కొన్నారు. నిర్దేశిత మార్గదర్శకాలను పాటిస్తూ నిర్ణీత గడువులోపే దరఖాస్తులను సమర్పించాలని అర్హులైన నిర్మాతలను కోరారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967